
వాయిస్ ఆఫ్
# తెలంగాణ టీచర్

సంపుటి : 7 సంచిక : 8 తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార మాసపత్రిక ఆగస్టు 2020 వెల: రూ . 15/-

## ఎంతెంత దూరం ...?
## ఇంకెంత దూరం...!!



# ఆన్‌లైన్ సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర వ్యాప్త సర్వే నివేదికల విడుదల - ఉన్నతాధికారులకు అందజేస్తున్న టిఎస్‌యుటిఎఫ్ శ్రేణులు


పాఠశాల విద్యా కమీషనర్ శ్రీమతి ఎ. శ్రీ దేవసేనకు సర్వే నివేదిక అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు


సిద్ధిపేటలో ఆర్థిక శాఖామాత్యులు టి. హరీష్‌రావు గారికి



నల్లగొండ



ఖమ్మంలో జిల్లా విద్యాధికారికి అందజేత


జగిత్యాల


సంగారెడ్డి


ఆదిలాబాద్


భద్రాద్రి కొత్తగూడెం

## సున్నం రాజయ్యకు నివాళులు


భద్రాద్రి కొత్తగూడెంలో మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య సంస్మరణ సభ


సున్నం రాజయ్యకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

# వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్

విద్యా విషయక మాసపత్రిక

ఆగస్టు - 2020

సంపుటి - 07 సంచిక : 8



## సంపాదక వర్గం

పాపన్నగారి మాణిక్‌రెడ్డి
ప్రధాన సంపాదకులు

చావ రవి
ఎ. నర్సిరెడ్డి
డా॥ ఎ. విద్యాదేవి
జి.వందన
ఎస్.వి.రామకృష్ణ
యం. శ్రీధర్


లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం........ | - 4 |
| ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు... | - 5 |
| పాఠ్యాంశాల తొలగింపు..... | - 7 |
| తరగతిగది అభ్యసనాన్ని..... | - 9 |
| రైల్వేల ప్రైవేటీకరణ.... | - 11 |
| రెండు దశాబ్దాల ఎస్‌టిఎఫ్‌ఐ ప్రస్థానం............ | - 13 |
| ప్రజల ప్రాణాల రక్షణ ప్రభుత్వాలదే.... | - 15 |
| పిల్లలకే నా హృదయం అంకితం(సమీక్ష)... | -17 |
| కరోనా కాలంలో (కథ)... | -18 |
| ప్రశ్నోత్తరాలు.... | -19 |
| విద్యారంగంపై కరోనా ప్రభావం... | -20 |
| జోలాలీ పాడాలీ (పాట)... | -22 |
| ఉద్యమవార్తలు....... | - 23 |
| ప్రభుత్వ ఉత్తర్వులు .... | - 32 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | రు. 1300-00 |
| 5 సం॥ చందా | : | రు. 700-00 |
| సం॥ చందా | : | రు. 150-00 |

SBI Domalaguda Online
A/C No. 62414086738
IFSC Code : SBIN0021216

వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్
గగన్‌మహల్ రోడ్ నం. 7
దోమల్‌గూడ, హైదరాబాద్-29
MobileNo. : 9490300573
Website: www. tsutf.org
E-mail: ttvoice2014@gmail.com
utftelangana2014@gmail.com


# అసమానతలు, అంతరాలను రూపుమాపే విద్యావిధానం కావాలి.

ప్రపంచం ఎన్నడూ లేని సవాళ్ళను ఎదుర్కొంటున్న సందర్భంలో కేంద్ర మంత్రివర్గం జులై 29న నూతన జాతీయ విద్యావిధానం-2020ని ఆమోదించింది. రాబోయే కాలంలో విద్యారంగ స్థితిగతుల మార్పుకోసం భారత దేశం విశ్వస్థాయి జ్ఞానశక్తిగా అవతరించేందుకు జాతీయ విద్యావిధానం ఉద్దేశించిందని వాగ్దానాలు కూడా చేశారు కేంద్ర పాలకులు.

సమాజ అభివృద్ధిలో విద్య ముఖ్య భూమిక నిర్వహిస్తుందనేది కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. అభివృద్ధి వేగానికి అవసరమైన నైపుణ్యాలనందించేది విద్య. అందుకనుగుణంగానే విద్యా విధానంలో సమకాలీన మార్పులు అవసరమౌతాయి. ఆ మార్పులు ప్రజానీకం జీవన క్రమాన్ని ఉన్నతీకరించేదిగా అన్ని వర్గాల అభివృద్ధిని కాంక్షించేదిగా, సామాజిక, ఆర్థిక అంతరాలు రూపుమాపేదిగా ఉండాలి. స్వాతంత్రం తొలినాళ్ళనుంచే దేశ విద్యావిధానాన్ని రూపొందించే క్రమంలో అవసరమైన ప్రయత్నాలలో భాగంగా వివిధ కమీషన్‌లు వేయబడ్డాయి. ఆ కమీషన్‌ల నేపథ్యంలో వేసిన కొఠారి కమిషన్ సిఫారసుల ప్రాతిపదికన జాతీయ విద్యావిధానం-1968 రూపొందించబడింది. తరువాతి కాలంలో కూడ కమిటీలు కమీషన్‌లు నియమించబడ్డాయి. "కామన్ స్కూల్ విధానం", "నైబర్‌హుడ్ స్కూల్స్" "ఆల్టర్‌నేటివ్ స్కూల్స్" లాంటి సిఫారసులనేకం వచ్చినా, పదేళ్ళలో పద్నాలుగేళ్ళ బాలబాలికలందరికీ సార్వత్రిక విద్యనందించాలనే రాజ్యాంగం అమలు నాటి లక్ష్యం ఇంకా సాధించాల్సి ఉన్నది. దీనంతటికీ కారణం గొప్పల కోసం కమీషన్‌లు వేసి గొప్పంగా నీరుగార్చడమే. ఇప్పటిదాకా వేసిన కమీషన్లు చేయని సిఫారసూ లేదు... పాలక వర్గాలు వాటి అమలు పూర్తి చేసిందీ లేదు. డెబ్బై మూడేళ్ళ స్వతంత్ర భారత అక్షరాస్యత శాతం ఇంకా 74శాతం వద్దే వున్నది. దీనంతటికీ పాలనా వ్యవస్థల ప్రయోజనాలే కారణమని చెప్పాలి. విద్యారంగంలో కార్పొరేటు విచ్చలవిడి చొరబాటే దీనికి ఉదాహరణ. భారత దేశ విద్యావిధానాన్ని ప్రపంచీకరణకు ముందు తరువాత అని విశ్లేషించుకునే పరిస్థితుల నుండి, నేడు ఆ తరువాత అని చెప్పుకునే పరిస్థితులు ఎదురవుతున్నాయనిపిస్తుంది. 1968 నాటి విద్యావిధానం స్థానంలో 1986 విద్యావిధానాన్ని ప్రతిపాదించే క్రమంలో పాతికేళ్ళుగా విద్యారంగాన్ని అవసరమైనంత బలోపేతం చేయలేని లోపాన్ని తమకు తామే నాడు పాలక వర్గాలు ఎత్తిచూపుకున్నాయి. ఇతరులపై నెట్టే అవకాశం లేని పాలకవర్గంగా తామే అత్యధిక కాలం అధికారంలో వున్నందువల్లనే కావచ్చు. ఇక దీనిని సరిచేసి అహో, ఓహో అన్నట్లుగా మార్చుతామనే 'ఛాలెంజ్'ను కూడ పేరులోనే విసిరినాయి. కానీ జరిగిందేమిటో "చదువుకునే" పరిస్థితులు కాస్త "చదువుకొనే" పరిస్థితులుగా ఎలా మారినాయో మనం కళ్ళారా చూస్తున్నాం. ఇక ప్రస్తుతం 1986 జాతీయ విద్యా విధానం స్థానంలో నేటి కొత్త విధానం రూపొందించబడింది. విద్యారంగ సంస్కరణలు అభివృద్ధిలో కీలకమైనవే కానీ అవి మౌలిక స్వరూప స్వభావాలకు భంగం కలిగించేవిగా వుండకూడదు. సమాజంలోని అంతరాలను తొలగించే పనిముట్టుగా మరింత పదును పెట్టేదిగా వుండాలి. 1968 నాటి విద్యావిధానంలోని జాతీయోద్యమ ఆశయాలు, సమానత్వభావనలు, విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకోవాలి. కానీ ఈ నూతన విద్యావిధానం ఉద్దేశం మాత్రం ప్రపంచీకరణకు పగ్గాలు వేసేదిగా లేకపోగా ప్రైవేటు యునివర్సిటీలకు పెద్ద పీట వేస్తున్నది. ప్రాథమిక విద్యస్థాయిలో పరీక్షలు, ప్రైవేటు విద్యా సంస్థల ఫీజులపై నియంత్రణ లేమితో విద్యాహక్కు చట్టం లక్ష్యాలకే ప్రమాదం తెచ్చేదిగాక కనిపిస్తున్నది.

విధానంలో కొత్తదనం ఆచరణలో కన్పించాలి. అందుకోసం ఉత్పాదక రంగానికి ఆయువు పట్టులాంటి విద్యారంగానికి కొఠారి సిఫారసులకనుగుణంగా స్థూల జాతీయోత్పత్తిలో 6 శాతం నిధులు కేటాయించాలి. వ్యాపారీకరణకు అవకాశంలేని విధాన పరమైన నిర్ణయం కావాలి. బోధనా పద్ధతులు పరిపుష్టం చేయాలంటే అవసరమైన ఉపాధ్యాయుల నియామకం, మౌలిక సదుపాయలు కల్పించి తమ పిల్లల విద్యగురించి, సీట్లు, ఫీజుల చింతలేని విధంగా ప్రజలు విశ్వసించగలిగే విధానాలు ఆచరణలో చూపాలి. ఒక ప్రాథమిక అవసరమైన విద్యను అందరికీ సమాన స్థాయిలో అందించేందుకు ఆర్థిక అసమానతలు లేని సామాజిక మార్పుకు చుక్కాని లాంటి విద్యావిధానం కావాలి.

## జోర్డాన్‌లో ఉపాధ్యాయ నాయకుల అక్రమ అరెస్ట్

జూలై 25న జోర్దానియన్ టీచర్స్ సిండికేట్ (జేటిఏ) ఉపాధ్యాయ సంఘ నాయకుడు మిస్టర్ నాజర్ నవాజ్ రెహ్ అక్రమంగా ఆ దేశ రక్షణ శాఖ అరెస్టు చేసింది. జే.టీ.ఏ యూనియన్ కార్యాలయాన్ని రెండు సంవత్సరాల పాటు మూసివేసినట్లుగా ప్రకటించింది. జూలై 22న నాజర్‌నవాజ్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ ఉపన్యాసం ఇవ్వటమే ఇందుకు కారణం. ప్రభుత్వ కార్మిక హక్కులను కాలరాసే చట్టాలకు వ్యతిరేకంగా శాంతియుత ప్రదర్శనకు పిలుపు ఇవ్వడం మరో కారణం. ప్రపంచవ్యాప్తంగా విద్యావేత్తలు జె టి ఏ కు మద్దతు తెలుపుతున్నారు. ప్రభుత్వ దమనకాండను ఉపసంహరించుకొని ఉపాధ్యాయ నాయకులను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నారు.

## ఉక్రెయిన్‌లో కార్మిక వ్యతిరేక చట్టాలపై నిరసన గళం

ఉక్రెయిన్ ప్రభుత్వం తెచ్చిన యాంటీ యూనియన్ డ్రాఫ్ట్ లా 2681కి వ్యతిరేకంగా అన్ని రంగాలతో పాటు విద్యా రంగానికి సంబంధించిన విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సామాజిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు జూన్ 30న నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ డ్రాఫ్ట్ కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్నదని, సంఘాలుగా ఏర్పడే స్వేచ్ఛ, నిరసన తెలియజేసే స్వేచ్ఛ, చర్చలు జరిపే అవకాశం కోల్పోయే పరిస్థితులకు నెట్టిందని నిరసనకారులు తెలిపారు. కార్మిక చట్టాలను ఉల్లంఘించే యూనియన్ డ్రాఫ్ట్ లా తదుపరి చర్యలను ఆపాలని, వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక సంఘం నాయకులతో మాట్లాడిన తర్వాతే చట్టాలలో మార్పు తేవాలని డిమాండు చేశారు. ప్రజలంతా కరోనా మహమ్మారి వలన ఆర్థికంగా చితికిపోయిన విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం వారికి ఆర్థిక, వైద్య సహాయం అందించాల్సిన సమయంలో ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకురావడాన్ని తీవ్రంగా విమర్శించారు.

## లాక్‌డౌన్‌లో పెరిగిన లింగ వివక్ష

భారతదేశంలో మహిళల పట్ల లాక్డౌన్ కాలంలో లింగ వివక్ష తీవ్రంగా పెరిగినట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యుఎన్ఎఫ్‌పిఏ) తాజా అధ్యయనం వెల్లడించింది. ఉపాధి రంగంలోనూ మహిళలే నష్టపోయారని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా అదృశ్యమవుతున్న ఆడశిశువుల లో 142 మిలియన్లకు గాను 46 మిలియన్లు భారతదేశంలోనే ఉన్నారని, 5 సంవత్సరాల లోపు అత్యధిక ఆడ శిశు మరణాలు 1000కి 13.5 గా భారత్ లోనే ఉంది. కరోనా మహమ్మారి సమయంలో బాలికలు మహిళలపై హింస పెరిగింది. తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో 4.70 కోట్లమంది మహిళలు ఆధునిక గర్భ నిరోధక మందులను పొంద లేక పోతున్నారని 70 లక్షల అనాలోచిత గర్భాలకు దారితీయవచ్చునని ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 22 నుంచి మే చివరినాటికి దాదాపు లక్ష గృహహింస కేసులు నమోదవడం దీన్ని ధృవీకరిస్తున్నది. ఒక్క హైదరాబాద్ నగర కమిషనరేట్ పరిధిలోనే జూన్ మొదటి వారం రోజుల్లో 4500 కేసులు నమోదు తో ప్రథమస్థానంలో ఉండగా సైబరాబాద్ రాచకొండ వరంగల్ కమిషనరేట్ లు తదుపరి స్థానాలను ఆక్రమించాయి.

## ఆర్మీలో మహిళలకు శాశ్వత కమిషన్

సుదీర్ఘకాలంగా ఆర్మీలో మహిళలు చేస్తున్న పోరాట ఫలితంగా సాయుధ దళాలలో మహిళలకు శాశ్వత కమిషన్ ఏర్పాటైంది. ఆర్మీ ఏవియేషన్‌తో పాటు ఆర్మీలోని 10 విభాగాల్లో మహిళా అధికారులకు శాశ్వత కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర రక్షణమంత్రిత్వ శాఖ జూలై 23న ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్మీలో తమకు పురుషులతో పాటు సమాన హోదా కల్పించాలని కోరుతూ మహిళలు చాలా కాలంగా పోరాడుతున్నారు. దీనిపై విచారించిన దేశ అత్యున్నత ధర్మాసనం మహిళలకు శాశ్వత కమిషన్ పై నిర్ణయం తీసుకోవాలని గతేడాది నవంబరులో కేంద్రాన్ని ఆదేశించింది.

# ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ?

ఎ. నర్సిరెడ్డి
శాసనమండలి సభ్యులు
తెలంగాణ రాష్ట్రం

ఉన్నత విద్యలో మార్పుల ఆవశ్యకతపై ' జె.ఎస్ రంజన్ ' గారు రాసిన వ్యాసం చివరిలో జాన్ లూయిస్ చెప్పిన "**If not now, then when**" (ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు) అనే మాటలతో ముగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా మహమ్మారి సందర్భములో విద్యారంగముపై చూపుతున్న నిర్లక్ష్యం జాన్ లూయిస్ మాటలను గుర్తుకు తెస్తున్నాయి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఈ ప్రభుత్వాలు విద్యారంగము గురించి పట్టించుకుంటాయి. కరోనాను ఎదుర్కొనే సమస్యను ఎలాగూ ప్రజలకే వదిలి పెట్టారు. ఇక చదువులను కూడా పిల్లలకు, తల్లిదండ్రులకు వదిలేసేటట్టున్నారు. దేశంలో, రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య ఇంకా కొంత కాలము పెరిగే అవకాశమే కన్పిస్తుంది. తరగతి గది ద్వారా బోధనా కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఇంకెంత కాలం వేచియుండాలో చెప్పే పరిస్థితి కన్పిచుటలేదు. కేంద్ర ప్రభుత్వము తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకొండని ఒక సర్క్యులర్‌ను రాష్ట్రాలకు పంపారు. ఎన్ని రాష్ట్రాలు అభిప్రాయాలు సేకరించి పంపారో కేంద్ర ప్రభుత్వము చెప్పితేనే తెలిసేది. ఈ సర్క్యులర్ కాలయాపనకు తప్ప సమస్యను పరిష్కరించుటకు ఉపయోగపడదు.

కరోనా ఉధృతి రోజు, రోజుకు పెరుగుతున్నది. దేశవ్యాప్తంగా విద్యా సంస్థలు మూతపడి నాలుగు నెలలు దాటింది. ఉన్నత విద్యారంగములో కొంత మేరకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించారు. పాఠశాల విద్య మరియు ఇంటర్ విద్యలో బోధనా ప్రక్రియను ప్రారంభించవలసి యున్నది. ప్రైవేటు విద్యా సంస్థలు వాటి స్థాయిని బట్టి, కార్పొరేట్ విద్యా సంస్థలు మే నెల నుండే ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించాయి. మధ్యస్థాయి ప్రైవేటు విద్యా సంస్థలు జూన్‌లో ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించాయి. దిగువస్థాయి ప్రైవేటు విద్యా సంస్థలు ఆన్‌లైన్ తరగతులు ప్రారంభించడానికి తంటాలు పడుతున్నాయి. ప్రభుత్వ విద్యా సంస్థలు ఏం చేయబోతున్నాయనేది చిదంబర రహస్యం. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ హర్షనీయం. ప్రభుత్వ రంగములోని ఇంటర్ విద్యలో ఎటువంటి ఉలుకుపలుకు లేదు. గత విద్యా సంవత్సరములో 10వ తరగతి చదివిన 5 లక్షల 34 వేల మంది పాసయ్యారు. లాక్‌డౌన్ మరియు కరోనా ప్రభావంతో చాలా మధ్యతరగతి, దిగువ తరగతి కుటుంబాల ఆదాయాలు పడిపోయాయి. పిల్లల చదువులకు ఖర్చు పెట్టే స్థోమత తగ్గింది.

ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీసము అడ్మిషన్స్ కూడా ప్రారంభించక పోవుట వలన, ప్రైవేటును ఆశ్రయించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందువల్లనే నేడు హైకోర్టులో వాదనలు, ప్రతివాదనలు జరుగుతున్నాయి.

చదువుకునే పిల్లలను ఎక్కువ కాలం చదువుకు దూరంగా ఉంచకూడదని పరిశోధనలు, అనుభవాలు చెప్తూచున్నాయి. కరోనా ప్యాకేజీ ప్రకటించిన సందర్భములో, 1 నుండి 12వ తరగతి వరకు తరగతికొక విద్యా చానల్ ప్రారంభిస్తామని కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు ప్రకటించారు. అందుకొరకు నేటి వరకు తీసుకున్న చర్యలు శూన్యం. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ టీ-సాట్ ద్వారా ప్రసారం చేసే పాఠ్యాంశాలను డైరెక్టర్ టు హోం (డిటిహెచ్) ప్రసారమాధ్యమాల ద్వారా ప్రసారం చేయలేని దుస్థితి. గుజరాత్ రాష్ట్రానికి అనుమతించిన కేంద్రము, తెలంగాణ రాష్ట్రానికి మాత్రము అనుమతించుటలేదు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు రోజుకొక పాఠ్యాంశము కేబుల్ నెట్‌వర్కు ద్వారా ప్రసారమవుతున్న విషయము కూడా విద్యార్థులకు చేరలేదు. నేను వివిధ పర్యటనల సందర్భంలో విద్యార్థులతో మాట్లాడినప్పుడు 95 శాతం మంది విద్యార్థులు టీ.వీ.లలో పాఠాలు వినలేదని చెప్పారు. ప్రైవేటు విద్యా సంస్థలు వివిధ యాప్‌ల ద్వారా ప్రారంభించిన ఆన్‌లైన్ బోధన జోరుతగ్గింది. స్మార్ట్ ఫోన్లతో గంటల కొద్ది పాఠాలు వినలేక ప్రక్కన పడేస్తున్న విద్యార్థులున్నారు. ప్రైవేటు విద్యా సంస్థల అంతర్గత సమాచారము ప్రకారము 50 శాతం కంటే తక్కువ మంది విద్యార్థులు మాత్రమే ఆన్‌లైన్ తరగతులు విన్నట్లు తెలిసింది. ఇప్పటికే కేంద్ర మానవ వనరుల శాఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ తరగతుల నిర్వహణ కొరకు మార్గదర్శకాలు విడుదల చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారము తెలంగాణలో విద్యా సంస్థల నిర్వహణపై తక్షణమే నిర్ణయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వున్నది.

1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యాంశాలను డిజిటలైజ్ చేసినట్లు " రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ " గతంలోనే ప్రకటించింది. ఈ డిజిటల్ పాఠాలను విద్యార్థులకు అందించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితులలో టీ.వీ.ల ద్వారానే

పాఠ్యాంశాలను విద్యార్థులకు అందించవలసి యున్నది. ' తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ' సర్వే ప్రకారము తెలంగాణలో 85.2 శాతము ఇళ్ళలో టీ.వీ.లున్నాయి. ఇందులో అత్యధికం కేబుల్ నెట్ వర్కుతోనే ప్రసారమవుతున్నాయి. 25 శాతము గ్రామ పంచాయితీలలో టీ.వీ.లున్నాయి. రాష్ట్ర ప్రభుత్వము అన్ని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల వార్డు కార్యాలయాలు, కార్పొరేషన్లలోని డివిజన్ కార్యాలయాలలో టీవీలు ఏర్పాటు చేస్తే, ఇంట్లో టీ.వీ. లేని విద్యార్థులు వీటిని ఉ పయోగించుకుంటారు. వీటిని విజ్ఞాన కేంద్రాలుగా అభివృద్ధి చేయవచ్చును. ఇప్పటికే సాంఘీక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీలు టి-సాట్ ద్వారా మరియు యాదగిరి దూరదర్శన్ చానల్ ద్వారా విద్యా కార్యక్రమాలను ప్రసారము చేస్తున్నాయి. ఆ పాఠ్యాంశాలు కూడా స్టేటు సిలబస్‌కు సంబంధించినవే అయినందున పాఠశాల విద్యా శాఖ విద్యార్థులకు ఉపయోగపడుతాయి. కేబుల్ నెట్‌వర్కులేని గ్రామాలకు ఏర్పాటు చేయాలి. టి-సాట్ ద్వారా నాలుగు చానల్స్‌గా ప్రసారము చేసే అవకాశముంది. ఇప్పటికే టి-సాట్ విద్య, టి-సాట్ నిపుణ పేరున రెండు చానల్స్‌గా ప్రసారమవుతున్నాయి. ఇతర తెలుగు చానల్స్‌లో కూడా రోజుకు రెండు గంటల పాటు పాఠ్యాంశాలను ప్రసారం చేయమని కోరవచ్చును. చానల్స్ యాజమాన్యాలు కూడా సామాజిక బాధ్యతగా రెండు గంటలు ప్రసారం చేస్తాయనే బావిద్దాం. మీనమేషాలు లెక్కించకుండా

రాష్ట్ర ప్రభుత్వము టీ.వీ. ప్రసారాల ద్వారా విద్యా కార్యక్రమాలను ప్రారంభించాలి. సాధారణ విద్యా సంవత్సరాలలో జూన్ 12న బడులు ప్రారంభించినప్పుడు విద్యార్థుల హాజరు చాలా తక్కువగా ఉండేది. కానీ, 23 జులై 2020న పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తామనగానే విద్యార్థులు అధిక సంఖ్యలో బడులకు వచ్చారు. బడి మూతపడి నాలుగు నెలలు దాటినందున పిల్లలు బడి కొరకు చూస్తున్నారు.

' తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ' సర్వేలోనే 93 శాతం మంది తల్లిదండ్రులు బడులు తెరిచి చదువు చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఈ సర్వే జూన్ 22 నుండి 27 వరకు చేశారు. ఇప్పుడు పరిస్థితిలో కొంత మార్పున్నది. 60 శాతం పాఠశాలల్లో భౌతిక దూరము పాటిస్తూ తరగతులు నిర్వహించవచ్చని తెలిపారు. కరోనా ఉధృతిని బట్టి తెలంగాణ రాష్ట్రాన్ని (1) గ్రేటర్ హైదరాబాదు, (2) జిల్లా కేంద్రాలు, (3) గ్రామీణ ప్రాంతాలు అనే మూడు భాగాలు చేయవచ్చును. ప్రాంతాల ఆధారంగానే ఆన్‌లైన్ / ఆఫ్ లైన్ ద్వారా పాఠ్యాంశాల బోధన ప్రారంభించాలి. " కరోనాతో కలిసి జీవించటమెలాగో అలాగే కరోనాతో కలిసి చదువుకోవలసిందే " అనే దృక్పథాన్ని కల్గించాలి. సాంఘీక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థులు (5వ తరగతి నుండి డిగ్రీ వరకు) ఉపాధ్యాయులతో అనుసంధానమై యున్నరు. విద్యార్థులు, ఉపాధ్యాయుల అనుసంధానము అన్ని రకాల విద్యా సంస్థలలో తక్షణమే జరగాలి. సాంఘీక సంక్షేమ గురుకులాలు ఏడు వేలకు పైగా, గిరిజన సంక్షేమ గురుకులాలు నాలుగు వేలకు పైగా విలేజ్ లెర్నింగ్ సెంటర్లను ప్రారంభించినట్లు తెలిసింది. పాఠశాల విద్యా శాఖ అదే స్ఫూర్తితో ప్రయత్నిస్తే ప్రతి వీధి, వాడలలో లెర్నింగ్ సెంటర్లను ప్రారంభించవచ్చును. విద్యార్థులందరిలో జ్ఞానతృష్ణను రగిలించవచ్చును. అందుకే నేను కూడా అంటున్నాను "ఇప్పుడు కాక ఇంకెప్పుడని".

## నల్గొండ జిల్లా నాయకులు గోపాల్ రెడ్డి మృతి

నల్లగొండ జిల్లా ఉపాధ్యాయ ఉద్యమంలో చురుకైన భాగస్వామి, వివిధ మండలాలలో టియస్‌యుటిఎఫ్ బాధ్యతలు నిర్వర్తించిన నర్రా గోపాల్ రెడ్డి (52) జులై 14న గుండెపోటుతో హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో మరణించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో నల్లగొండ జిల్లా పట్టణంలో దశాబ్ద కాలం పైగా టియస్‌యుటిఎఫ్ బాధ్యతలు నిర్వర్తించి జిల్లా ఉద్యమవిస్తరణలో సహకారాన్ని అందించినారు. జెబియస్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి గారు ప్రధానోపాధ్యాయులుగా గోపాల్ రెడ్డి స.ఉ పా.,8 సం.రాలు కలసి పనిచేసి, ఉత్తమ సేవలు అందించినారు. కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా, మండల విద్యాధికారిగా సమర్థవంతంగా పని చేసి రాష్ట్ర, జిల్లా స్థాయి మన్నల్ని పొందినారు. బదిలీపై నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లిన గోపాల్ రెడ్డి తాను పనిచేసిన కాలంలో తన సహచరులతో ,ఉద్యమ కార్యకర్తలతో, గ్రామ ప్రజలతో కలివిడిగా తలలో నాలుక లాగా ,కలిసి పని చేసినారు. గోపాల్‌రెడ్డి మరణం జిల్లా ఉద్యమానికి లోటు. కామ్రేడ్ గోపాల్‌రెడ్డి మృతి పట్ల టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కమిటీలు తీవ్రసంతాపాన్ని ప్రకటించినాయి.



# పాఠ్యాంశాల తొలగింపు వెనుక...

యంఏకె. దత్
అకడమిక్ సెల్ కన్వీనర్

**నేపథ్యం:** ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థలు పాఠశాల విద్య గురించి, పిల్లలు విద్యకు దూరం కాకూడదని, అభ్యసనంలో అంతరాయం ఉండకూడదని, అందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు చెప్పాయి. అందులో భాగంగానే ప్రత్యామ్నాయ బోధనారీతులను (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, డిజిటల్) ఏర్పాట్లు చేయాలని సూచించాయి. ప్రపంచదేశాలు ఆవైపు ఆలోచిస్తూ విద్యారంగానికి నిధుల కేటాయింపులు పెంచి విద్యాసంవత్సర నిర్వహణకు ప్రయత్నం చేస్తున్నాయి. మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ, పట్టణ స్థాయిలో జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల విషయం వదిలేశాయి. కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి కోవిడ్-19 నేపథ్యంలో పని దినాలు తగ్గుతాయని అంచనావేశామని అందుకు అనుగుణంగా 9-12 తరగతులకు సిలబస్ భారాన్ని తగ్గించాలని ప్రతిపాదించింది. సిబియస్‌యి సిలబస్‌లో 30% తొలగిస్తూ (190 అంశాలు) అకడమిక్ క్యాలండర్‌ను ప్రకటించింది. విద్యాసంవత్సరం ప్రారంభమైన తర్వాత బోధనా సమయాన్ని అంచనావేసి అందుకు తగిన విధంగా సిలబస్ భారాన్ని తగ్గించటం శాస్త్రీయం, ఆచరణ విధానం. ఇలా ముందుగా సిలబస్‌లోని అంశాలను తొలగించటం అసమంజసం.

**ఏ అంశాలను తొలగించారు?**

సోషల్‌సైన్స్, చరిత్రలో (1) రాజ్యము-రాజ్యాంగ యంత్రము (2) సెక్యూలరిజం (3) నేషనలిజం (4) భారతదేశంలో ప్రజాస్వామ్యం-వైవిధ్యం, ప్రజాస్వామ్యహక్కులు, ప్రజాస్వామ్యానికి ఎదురౌతున్న సవాళ్ళు (5) ఫెడరలిజం (6) స్థానిక ప్రభుత్వాలు-వాటి అవసరం, భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల అభివృద్ధి (7) పౌరసత్వం (8) సామాజిక వర్గీకరణ (9) కుల-మత-లింగ అంశాలు(10) భారత దేశంలో మానవహక్కులు-చరిత్ర- నేపథ్యం (11) భారతదేశంలో న్యాయవృత్తి- న్యాయసేవలు (12) భారత దేశంలో రాజకీయ వ్యవస్థలు (13) జనాభా (14) దేశంలో జరిగిన ప్రముఖ పోరాటాలు (15) ప్రాచీన సమాజాలు, సంచార సామ్రాజ్యాలు (16) రైతులు-జమీందారులు-రాజ్యము (17) వలస పాలన-దేశవిభజన కారణాలు (18) భారతదేశంలో జరిగిన వివిధ పోరాటాలు (19) నూతన సామాజిక ఉద్యమాలు (20) ప్రపంచీకరణ-సామాజిక మార్పు (21) ప్లానింగ్ కమీషన్, పంచవర్షప్రణాళికలు (22) భారతదేశ విదేశాంగ విధానం ఇరుగు పొరుగు దేశాలు పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంకలతో సంబంధాలు (23) ఆహారభద్రత (24) పర్యావరణ-వాతావరణ మార్పులు (25) వాతావరణం - జాతీయ వైపరీత్యాలు

**సైన్స్:** (1) భూమిపుట్టుక-మూలం(2) జీవిపుట్టుక - పరిణామము - మానవ పరిణామ సిద్ధాంతము-డార్విన్ పాత్ర (3) న్యూటన్ చలన సూత్రాలు (4) కౌమారదశలో పిల్లలు ఎదుర్కొనే సమస్యలు

**ఆర్థిక శాస్త్రము:** (1) డీమోనిటైజేషన్ (2) జియస్‌టి

**ఇంగ్లీష్:** (1) విక్రమ్‌సేథ్ వ్రాసిన 'ఖాట్మాండ్' (2) అమితవ్‌ఘోష్ వ్రాసిన 'ది ఘోట్ ఆఫ్ ది ఓన్లీ వరల్డ్' ముఖ్యమైనవి.

**ఈ అంశాలను ఎందుకు తొలగించారు?**

కేంద్రంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని యన్‌డిఏ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం వెనక ఉన్న భావజాల లక్ష్యం తాము అనుకొన్న సైద్ధాంతిక భూమికగల రాజ్యాన్ని, వ్యవస్థని ఏర్పరచటం. మిగిలిన అన్ని భావజాలాలనూ నీరుకార్చటం ( మిగిలిన భావజాలాలను నాశనం చేయలేరు కనుక). దీనికోసం వారికి గల గొప్ప అవకాశం విద్యారంగం. ఈ రంగం భావిభారత పౌరులను తయారు చేసేది కనుక తమ భావజాలాన్ని చాపక్రింద నీరులా వారిలో ప్రవేశపెట్టటం వారి లక్ష్యం. వాజ్‌పాయి ప్రభుత్వ కాలంలోనే (1999-2004) సిలబస్ మార్పులు, భారతదేశ చరిత్రను తిరిగి వ్రాయాలనే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అనాటి కేంద్ర విద్యామంత్రి మురళీమనోహర్‌జోషి విశ్వవిద్యాలయాల్లో జ్యోతిష్యం, పౌరోహిత్య కర్మకాండ, పాఠ్యాంశాలుగా చేర్చారు. కేంద్రంలో 2014లో బిజెపి నేతృత్వంలో యన్‌డిఏ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాజ్యాంగం- రాజ్యాంగ లక్ష్యాలపై దాడి ప్రారంభమైంది. కేంద్ర మంత్రులు, బిజెపి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారి తాబేదార్లు ప్రజల్ని మానసికంగా సిద్ధం చేయటానికి ఈ దాడి ప్రారంభించారు. కేంద్ర మంత్రి అనంతకుమార్ హెగ్డే "రాజ్యాంగాన్ని సవరించాలని, రాజ్యాంగ ప్రవేశికలో సెక్యులర్ పదాన్ని తొలగించాలని" అన్నారు. 2014-2018 కాలంలో యన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలలో 1334 అంశాలు మార్పు చేశారు. 19.1.2018న నాటి హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రి సత్యపాల్‌సింగ్ ఔరంగాబాద్‌లో మాట్లాడుతూ డార్విన్ పరిణామ సిద్ధాంతం ఒక కాల్పనిక అంశమని దానిని పాఠ్యాంశంగా తొలగించాలని చెప్పాడు. 28.2.2019 సిబియస్‌ఈ సమావేశంలో న్యూటన్ చలన సూత్రాలు ప్రతిపాదించటానికి వందల సంవత్సరాల ముందే మన దేశంలో వాటిని మంత్రాలలో చెప్పారని కనుక అవి పాఠ్యాంశాలలో చేర్చాలని చెప్పాడు. ప్రకాశ్ జవదేకర్ విద్యామంత్రిగా ఉన్నపుడు 18 మార్చి 2019న సిలబస్ భారాన్ని

తగ్గించే నెపంతో 9వ తరగతి చరిత్ర పుస్తకం నుండి 70 పేజీలు (3 ఛాప్టర్లు) తొలగించారు.

ప్రస్తుత విద్యామంత్రి రమేష్ పొఖ్రియాల్ నిషాంక్ జ్యోతిష్యం ముందు సైన్సు మరుగుజ్జువంటిదని, జ్యోతిషం సైన్సు కన్నా అతీతమని, దానిని ప్రోత్సహించాలని చెప్తూ లక్షసంవత్సరాల క్రితమే కణాదుడు అణుపరీక్షలు జరిపాడని చెప్పాడు.

వారినినాదం 'ఒకేదేశం-ఒకేభాష-ఒకే జాతి',ఏక వ్యక్తిపాలనకు అనుకూలంగా అధ్యక్షతరహా పాలనలను చర్చలో పెట్టారు. ప్రజాస్వామ్యం, భారతదేశానికి సరిపోదని వ్యాఖ్యానించారు. బిజెపి, ఆర్‌యస్‌యస్‌లు ప్రజాఉద్యమాలను అంగీకరించవు. మనువాదభావాలలో మానవహక్కులకు, సమానత్వానికి చోటులేదు. తొలగించిన అంశాలను పరిశీలిస్తే వారి భావజాల వ్యాప్తికి అవరోధంగా గల అంశాలను ఎంపిక చేసి కరోనా పేరుతో తొలగించారని స్పష్టమవుతుంది. ఈ కాలంలో చేసిన వివాదాస్పద 'పౌరసత్వ సవరణ చట్టం' గురించి ఆలోచిస్తే "పౌరసత్వము, ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలు" ఎందుకు తొలగించారో అర్థం అవుతుంది. సైన్సు విషయంలో ప్రధాని నుండి వారి క్రింది స్థాయి కార్యకర్తల వరకూ పురాణాలు ప్రాతిపదికగానే మాట్లాడతారు. డార్విన్ పరిణామక్రమం వ్యతిరేకించారు. 'భూమి పుట్టుక-మూలం', 'జీవిపుట్టుక- మానవ పరిణామక్రమ సిద్ధాంతము-డార్విన్ పాత్ర' అంశాలను తొలగించటం, 'న్యూటన్ చలన సూత్రాలను' తొలగించటం, అంతావేదాలు, పురాణాల్లోనే ఉందని చెప్పుకోవటానికి భూమిక అని గుర్తించాలి. ''నూతన విద్యావిధానము -2020 ముసాయిదా"లో సిలబస్‌ను మార్చాలనటం ఈదృష్టితో చేసిందే! తమ భావజాలాన్ని ముందుకు తీసుకువెళ్ళటానికి నూతన విద్యావిధానాన్ని ఉపయోగించుకొంటున్నారు. పాలకుల వైఫల్యాలను బయట పెట్టిన డీమోనిటైజేషన్, జియస్‌టి, ప్రపంచీకరణ విధానాలు భావిభారత ప్రజలు చర్చించకుండా ఉండేందుకు తొలగించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను, సంఘ్ పరివార్ శక్తుల అసహన ఆగడాలను విమర్శించిన విక్రమ్‌సేత్, అమితవ్ ఘోష్‌ల పాఠాలను తొలగించారు. అంతిమంగా తమ మితవాద, ప్రజాస్వామ్య వ్యతిరేక, భావజాలాన్ని పాఠశాల విద్యస్థాయి నుండి పిల్లలలో ప్రవేశపెట్టి రాజ్యాంగ నిర్దేశిత ప్రజాస్వామ్య, సామ్యవాద, సోషలిస్టు సమాజ లక్ష్యాలను వారి మెదడు నుండి తొలగించే లక్ష్యంతో కరోనా సాకుతో పాఠ్యాంశాల తొలిగింపు జరిగింది.

**పాఠ్యాంశాల తొలగింపుపై ప్రముఖులు ఏమన్నారు?**

**ప్రొ॥ హమీద్ అన్సారీ (మాజీ భారత ఉపరాష్ట్రపతి):** ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగ విలువల గురించి, కులం, మతం, వంటి సామాజిక అంశాల గురించి, ఆర్థిక విషయాలు, సహజ వనరుల గురించి, పొరుగు దేశాలతో సంబంధాలను గురించి తెలుసుకోకుండా భావిభారత పౌరులైన నేటి విద్యార్థులు ఓటు హక్కును ఎలా సద్వినియోగం చేసుకొంటారు?

**ప్రొ॥ ఇర్ఫాన్ హబీబ్ (ప్రముఖ చరిత్ర కారుడు):** భిన్న సంస్కృతులుగల భారతదేశంలో భిన్నత్వం గురించి చర్చించక పోవటం సరైంది కాదు. కొందరు ఈ భిన్నత్వం మన బలహీనతగా చెప్తున్నారు. అది సరికాదు. అదే మన బలం (భిన్నత్వంలో ఏకత్వం). భారత దేశ ప్రజాస్వామ్యానికి ఎదురౌతున్న సవాళ్ళను ఎందుకు బోధించకూడదు? తప్పని సరిగా బోధించాలి. తొలగించిన పాఠ్యాంశాల ఎంపిక కుట్ర పూరితమైనవి.

**ప్రొ॥ కృష్ణకుమార్(ప్రముఖ విద్యావేత్త, యన్.సి.ఇ.ఆర్.టి. మాజీ సంచాలకులు):** రాజ్యాంగం గురించి చెప్పాలని ఫెడరలిజం తొలగించటం, చరిత్ర చెప్పాలని సామాజిక ఉద్యమాలను తొలగించటం అర్థరహితం. పాఠశాల విద్యార్థులు 'చరిత్ర' 'ప్రజాస్వామ్యము-వై విధ్యము' వంటి అంశాలను చదివి అవగాహన చేసుకోకుండా తీసికొన్న ఈ నిర్ణయాలు వారి (విద్యార్థుల) హక్కులను హరించటమే. ఈ పాఠ్యాంశాల తొలగింపు అనాలోచిత చర్య. హడావుడిగా చేసింది. పాఠ్యాంశాలను ఒక విధానం లేకుండా తొలగిస్తే దాని ప్రభావం మిగిలిన అంశాలపై పడుతుంది.

**ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎవల్యూషనరీ బయాలజి (ఐయస్ఇబి):** నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సహజవనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి పాఠ్యాంశాలను నిర్లక్ష్యం చేయటం శోచనీయం. ఒక వైపు విద్యార్థులకు పర్యావరణాన్ని పరిరక్షించమని, చెట్లునాటమని, కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ఆ అంశాలను పాఠ్యాంశాలుగా తొలగించటం హాస్యాస్పదం.

**మనం ఏం చెయ్యాలి?**

సిలబస్ తొలగింపుపై వ్యక్తమైన నిరసనలతో ఈ పాఠ్యాంశాలు తొలగింపు ఈ సంవత్సరానికేనని కేంద్ర విద్యామంత్రి ప్రకటించారు. అయితే మరొక ప్రక్క 'జాతీయ విద్యావిధానం-2020' కేంద్ర మంత్రి మండలి ఆమోదించిన ముసాయిదాలో పిల్లలపై సిలబస్ భారాన్ని గణనీయంగా తగ్గిస్తామని ఉంది. అంటే ప్రమాదం తొలగినట్లు కాదు. అయితే ఎంత బలమైన ప్రభుత్వమైనా ప్రజాఉద్యమాలకు తలవంచవలసిందే! దీనికి తాజా ఉదాహరణ నూతన జాతీయ విద్యావిధానం-2020లో హిందీ మూడవభాషగా 'తప్పనిసరి' అన్న ప్రతిపాదన ప్రజాఉద్యమాల వలన "ఐచ్ఛికంగా" అని మార్చటమే! ప్రజలే చరిత్ర నిర్మాతలు. కనుక, విద్యావేత్తలు, ప్రజాస్వామ్య వాదులు, మేధావులు దీనిపై స్పందించి విద్యారంగ ప్రధాన భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలుపుకొని ఉద్యమించి రాజ్యాంగ లక్ష్యాలను పాఠ్యాంశాలుగా కొనసాగించటానికి కృషి చెయ్యాలి.

# తరగతి గది అభ్యసనాన్ని "ఆన్‌లైన్" అందించగలదా?

**విద్యారంగంలో కోవిడ్ మూలాన ఏర్పడ్డ పరిస్థితులనధిగమించి ఏం చేయాలనే దానిపై పూజా పెడెంకర్ మోడరేటర్‌గా ఎర్లీచైల్డ్ హుడ్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రీటా సోనావత్ మరియు సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ పరిశోధకులు కిరణ్‌భట్టీల మధ్య జరిగిన చర్చల సంక్షిప్తీకరణ కొన్ని భాగాలు.**

కోవిడ్-19 ఆకస్మిక వ్యాప్తితో అన్నిరంగాలతోపాటు విద్యా రంగానికి కూడ అవాంతరాలు ఏర్పడ్డాయి. దేశవ్యాప్తంగా మార్చి చివరి వారం నుండి అర్ధాంతరంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించబడ్డాయి. పరీక్షలు కూడ రద్దు చేయబడ్డాయి. పిల్లలు చదువులకు దూరమై నాలుగు నెలలు దాటింది. పిల్లలు చదువులకు దూరం కాకుండా ఉంచే ఆలోచనల్లో నుంచి ( పుట్టుకొచ్చిందే ) ఆన్‌లైన్ బోధన ల్యాప్‌టాప్‌లు, ఫోన్‌ల ద్వారా పాఠాలు వినడం వలన, కంప్యూటర్ లేదా ఫోన్ ఉపయోగించే సమయం పెరగడం విద్యార్థులకు నేర్చుకోవడంలో సహాయపడుతుందా లేదా అది వారి పురోగతికి ఆటంకం కలిగిస్తుందా అనే చర్చ మొదలైంది. రోజూ ఎక్కువ సమయం స్క్రీన్‌ను ఉపయోగించడం వలన పిల్లలు వీటికి బానిసలైతున్నారనే ఆందోళన కూడ ఉన్నది. ఈనేపథ్యంలోనే మహారాష్ట్ర ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ నుండి రెండవ తరగతి వరకు ఆన్‌లైన్ తరగతులను నిషేధించగా, కర్ణాటక మరియు మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఈ నిషేధాన్ని 5 వ తరగతి వరకు పొడిగించాయి. తెలంగాణలో ఆన్‌లైన్ బోధన అయోమయాన్ని తేల్చేందుకు రాష్ట్ర హైకోర్టు దాకా వెళ్ళిన విషయం తెలిసిందే.



ఆన్‌లైన్ విద్యద్వారా ఎక్కువసేపు ఫోన్ లేదా కంప్యూటర్‌పై చూడడం పిల్లలకు హానికరం, ఆరోగ్యకరమైన అభ్యసన విధానం కూడా కాదు. వారి ఆరోగ్యంపై ప్రభావం చూపటంతో పాటు, చుట్టూ తోటి స్నేహితులు లేకుండా స్వయంగా నేర్చుకోవడం మూలాన ఒంటరి తనంగా భావిస్తారు. ఉపాధ్యాయుల పాత్ర కూడా పరిమితమై తరగతి గదిలో ఉండే పర్యవేక్షణ, వ్యక్తి గత కేంద్రీకరణ ఉండదు. తల్లిదండ్రులు సైతం తమ స్వంత పనులలో నిమగ్నమైనందున అంతగా పట్టించుకోకపోవడంలాంటి కారణాలు అభ్యసనాన్ని ప్రభావితం చేస్తాయి. ఇదిఒక భాగమైతే నేడు ఆన్‌లైన్ విద్యఅందరికీ సాధ్యమయ్యేవరిస్థితులున్నాయా అనే ప్రశ్నకూడ ఉత్పన్నమవుతున్నది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు హాజరయ్యే చాలా మంది విద్యార్థులకు ఆన్‌లైన్ సదుపాయాలు లేనందున చదువుకు దూరమవుతున్నారు. కొన్ని కుటుంబాలకు డిజిటల్ టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికీ, సభ్యులందరి వ్యక్తిగత ఉపయోగం కోసం అవసరమైనన్ని పరికరాలు ఉండకపోవచ్చు. తల్లిదండ్రులు వారి ఉద్యోగ సేవలు ఇంటి నుండి కొనసాగిస్తుండడం వలన పిల్లలకు వారి కంప్యూటర్లను అనుమతించలేరు. ప్రతి ఇంటిలో ఇవి అందరికీ సరిపోయినన్ని ఉండాలి. దేశంలోని అత్యధిక జనాభాకు ఈ విధమైన సౌకర్యం సాధ్యం కాదు.

కిండర్ గార్టెన్‌లోని పిల్లలకు ఆన్‌లైన్ పాఠాలను ప్రవేశపెట్టడంపై ప్రభావంతో వారి మొత్తం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఎలక్ట్రానిక్ పరికరం నుండి బహిర్గతమయ్యే కాంతి కిరణాలు పిల్లల కళ్ళపై పడడం మూలాన జీవితమంతా దృష్టి సమస్యలకు దారితీస్తుంది. తెరను చూడటమనేది పిల్లల ఆలోచనా నైపుణ్యాలను ప్రభావితం చేసే నిష్క్రియాత్మక చర్య. తరచుగా, తల్లిదండ్రులు చిన్న వయస్సు నుండే పిల్లలను టీ.వీలకు లేదా స్మార్ట్ ఫోన్‌లోని బొమ్మలకు అలవాటు చేస్తారు - పసిబిడ్డలను చికాకు లేకుండా తినిపించడానికి వీడియోలను చూపిస్తుంటారు. ఇది అనేక ప్రవర్తనా సమస్యలకు దారితీస్తుంది.

**ఆన్‌లైన్ సమస్యలు అధిగమించలేమా?:**

అంటే కొన్ని జాగ్రత్తలు లేదా మెళుకువలు పాటించవచ్చు. చిన్నపిల్లల కోసం ఆన్‌లైన్ కంటెంట్‌ను తయారు చేసేటప్పుడు విద్యాశాఖ దీనిని కూడా గుర్తుంచుకోవాలి. పిల్లవాడు స్క్రీన్‌ను చూడటానికి కొద్ది సమయం మాత్రమే కేటాయించే విధంగా పాఠ్యాంశాలు రూపొందించాలి. విభిన్న కార్యకలాపాలను దీనితో అనుసంధానం చేయాలి. వంటగదిలో ప్రయోగాలు

చేయమని, సలాడ్‌లు చేయమని సూచించవచ్చు. పిల్లలు తమ స్క్రీన్‌లను కథ చెప్పే సెషన్లలో మాత్రమే చూడాలి. కానీ అవి కూడా విద్యార్థులను నిమగ్నం చేయడానికి సృజనాత్మకంగా రూపొందించబడాలి. కాబట్టి, కొంచెం స్క్రీన్ సమయం మరియు భౌతిక కార్యకలాపాలతో విభజించేలా చూడాలి. మనం అర్థం చేసుకోవలసింది ఏమిటంటే, తరగతులను నిర్వహించకపోతే, పిల్లల మెదడు అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. చిన్నతనంలో, పిల్లల మెదడు ప్రతిరోజూ అభివృద్ధి చెందుతుంది. కాబట్టి, ఒక్క రోజు కూడా మిస్ అవ్వలేము. మరియు మెదడు అభివృద్ధి కోసం, పిల్లలు సరైన విధానంలో ఉద్దీపనను పొందాలి, ఇది ఉపాధ్యాయులు మాత్రమే అందించగలరు. ఎందుకంటే వయస్సుకి తగిన ఉద్దీపనను అందించడానికి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడింది.

ఆందోళనకలిగించే విషయం ఏమిటంటే, చర్చ మొత్తం సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉపయోగంపైనే కేంద్రీకరించి విద్యను అందించడాన్ని తిరిగి ప్రారంభించగల పాఠశాలలను సురక్షితమైన ప్రదేశాలుగా మార్చడం గురించి ఎవరూ (భారతదేశంలో) అంతగా మాట్లాడటం లేదు. విద్య అనేది సమాచారం లేదా స్క్రీన్‌ల ద్వారా విద్యార్థులకు అందించే కంటెంట్ మాత్రమే కాదు. దాన్నిమించి చాలా ప్రధాన అంశాలు ఇందులో ఇమిడి ఉంటాయి. ఇదంతా చాలావరకు పాఠశాలలో తోటివారితో, ఉపాధ్యాయులతో సామాజిక పరస్పర చర్చల ద్వారా జరుగుతుంది. ఆన్‌లైన్ తరగతులలో ఇవేవీ ఉండవు. ఇది పిల్లల అభివృద్ధిపై ఇతర రకాల అభిజ్ఞా ప్రభావాన్ని కలిగి ఉంటుంది.

ఆన్‌లైన్ అధ్యయనానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని జనాభాలో ఎక్కువ భాగం ఉపయోగించలేకపోవడం అనేది ముఖ్యమైన సమస్య. వలస కుటుంబాలకు చెందిన పిల్లలు ఈ కాలంలో వారి పాఠశాలల నుండి దూరంగా వెళ్ళిపోయి వుంటారు. ప్రధాన నగరాలలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మొబైల్ నంబర్లను కలిగి ఉన్న కొంతమంది విద్యార్థులతో మాట్లాడే ప్రయత్నం చేసినా సాధ్యం కాకపోవచ్చు. వారి కుటుంబాలు నగరాలకు తిరిగి వస్తాయో లేదో ఏమి జరుగుతుందో తెలియదు. ఇలాంటి పిల్లలందరు త్వరలో పాఠశాలకు దూరమైనట్లే. కార్యకలాపాల ఆధారంగా మెరుగైన ఆన్‌లైన్ మాడ్యూళ్ళను అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేసినా ఎంత మంది పిల్లలు దీని నుండి ప్రయోజనం పొందుతారనేది సమస్య. ఎందుకంటే మన విధానాలు ఎల్లప్పుడూ అట్టడుగున ఉన్న వర్గాలను, వారి పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్నాయనేది స్పష్టం. అందుకే ఇంకా పాఠశాలలో చేరని చాలా మంది పిల్లలు బడిబయట ఉండడమే దానికి నిదర్శనం. మన విధానాలన్నీ సౌకర్యాలు పొందుతున్న వారిపైనే కేంద్రీకరిస్తాయి. మిగతావారిని అంతగా పటించుకోవు పేదలు మరియు అట్టడుగున ఉన్నవారిపై దృష్టి సారించవు.

కరోనా మహమ్మారి సమయంలో, అనేక లోపాలు అన్ని రంగాలలో తెరపైకి వచ్చాయి. అన్నింటికంటే ముఖ్యంగా ప్రజారోగ్యంలో. మన ప్రజారోగ్య వ్యవస్థ ఆ లోపాలపై దృష్టి సారించలేదనేది వాస్తవం. విద్యా రంగంలో కూడా, ఇలాంటి పరిస్థితులను అధిగమించే విధంగా కేటాయింపులు, చర్యలు చేపట్ట లేదనేది స్పష్టంగా కనిపిస్తున్నది. విదేశాలలో తెరవబడే పాఠశాలలతో భారతదేశ పరిస్థితులను పోల్చలేము. విదేశాలలో ప్రారంభిస్తున్న పాఠశాలలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మనం చూస్తున్నాం దేశంలోని పాఠశాలలకు ఇలాంటి నిర్వహణలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బందికొరత ఉన్నది. ఈ మార్గాలపై ఆలోచించాలి. ఇలాంటి పరిస్థితుల్లో పాఠశాలలను మూసివేయాల్సిన అవసరం లేని విధంగా మన విద్యావ్యవస్థ మెరుగుపరచి తీర్చిదిద్దబడాలి. పూర్తిగా ఆన్‌లైన్ అభ్యసనానికి మారడానికి బదులుగా పిల్లలు తిరిగి రావడానికి, పాఠశాలను సురక్షితమైన స్థలంగా ఎలా మార్చవచ్చనే దాని గురించి ఎక్కువగా ఆలోచించడం, చర్చించడం సరైంది. మహమ్మారి మూలంగా పాఠశాలకు దూరమవుతున్న విద్యార్థులకు విద్యనందించే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయడంపై దృష్టి పెట్టాలి. ఈ మహమ్మారి సందర్భంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందలేకపోయిన విద్యార్థుల్లో ఎక్కువమంది డ్రాప్-అవుట్‌లుగా మారవచ్చు. ఇది "ప్రాథమిక విద్యా హక్కు"కు విరుద్ధం. ఇలాంటి పరిస్థితులనధిగమించేందుకు రోజు విడిచిరోజు 50% మంది విద్యార్థులు హాజరు అయ్యేవిధంగా పాఠశాలలను ప్రారంభించవచ్చని ఎర్లీచైల్డ్‌హుడ్ అసోసియేషన్ సూచిస్తున్నది. తరగతి గదిలో భౌతిక దూరం పాటించడానికి, పాఠశాలల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడానికి ఇది వీలు కల్పిస్తుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు బోధనేతర సిబ్బంది యొక్క ఉష్ణోగ్రత తనిఖీలు తప్పనిసరి కావాలి. విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లడానికి పుస్తకాలు ఇవ్వకుండా సామాజిక దూరాన్ని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఖచ్చితంగా పాటిస్తూ అట్టడుగు వర్గాలు మరియు వలస పిల్లలకు పాఠశాలలు తెరవడానికి ప్రాధాన్యత ఇవ్వడం మంచిది.

**సౌజన్యం "ది హిందూ దినపత్రిక"**

# రైల్వేల ప్రైవేటీకరణ–ప్రజలపై ప్రభావం

బి.నరసింహారావు
టియస్‌యుటిఎఫ్
రాష్ట్ర కార్యదర్శి


**ఉపోద్ఘాతం:**

కరోనా మహమ్మారి దేశంలో విజృంభిస్తున్నది. అధికారిక లెక్కల ప్రకారమే 14 లక్షల మంది ప్రజలకు సోకింది. 32 వేల మందికిపైగా చనిపోయారు. అయినా బిజెపి కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ టిఆర్‌యస్ ప్రభుత్వం 'నీరోచక్రవర్తి'ని(రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించాడట) తలపిస్తున్నవి. ప్రజలు ప్రాణభయంతో అల్లల్లాడుతుంటే కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడంలో, రాష్ట్రం సెక్రెటేరియట్ కూల్చివేతలో తలమునకలై ఉన్నాయి. పాలకులకు ప్రజల ప్రాణాలంటే ఎంత చులకనో కదా!

**మన రైల్వేల ప్రాధాన్యత:**

మన దేశంలో బ్రిటీష్ వాళ్ళు 1853 సం॥లో (167 సం॥లు క్రితం) రైల్వేలను ప్రారంభించారు. ప్రస్తుతం రైల్వేలు దేశ జీవనాధార వ్యవస్థ (లైఫ్‌లైన్)గా ఉన్నవి. ప్రతిరోజు 2 కోట్ల 30 లక్షల మంది ప్రజలు 30 లక్షల కి.మీ. దేశం నలుమూలలా ప్రయాణిస్తున్నారు. ఇది భూమికి, చంద్రునికి గల దూరానికి 10 రెట్లుగా ఉన్నది. ఈ వ్యవస్థ లో16 లక్షల రెగ్యులర్ పోస్టులలో 14.5 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులు పని చేస్తున్నారు(1.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి) 5.5 లక్షల మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. మొత్తం 20 లక్షల కుటుంబాలపై ప్రైవేటీకరణ ప్రభావం ప్రత్యక్షంగానూ రైల్వేలపై ఆధారపడిన చిన్నవ్యాపారులు, కూలీలు, ప్రజలపై పరోక్షంగా తీవ్రప్రభావం ఉంటుంది.






**రాయితీలు:** విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ ,వికలాంగులు, ఉద్యోగులు, రోజూ ఉపాధికోసం దూర ప్రాంతాలకు వెళ్ళేపనివారు రాయితీలు పొందుతున్నారు. వాటిని కోల్పోతారు.

**చౌక ప్రయాణం:** 40 కి.మీ వరకు రు.10తో పాసింజర్ రైళ్ళలో ప్రయాణించగలరు. అదే బస్సులలో రు. 40 ఉన్నది.

**భద్రత:** ప్రమాదాలు చాలా తక్కువ. ప్రయాణికుల రక్షణ కోసం అంతర్గగత పోలీస్ వ్యవస్థ అందుబాటు.

**ఆస్తులు:** వేలకోట్ల రూపాయల రైల్వే స్టేషన్లు, వర్క్‌షాప్స్, ట్రాక్ ప్రక్కన ఉండే మిగులు స్థలాలు.

**ప్రైవేటీకరణ ఎందుకట?**

1991 నుండి దేశంలో కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేసిన సరళీకృత ఆర్థిక విధానాలనే బిజెపి కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకొనిపోతుంది. రవాణా వల్ల నష్టాలు వస్తున్నాయి కాబట్టి ప్రైవేటీకరణ చేస్తున్నాం అనేది ప్రభుత్వ వాదన. "ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడం అనేది ప్రభుత్వాల బాధ్యత. ప్రజారవాణ ఏదేశంలో కూడా లాభాలు తీసుకొనిరాదు". కొన్ని రూట్లలో లాభాలు అపరిమితంగా వస్తాయి (ప్రజల ప్రయాణాలు, సరుకుల రవాణా, బొగ్గు, యంత్రాలు మొ॥) అటవీ ప్రాంతం, దేశంలోని చివరి ప్రాంతాలకు కొద్దిమంది ప్రజల కోసం కూడా రైళ్ళు వేయడం ప్రభుత్వాల సామాజిక బాధ్యత. నిర్వహణ ఖర్చులో 53% ప్రజలు, 47% ప్రభుత్వం భరిస్తున్నది. (ఆడబ్బు కూడా పరోక్షంగా ప్రజల పన్నుల ద్వారా వసూలైన సొమ్మే) నష్టాలు వస్తున్నాయి, సౌకర్యాలు మెరుగు పరచాలి కాబట్టి ప్రైవేటీకరిస్తాం అనేది పాలకుల వాదన. మరి అటువంటప్పుడు నష్టాలొచ్చే రూట్లను, స్టేషన్లు కదా ప్రైవేట్‌కు ఒప్పజెప్పాల్సింది?

లాభాలొస్తున్న 109 రైల్వే స్టేషన్లు, 151 ప్యాసింజర్ రైళ్ళు నడపడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుకు పిలుపునిచ్చింది. ఇప్పటికే 6 స్టేషన్లు ప్రైవేట్‌కు అప్పగించారు. 400 రైల్వే స్టేషన్లు ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు.

**నష్టాలకు కారకులు కూడా ప్రభుత్వ పెద్దలే:**

ఖాళీ పోస్టులు 1.5 లక్షలకు పైగా ఉన్నా వాటిని భర్తీ చేయడం లేదు. రైళ్ళు, స్టేషన్లు పెరిగాయి. పనిభారం పెరిగింది. అందుకు అనుగుణంగా నియామకాలు జరపకపోవడం వల్ల ఉద్యోగులు, కార్మికుల పై విపరీతమైన పని భారం పెరిగింది. సిగ్నలింగ్ సిస్టం అప్‌గ్రేడ్ చేయడం లేదు. కొత్త ట్రాక్స్ వేయటం లేదు. ప్రభుత్వ రంగంలో రాయబరేలి,చెన్నై, చిత్తరంజన్, వారణాసిలలో ఇంజన్లు, వ్యాగన్లు, రైలు పట్టాలు, ఇతర సామాగ్రి తక్కువ ఖర్చు, ఎక్కువ నాణ్యత తో తయారవుతున్నాయి. కాని ప్రభుత్వం మన రైళ్ళ పరిశ్రమలకు ఆర్డర్లు ఇవ్వకుండా విదేశాల నుండి ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి తెప్పిస్తున్నారు. మనకు కెపాసిటి వుంది. కాని వినియోగించుకోవడం లేదు.

**విధానాలే కారణం:**

ప్రభుత్వ రంగం ప్రజల సొమ్ముతో, ప్రజలచేత, ప్రజల కోసం నిర్వహించబడేది. విస్తారమైన ఉపాధి అవకాశాలు, మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత ఉంటుంది.

**ప్రైవేట్ రంగం:**

తమ లాభాలే పరమావధి. ప్రభుత్వ ఆస్తులు లక్షలకోట్లు ప్రైవేట్‌కు ధారాదత్తం చేయబడతాయి. ప్రభుత్వ అజమాయిషీ ఉండదు. ప్రయాణీకుల ఛార్జీలు అపరిమితంగా పెరుగుతాయి. సరుకులు, యంత్రాలు, నిత్యావసర యంత్రసామగ్రి, వాహనాలు మొ॥ రవాణా ఛార్జీలు పెరుగుతాయి. దాని ఫలితంగా పరోక్షంగా అన్ని రకాల వస్తువులు, సరుకుల ధరలు పెరుగుతాయి. అంతిమంగా నష్టపోయ్యేది ప్రజలే. రెగ్యులర్ ఉద్యోగాలు తగ్గుతాయి. కాంట్రాక్టు ఉద్యోగాలు పెరుగుతాయి. జీతభత్యాలు పెరగవు. పెన్షన్ ఉండదు/పనిగంటలు పెరిగి శ్రమ దోపిడి చేయబడుతుంది. కార్మిక చట్టాలు కాలరాయబడుతున్నాయి. రైల్వేల ప్రైవేటీకరణ వల్ల ప్రమాదాలు పెరుగుతాయి. సరిపడునంతమంది ప్రయాణీకులు లేరనే సాకుతో రైళ్ళు రద్దు చేయబడుతాయి. నష్టాలొస్తున్నాయనే సాకుతో ప్రభుత్వమే ఆ ప్రాంతాలకు రైళ్ళు తీసివేయవచ్చు లేదా డొక్కు రైళ్లు నడిపే అవకాశం ఉంది. ఇది మనం ఆర్‌టిసిలో చూసాము. ఎయిరిండియా విమానయానరంగంలోనూ చూశాం.

**వివేక్‌దేవ్ రాయ్ కమిటీ సిఫారసుల అమలు:**

రైల్వేవ్యవస్థను చిన్నముక్కలుగా చేసి కంపెనీలుగా ప్రైవేట్‌కు కారుచౌకగా అమ్మివేయనున్నారు. 100% ఎఫ్‌డిఐ, స్వదేశీపెట్టుబడులను ఆహ్వానించడం-దేశప్రగతికి గొడ్డలిపెట్టు భవిష్యత్తు తరాలు నష్టపోతాయి.” రైల్వే రత్నాలను ధ్వంసం చేయడంతో మేక్ ఇన్ ఇండియా బండారం బట్టబయలయింది.” పెట్టుబడిదారులు అంతగొప్ప వాళ్ళు అయితే దేశంలో 5 లక్షల పరిశ్రమలు ఎందుకు ఖాయిలా పడ్డాయి?

కొత్త రూట్లలో ప్రజలనుండి స్థలాలు సేకరించి, రైల్వేట్రాకులు వేసి స్టేషన్లు నిర్మించి విద్యుదీకరణ చేసి, స్వంత గ్యారేజ్‌లు నిర్మించి నూతనరైళ్ళు కొని, నిర్వహించమనండి! (మనఛాలెంజ్) ఆ పని చేయరు. కారణం పెట్టుబడి ఎక్కువకావాలి. దీర్ఘకాలం పడుతుంది. లాభాలొస్తాయో, లేదో తెలియదు. రిస్కు ఎందుకని! పెట్టుబడిదారులకు ప్రజల సంక్షేమం కంటే లాభాలే పరమావధి.

**4). వివిధ రంగాల్లో ప్రైవేటీకరణ-ప్రతిఘటన**

బిఎస్ఎన్ఎల్-4జిని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని,37,500 కోట్ల ఆస్తుల రక్షణ కోసం బొగ్గు గనుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ 100% కార్మిక వర్గం సమ్మె చేశారు.

రక్షణ రంగంలో 42 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో 100% ఎఫ్‌డిఐలను అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ 99% మంది సమ్మెచేశారు.

ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, నిరర్ధక ఆస్తులు పెరిగి పోవడాన్ని నిరసిస్తూ బ్యాంకు ఉద్యోగులు, ఇన్స్యూరెన్స్ రంగంలో ఎఫ్‌డిఐలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు జరిగాయి.

వ్యవసాయరంగంలో రైతాంగ ఆత్మహత్యలు నిరసిస్తూ, జీవన భద్రత, ఉపాధి కోసం ఏఐఏడబ్ల్యూయు, టియు రంగాలు పోరాటాల్లోకి వస్తున్నాయి.

**వైజాగ్ స్టీల్:** 14000 మంది కార్మికులు 2 రోజుల సమ్మె చేశారు. విద్యారంగంలో కార్పొరేటీకరణ, కాషాయికరణను నిరసిస్తూ, సిబియస్ఈ సిలబస్ లో 30%ను ప్రభుత్వం తగ్గించడం రాజ్యాంగ మౌలికలక్ష్యాలకు వ్యతిరేకంగా ఉన్నదని ఆ చర్యలను నిరసిస్తూ ఉపాధ్యాయ లోకం పోరాటాలకు సిద్ధపడుతున్నది.

**పోరాటాల వల్ల ఫలితం ఉంటుందా?**

రైల్వేలను ప్రైవేటీకరించిన బ్రిటన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్‌లో ప్రజల పోరాటాలతో రైళ్ళను జాతీయం చేశారు.ప్రపంచ మంతటా పాలకులు ఇవే అనుభవాలను చవిచూస్తున్నారు.

మన దేశంలోనూ ఎమర్జెన్సీ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన రైల్వే సమ్మె ఇందిరాగాంధీ గద్దె దిగడానికి కారణమైంది.

ఇప్పుడున్న రైల్వే వ్యవస్థ లో లోపాలు లేవని కాదు. వాటిని సరి చేసి స్వావలంబన కాపాడాల్సింది కేంద్ర ప్రభుత్వమే. కానీ బీజేపీ ప్రభుత్వం సీట్ల రూపంలో బలం ఉంది కదాయని బరితెగించి, ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రైవేటీకరణను వేగవంతంచేస్తే ప్రజలు పోరాటాల ద్వారానే తగిన సమాధానం చెబుతారు.

**ఉపాధ్యాయులుగా మనం ఏం చేయాలి?**

వ్యవసాయం, పారిశ్రామికరంగం (ప్రభుత్వరంగ సంస్థలు, సేవారంగం)లో వచ్చిన లాభాలతోనే సంక్షేమరంగంలో ఉన్న విద్యా, వైద్యం నిర్వహించబడుతున్నది. ఆ రంగాలన్ని ప్రైవేటీకరించబడి, విద్యారంగం కూడా ధ్వంసం అయితే మనం పొందుతున్న జీతభత్యాలు, పెన్షన్లు, ఉద్యోగ భద్రత కొనసాగవు. ప్రైవేట్ ఉపాధ్యాయుల దుస్థితి కరోనా కాలంలో మన కళ్ళముందు ఉన్నది.

2020 జులై 16,17తేదీలలో రైల్వే రక్షణకోసం కార్మికవర్గం చేసిన పోరాటాల్లో టిఎస్‌యూటీఎఫ్ గా మనం భాగస్వాములం అయ్యాము.

2020 ఆగస్టు9 క్విట్ ఇండియా మూమెంట్ డే నాడు వలసపాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం విజయం సాధించింది. నేడు కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న” సేవ్ ఇండియా”పోరాటం లో మనం పాల్గొనాలి.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే అసలైన దేశభక్తి.

# రెండు దశాబ్దాల ఎస్‌టిఎఫ్ఐ ప్రస్థానం

మోతుకూరి సంయుక్త
జాతీయ ఉపాధ్యక్షులు
స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా

దేశవ్యాప్తంగా ఉన్న 16 ఉపాధ్యాయ సంఘాల సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 12న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో జరిగిన మహాసభలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యస్‌టిఎఫ్ఐ) ఆవిర్భవించింది. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తూ17రాష్ట్రాల్లోని29సంఘాలకు చెందిన 10లక్షల మంది ఉపాధ్యాయులకు నేతృత్వం వహిస్తూ జాతీయ స్థాయిలో అగ్రగామి సంఘంగా ముందుకు సాగుతున్నది.

మన దేశంలో 90వ దశకంలో ప్రారంభమైన నూతన సరళీకరణ ఆర్థిక విధానాల ప్రభావం విద్యారంగంపై, మన జీవనం పై తీవ్ర ప్రభావాన్ని చూపింది. ఎమర్జెన్సీ పూర్వం రాష్ట్ర జాబితాలో ఉన్న విద్య అనంతరకాలంలో ఉమ్మడి జాబితాలో చేరింది. గడిచిన కొన్నేళ్లుగా విద్య పేరుకే ఉమ్మడి జాబితాలో ఉండి క్రమక్రమంగా కేంద్రీకరించబడింది. ప్రధానంగా 2014 నుండి విద్యారంగానికి నిధులు తగ్గిస్తున్నారు. (నాలుగు శాతం) లోపే ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రస్తుతం కేంద్రం నిర్వీర్యం చేస్తుంది. ప్రస్తుత పాలకులు తమ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో విద్యను క్రమంగా కాషాయీకరణ, కార్పొరేటీకరణ చేశారు. రాజస్థాన్, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో వేలాది పాఠశాలల మూసివేత పరిస్థితి కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా 30 లక్షల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని సర్వేలు చెబుతున్నాయి. ప్రభుత్వం కూడా ఇదే మాట చెబుతుంది. అయినా నియామకాలు చేపట్టలేదు. అరకొర వేతనాలతో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థ పైన ఏమాత్రం నియంత్రణ లేదు. వారి వ్యాపారం మూడు పాఠశాలలు 6 కళాశాలలుగా విస్తరిస్తున్నది. వారిని మరింత ప్రోత్సహించే రీతిలో పరస్పర ప్రయోజనాలతో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలహీన పరిచే ఈ పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో ఉద్యమాలు నడుస్తున్నాయి. రాజస్థాన్లో మూసివేసిన పాఠశాలను తెరవాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నారు. బీహార్లో నితీష్ కుమార్ ప్రభుత్వం పోయిన నెల 23వ తేదీ తేదీన ఒక ఉత్తర్వు విడుదల చేసింది. దాని ప్రకారం 50 ఏళ్లు పైబడిన ప్రభుత్వ ఉద్యోగి సర్వీసుపై సమీక్ష జరిపి ఆ సమీక్షలో అధికారులు సంతృప్తి చెందితేనే ఆ ఉద్యోగి 60ఏళ్ళవరకు ఉద్యోగంలో కొనసాగుతాడు. లేకపోతే నిర్బంధ పదవీ విరమణ తప్పదు.దుర్మార్గమైన ఈ ఉత్తర్వులపై అక్కడ ఉద్యోగ, ఉపాధ్యాయులు మండిపడుతున్నారు.ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ ఉత్తర్వులు రద్దు అయ్యే వరకు ఆందోళన చేస్తామని ప్రకటించారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోనూ పదోన్నతులు, బదిలీలు, నియామకాలపై ఉద్యమాలు నడుస్తున్నాయి. ఈ ఉద్యమాలు యస్‌టిఎఫ్ఐ మద్దతుతో ఆయా రాష్ట్రాల్లో యస్‌టిఎఫ్ఐ భాగస్వామ్య సంఘాలు నిర్వహిస్తున్నాయి.

మహిళా ఉపాధ్యాయుల జాతీయ వేదిక (ఎన్.ఎఫ్.డబ్ల్యు.టి)2వ సమ్మేళనం తమిళనాడు, కన్యాకుమారిలో సెప్టెంబర్ 2018లో జరిగింది. ఆ సమ్మేళనం భవిష్యత్ కార్యాచరణకు పిలుపునిచ్చింది. రాష్ట్రస్థాయి మహిళా నేతలకు జాతీయ స్థాయిలో నాయకత్వ శిక్షణా కార్యశాలను ఏర్పాటు చేయాలని, ఒకేచోట కాకుండా మూడు ప్రాంతాల్లో జరపాలన్న నిర్ణయానికి అనుగుణంగా 2019 అక్టోబర్ 1,2 తేదీల్లో తమిళనాడు, దుండిగల్‌లో దక్షిణ ప్రాంతం, నవంబర్ 29,30 తేదీల్లో పశ్చిమ బెంగాల్, కలకత్తాలో తూర్పు ప్రాంతం, డిసెంబర్ 14,15 తేదీల్లో హర్యానా,రోహతక్ లో ఉత్తర ప్రాంతం వారికి శిక్షణా తరగతులు జరిగాయి. మొత్తంగా200పైగా తరగుతుల్లో పాల్గొన్నారు. మహిళా నేతలు చైతన్య వంతంగా, ఉత్సాహ పూరితమైన రీతిలో తమతమ రాష్ట్రాల్లో ఉద్యమ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవాన్ని మహిళా హక్కుల దినోత్సవం గా జరపాలని ఎన్ఎఫ్‌డబ్ల్యుటి ఇచ్చిన పిలుపుతో అనేక రాష్ట్రాల్లోసదస్సులు నిర్వహించారు.రాజ్యాంగంలో పేర్కొన్న మహిళల హక్కులపై అవగాహన కలిగించారు. డిసెంబర్ 6న శంషాబాదు, హైదరాబాద్ సమీపంలో జరిగిన దిశ అత్యాచారం, హత్య ను ఖండిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల్లో టీఎస్ యూటీఎఫ్, ఏపీయుటీఎఫ్, మహిళా వేదిక పక్షాన నిరసన, కొవ్వొత్తుల ప్రదర్శనలు జరిగాయి. కేరళలో కేఎస్టీఏ మహిళా విభాగం ఆధ్వర్యంలో 2020 ఫిబ్రవరి 9,10 తేదీల్లో మహిళా ఉపాధ్యాయుల మహాసభను జరిపారు. వైద్య ఆరోగ్య శాఖామంత్రి శ్రీమతి టీచరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

యస్‌టిఎఫ్ఐ మహిళావేదిక పిలుపులను జయప్రదంచేయడంలోతెలుగు రాష్ట్రాలు అగ్ర భాగాన నిలుస్తున్నాయి. తెలంగాణలో 10జిల్లాలు 33జిల్లాలుగా విడివడినాకొత్తవి నాలుగైదు తప్ప అన్ని జిల్లాల్లోనూ మహిళా నాయకత్వం, కార్యకర్తలు పనిలో భాగస్వాములవుతున్నారు. జిల్లానాయకత్వం ప్రోత్సాహం ఎక్కడ ఎక్కువగా ఉంటుందో అక్కడ మంచిఫలితాలు వస్తున్నాయి. నిరంతరం స్టడీ సర్కిల్స్ జరుపుకోవడం, క్షేత్రస్థాయి ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల వారిస్థాయి పెరుగుతున్నది. అభినందనీయం.

సిబియస్ఇ సిలబస్ తగ్గింపు విషయంలో కేంద్ర విద్యాశాఖ తీసుకున్న ఏక పక్ష నిర్ణయాన్ని ఎస్టీఎఫ్ఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య, లౌకిక, రాజ్యాంగ విలువలను, స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రను, ఆర్థిక వ్యవస్థ పరిణామాలను, పేదరికానికి సంబంధించిన పాఠాలను మొత్తానికి తొలగించడం, సంబంధిత వర్గాలవారిని పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని వ్యతిరేకించింది.

కరోన కారణంగా మూతపడిన పాఠశాలలను తెరిచే విషయంలో **NCERT** పది అంశాలతో కూడిన ప్రతిపాదనను విద్యా మంత్రిత్వ శాఖకు అందచేసిన విషయంలో నూ వారి వైఖరిని ఎస్టీ ఎఫ్ఐ ఖండించింది. విద్యాహక్కు చట్టం2009 ప్రకారం **NCERT** స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ. పైవారి మెప్పు కొరకు పాకులాడడం మాని పాఠశాల విద్యారంగంలో చేపట్టే మార్పు కు సంబంధించి విద్యా వేత్తలు, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, విద్యాభిమానులతో చర్చించాల్సిన అవసరం ఉందని ఎస్టీ ఎఫ్ఐ తెలిపింది.

కరోనా కష్టకాలంలో పాఠశాలల భవితవ్యంపై తెలంగాణలో టీఎస్ యుటిఎఫ్ చేసిన సర్వేను, లాక్ డౌన్ సమయంలో లక్షల మంది కార్మికులు వందల కిలోమీటర్లు నడక మార్గంలో వెళ్ళినప్పుడు వారికి ఆహారం, మంచినీరు, వైద్య సహాయం అందించటంకోసం 33జిల్లాల కార్యకర్తలు సుమారు 40లక్షల రూపాయల విలువైన వస్తు సామగ్రి సమకూర్చి సామాజిక స్పృహ లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని ఎస్టీఎఫ్ఐ అభినందించింది.

ఎస్టీఎఫ్ఐ స్వతంత్ర ఉద్యమాలతో పాటు ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించడం, భాగస్వామ్యం తీసుకోవడం జరుగుతున్నది. విద్యారంగంపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా (**JFME**) జాయింట్ ఫోరం ఫర్ మూమెంట్ ఆన్ ఎడ్యుకేషన్‌తో కలిసి ఉద్యమిస్తున్నది. ప్రజావ్యతిరేక విధానాలపై 24 సంఘాలతో కూడిన పీపుల్స్ మార్చ్ లో భాగస్వామి. జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించింది. ఏ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఏ సమస్య తలెత్తినా అక్కడుంటుంది ఎస్టీఎఫ్ఐ. కేరళ వరదలు వచ్చిన సందర్భంగా 18లక్షల నిధుల్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు అందచేసింది. కరోనా కారణంగా రాష్ట్ర బడ్జెట్ కు లోటు ఏర్పడిందని కనీస సంప్రదింపులు కూడా లేకుండా నిరంకుశ ఉత్తర్వులతో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల 4నెలలపాటు సగం మాత్రమే చెల్లించారని తెలిసి ఈ చర్యను నిరసిస్తూ మన అఖిల భారత నాయకత్వం తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసింది.

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక, విద్యా వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలే కాదు యన్‌పిఆర్, సిఏఏ మొదలైన రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాల యస్‌టిఎఫ్ఐ నిరసన కార్యక్రమాలు చేపట్టింది.

**నూతన విద్యావిధానం:**

కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నూతన విద్యా విధానం-2020 ప్రతిపాదించిన 6వ తరగతి నుండి వృత్తి విద్యా బోధన, డిగ్రీని నాలుగు సంవత్సరాలు చేయటం, ప్రాచీన భాషలు ప్రాచీన విజ్ఞానం పేరిట సంస్కృతం పాళీ, ప్రాకృతం నేర్పుతామనడం, ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలో ప్రతిభ ఆధారం అని చెప్పడం, స్వయం ప్రతిపత్తి తో ఉన్న విశ్వ విద్యాలయాలను అస్థిర పరచడం, యుజీసీ వంటి వాటిని రద్దుచేయడం, ప్రయివేటు కార్పొరేటు శక్తులకు అపరిమిత స్వేచ్ఛ ఇవ్వడం వంటి అనేక వివాదాస్పద అంశాలన్నింటిపై ఎస్టీఎఫ్ఐ కేంద్ర ప్రభుత్వానికి తన అభ్యంతరాలను అందచేస్తుంది.

**వేగవంతమైన ప్రయివేటీకరణ:**

కరోనా కల్లోలం సృష్టిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం జాతి సంపదలను ప్రయివేటు కి ధారాదత్తం చేస్తున్నది. దేశంలోనే అతిపెద్ద రవాణ వ్యవస్థ అయిన రైల్వే రంగంలో ప్రయివేటు రైళ్ళ ప్రభుత్వ పట్టాలు ఎక్కనున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థ అయినా ఎల్ఐసిలో కూడా 5 నుండి 10% వాటాల అమ్మకానికి కేంద్రం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలుస్తున్నది. ఇలాంటి అనేక సమస్యలు దేశ ప్రజానీకం ముందున్నాయి. కార్మికులు ,ఉద్యోగులతోపాటు జాతి సంపదను కాపాడుకునేందుకు సాగే ప్రతి ఉద్యమంలో ఎస్టీఎఫ్ఐ భాగస్వామి అవుతుంది. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకునే కృషి తోపాటు దేశ స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం, లౌకిక తత్వాన్ని కాపాడుకునేందుకు ఎస్టీఎఫ్ఐ పునరంకితం అవుతుంది. ☯

# ప్రజల ప్రాణాల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే!

కె. జంగయ్య
టియస్‌యుటిఎఫ్
రాష్ట్ర అధ్యక్షులు

"దేశమంటే మట్టి కాదోయ్- దేశమంటే మనుషులోయ్" అని మహాకవి గురజాడ అంటే, నేటి పాలకులు మాత్రం ప్రజలని మరిచి పరిపాలన సాగిస్తున్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యత. వాళ్ళు సుఖంగా/ ఆరోగ్యంగా ఉన్నప్పుడు ప్రభుత్వాల అవసరం ప్రజలకి ఎందుకుంటుంది? కోవిడ్-19 విపత్తు ఎవరూ ఊహించిందికాదు. ఈ కోవిడ్-19 ప్రభుత్వాలు, మీడియా ప్రచారం చేసినంత భయంకరమైన రోగం కాదు. కానీ నియంత్రించడంలో ప్రభుత్వాలు చేతులెత్తేసి తమ చేతకాని తనాన్ని ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తున్నది. ప్రపంచంలో మెజారిటీ పెట్టుబడిదారీ దేశాలు కోవిడ్-19 ని అరికట్టడంలో విఫలంకాగా సోషలిస్టు దేశాలు ఈ విపత్తు ప్రజల దరి చేరకుండా సమర్థవంతంగా ఎదుర్కోగలిగాయి. స్థూలంగా చెప్పాలంటే ప్రజలపై పాలకులకున్న మక్కువ, బాధ్యతే ఆయా దేశాలు, రాష్ట్రాలు మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కోవటానికి కారణం.

మన దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కోవిడ్-19 ను అరికట్టగలిగే అవకాశాలున్నప్పటికినీ ఆ సమర్థతను ప్రదర్శించలేకపోవటం వలన ప్రజలు అల్లాడుతున్నారు. వైరస్ విస్తరణ, మరణాలు సంభవించడానికి ప్రజల్లో కొంత అవగాహన లోపం ఉన్నా, దానిని సరిచేయడంలో ప్రభుత్వాలు విఫలమైనాయి. ప్రభుత్వ వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడం, దానిపట్ల ఉన్న ఉదాసీనతే పేద మధ్య తరగతి ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారుతున్నది.

**ప్రభుత్వ వైద్యరంగం-పాలకుల నిర్లక్ష్యం:**

పట్టణాలు, నగరాలు, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆసుపత్రి భవనము మొదలుకొని సౌకర్యాలు, పరిశుభ్రత కొరవడి ఉన్నాయి. కనీసంగా ఉండవలసిన CT స్కాన్ MRI లాంటి సదుపాయాల కొరత ఉన్నది. నర్సులు, ఆయాల పోస్టులు 50% ఖాళీలుగా ఉన్నాయి . కార్డియాలజిస్ట్ , నెఫ్రోలోజిస్ట్, న్యూరాలజిస్ట్ లాంటి కీలకమైన పోస్ట్ లు జిల్లా కేంద్ర ఆసుపత్రుల్లో లేవు.

రాజధాని నగరములో గొప్పగా చెప్పుకునే జనరల్ ఆసుపత్రి నేడు అరకొర వసతులతో రోగులకు సరిపడా బెడ్స్ లేక నేలపైనే రోగులకు చికిత్స చేసే పరిస్థితివున్నది. ఫోల్డర్ బెడ్స్ లేక రోగులు అవస్థలు పడుతున్నారు. భవనము, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, మంచినీళ్లు, పరిశుభ్రత, సిబ్బంది కొరతలాంటి సమస్యలన్ని ఉన్నాయి. వైద్యులు వాడే పరికరాలు, పరీక్షా యంత్రాలు పూర్తిగా పాడైపోయి ఉన్నాయి. వెంటిలేటర్లు లేక ఆక్సిజన్ కొరత ఉండటం వలన(సరఫరా లేకపోవడం) ఒక సమయంలో ముగ్గురు రోగులు మరణించారు. ఈ విషయాలన్నీ బయటి సమాజంలో అందరికీ తెలియకపోవచ్చు ఉస్మానియా ఆసుపత్రి భవనంలోకి ఇటీవల వరదనీరు చేరిన వైనం ప్రజలందరికీ తెలిసిందే.

**కోవిడ్-19 కాలంలో:**

ఈ కాలంలో జిల్లా ఆసుపత్రుల్లో సరైన వసతులు లేక రోగుల సంఖ్య తగ్గింది. వచ్చిన రోగులను చూసే వైద్యులు సైతం సమస్యలెదుర్కొంటున్నారు. వైద్యులకు **PPE** కిట్లు, సరైన మందులు లేకపోవడం, గ్లౌజ్ లు, విశ్రాంతి గది లేకపోవడం, వాష్ రూమ్‌ల కొరత లాంటి సమస్యలు ఉన్నాయి. రాజధాని లో కోవిడ్ హాస్పిటల్‌గా గాంధీహాస్పిటల్ ని ప్రకటించిన తర్వాత పేద రోగులందరు ఉస్మానియా ఆసుపత్రికి తండోపతండాలుగా వస్తున్నారు. గాంధీని కోవిడ్ హాస్పిటల్ గా ప్రకటించకముందు ఉస్మానియా రోగులు 5000. గాంధీని కోవిడ్ హాస్పిటల్ గా ప్రకటించిన తర్వాత ఉస్మానియా లో 10000 మంది రోగులు ప్రతి రోజూ చేరుతున్నారు. పెరిగిన రోగుల సంఖ్యకనుగుణంగా డాక్టర్ల సంఖ్య రెట్టింపు కావాలి, కానీ అదేమీ లేదు. ఉన్న డాక్టర్లు, నర్సులు విశ్రాంతి లేకుండా రోజుల తరబడి పని చేస్తున్నారు. ఆక్సిజన్, వెంటిలేటర్లు, బీపీ ఆపరేటర్ ఒక పెద్ద ఆసుపత్రిలో ఉండకపోవటం ప్రభుత్వ దౌర్భల్యానికి నిదర్శనం. వైద్యుల రక్షణ పరికరాలు (పిపిఈ కిట్లు) కేవలం కోవిడ్ డిపార్ట్మెంట్ వారికే ఇస్తున్నారు. 130 మంది ఉస్మానియా,ఇతర డాక్టర్లకు కోవిడ్ సోకడానికి ప్రధాన కారణ మిదే. కోవిడ్ డిపార్ట్మెంట్ వారికి ఇచ్చే పిపిఈ కిట్లలో నాణ్యత కూడ లోపిస్తున్నది.

**మరణాలన్నింటికీ కోవిడ్ కారణమా?**

రాష్ట్ర రాజధాని లోని ఉస్మానియా ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరిగింది. కానీ తగిన సిబ్బంది లేకపోవడం వలన వైద్యం అందడం లేదు. కోవిడ్ కాని గుండె, ఊపిరితిత్తులు, మూత్ర

పిండాలు ఇతర ప్రమాదకర జబ్బుల రోగులు కూడా ఎక్కువగానే మరణిస్తున్నారు. దీనికి ప్రధాన కారణం సిబ్బంది కొరత. కొవిడ్ కాదని నిర్లక్ష్యం వహించడం. రెండు పెద్ద హాస్పిటల్స్ భారం ఒకే హాస్పిటల్ పై పడడం వలన రోగులకు న్యాయం జరగడం లేదు.

కోవిడ్ రోగుల సంఖ్య రాష్ట్రంలో 70 వేలు దాటింది. కానీ కోవిడ్ రోగులందరు హాస్పిటల్స్ లో లేరు. ప్రభుత్వ ఆసుపత్రిలో 2397 మంది, ప్రైవేట్ ఆసుపత్రిలో 4149 మంది చికిత్స పొందుతున్నారు. మిగిలిన రోగులు -12001 "సెల్ఫ్ ఐసోలేషన్"తో ఇళ్లల్లో, ఖరీదైన లాడ్జీలలో రోజుకు పదివేలు చెల్లిస్తూ చికిత్స పొందుతున్నారు. 12001 మంది ఇంటిదగ్గర చికిత్స పొందడానికి ప్రధాన కారణం, ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కోల్పోవడం. డాక్టర్లకే సరైన రక్షణ లేకుండా పోవడం వలన డాక్టర్లు కూడా భయపడుతున్నారు. **TIMS**, గాంధీ ఆసుపత్రి మరియు ప్రైవేట్ ఆసుపత్రులలో 8469 బెడ్స్ ఖాళీగా ఉన్నాయి (ప్రభుత్వ-6049, ప్రైవేట్- 2420 ).

**TIMS**, గాంధీ లో 6049 బెడ్స్ ఖాళీగా ఉన్నా ప్రభుత్వాసుపత్రిలో తగిన సిబ్బంది లేకపోవడం, ఉన్నవారు భయంతో చూడక పోవడం వలన (పిపిఇ కిట్స్ లేనందున) ప్రజలకు విశ్వాసం తగ్గి ప్రైవేట్‌లో రోజుకు లక్ష రూపాయల బిల్లు వేస్తున్నా మధ్యతరగతి ప్రజలు కొందరు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తున్నారు.

వైరస్ నగరాలు, పట్టణాలు దాటి గ్రామాలకు పాకింది. కానీ ప్రభుత్వాలలో చలనం కన్పించడం లేదు. కేసులు,మరణాలు పెరుగుతున్నాయి. పేద జనంలో ప్రబలితే చాప చుట్టినట్లు మరణాలు అదుపు చేయలేమని నిపుణులు చెప్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో తగినంత మంది సిబ్బందిని నియమించకుండా పరోక్షంగా ప్రభుత్వాలు కార్పొరేట్ కి కోట్ల రూపాయలు లాభం చేకూర్చే పని చేస్తున్నాయి. ఒక రోగికి వారానికి 6 -7 లక్షల రూపాయలు ప్రైవేటుకు ప్రజలు చెల్లిస్తున్నారు. ప్రాణ భీతితో డబ్బున్నా, లేకపోయినా ప్రైవేట్ బాట పడ్తున్నారు. డబ్బు, హోదా ఉన్న అమిత్ షా ప్రజలకు చప్పట్లు కొట్టమని, దీపాలు ముట్టించమని ఢిల్లీ గురుగ్రామ్ లోని అత్యంత ఖరీదైన మేదాంత ఆసుపత్రిలో చేరిపోయాడు. బాగా డబ్బున్న అమితాబ్ బచ్చన్, బాంబే లోని నానావతి హాస్పిటల్ లో చేరి ప్రాణాలు దక్కించుకున్నారు. ప్రజల్లో గుర్తింపు ఉండి, డబ్బు లేని నాయకులు ఎందరో కరోనా కాటుకు బలవుతున్నారు. కాబట్టి ప్రభుత్వం పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించి, కావాల్సిన సౌకర్యాల కొరతను నివారించి పరిశుభ్రమైన వాతావరణం ఆసుపత్రి ఆవరణలో కల్పించినప్పుడే ప్రజలు విశ్వాసంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరతారు.

**ప్రజల శవాలపై పేలాలు ఏరొద్దు:**

ప్రభుత్వాల ఏకైక అజెండా కోవిద్-19 ను నివారించటంగా ఉండాలి. ఆ పనిలోనే ఉండాలి. కానీ ఇవేమి పట్టకుండా సమయం దొరికిందని కరోనా కాలంలోనే కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్పు చేసింది. రైల్వేలు, బొగ్గుగనులు, రక్షణ, విద్యుత్తు మరియు ఇతర రంగాలను ప్రైవేటీకరించినది. కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కమ్యూనలైజేషన్ కు బాటలు వేసే **NEP**ని కేబినెట్ ఆమోదించింది.

రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా, గాంధీలను సమున్నత ఆసుపత్రులుగా తీర్చిదిద్దాలి. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి కేటాయించింది. కేవలం 3 వేల కోట్లు మాత్రమే. 500కోట్లతో అత్యవసరం కాని సెక్రటేరియట్ భవనం నిర్మించపూనుకున్నారు. కరోనా నివారణకై చేయవలసిన ప్రచారం బదులుగా ఆకులలముల ఏరివేత ప్రచారం అందుకున్నారు. ప్రజలను పక్కదారి పట్టించడానికే ఈ ప్రయత్నం అరికడితే కోవిడ్-19కి సరిపోయే ఖర్చు మిగిలేది. వలసకూలీల వ్యధలు తీరేవి. ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వాల దృష్టిలో విలువ లేనివిగా కనపడుతున్నాయి.

19 లక్షలకు పైగా కరోనా కేసులతో ప్రపంచంలో 3వ స్థానానికి దేశం చేరుకున్నది. 37,000 కరోన మరణాలు సంభవించాయి. వీటిని అరికట్టేలా ఆలోచించే బదులు "ఆలి లేదు చూలు లేదు, కొడుకు పేరు సోమలింగం" అన్నట్లు కనిపెట్టబోయే వాక్సిన్ ని ఎవరికి ముందివ్వాలని ప్రధానమంత్రి ఇప్పుడే ఆలోచిస్తున్నాడు.

రాష్ట్రంలో 70 వేల కేసులు, 600 మరణాలు సంభవించాయని చెబుతున్నా వాస్తవానికి అంతకన్నా ఎక్కువే ఉంటాయి. రాష్ట్రంలోని 33 జిల్లాలలో ఉన్న 433 ప్రైవేట్ రికగ్నైజ్డ్ ఆసుపత్రులు, 46 ప్రభుత్వ ఆసుపత్రులలో కోవిద్ పరీక్షలు, చికిత్సలు అందించే బాధ్యత, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులని నియంత్రించే బాధ్యత ప్రభుత్వాలదే. అందుకోసం ప్రైవేటు వైద్యంపై ప్రభుత్వం పూర్తి నియంత్రణ తీసుకోవాలి. కోవిడ్ సోకినా చింతలేదు. వైద్యం మాకు చెంతన ఉన్నది అనే విశ్వాసం ప్రజల్లో కల్గించాలి. ప్రభుత్వాల ముందున్న తక్షణ కర్తవ్యమిదే. ☯

# పిల్లలకే నా హృదయం అంకితం

సునంద గరికపాటి
సీనియర్ అసిస్టెంట్ పీర్‌లెస్, ఖమ్మం జిల్లా

ఈ పుస్తకం పేరు వినగానే రచయిత తన హృదయాంతరాళం నుండి పిల్లలను ప్రేమించినతీరు వారి భవిత పట్ల పరితపన స్ఫూర్తినిస్తుంది. తన శక్తి సామర్థ్యాలన్నిటినీ పిల్లల కోసం ధారపోయడమే జీవిత లక్ష్యంగా కనిపిస్తుంది. క్రొత్తగా పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల కోసం బడి తలుపులు తెరుస్తూ విధి నిర్వహణలోనే చివరి శ్వాస తీసుకున్న వ్యక్తి ఈ పుస్తక రచయత వి.సుహొమ్లిన్‌స్కీ.

చదువు, విజ్ఞానం, పెంపకం ఒకే విద్యాక్రమంలో ఉండాలని అభ్యుదయ బోధకులు చాలా మంది ఎన్నో కలలు కన్నారు. అప్పుడే బాలలలో నేర్చుకోవాలనే కుతూహలం, క్రమశిక్షణ, స్వంతంగా చదువుకోవాలనే అభిరుచిని పెంపొందించడానికి వీలవుతుంది. ఆ కలను సుహొమ్లిన్‌స్కీ నిజం చేశారు. ఉపాధ్యాయునిగా పది సంవత్సరాలు పనిచేసిన సుహొమ్లిన్‌స్కీ ఒక స్కూల్‌కు డైరెక్టరుగా నియమించబడే సమయానికి పిల్లల సమగ్రాభివృద్ధి గురించి అప్పటికే ఎన్నో ఆలోచనలు రూపుదిద్దుకుని ఉన్నాయి. వాటన్నింటిని ఆచరణలో పెట్టే అవకాశం అతనికి వచ్చింది. వాటిని ఆచరణలో పెట్టే క్రమంలో నాయకత్వం కూడా బోధనాకృషే అన్నది స్పష్టమైంది. ఉపాధ్యాయులకు పిల్లలతో పాటు కలిసిపోయే ఆసక్తులూ, సరదాలూ, కోరికలూ లేకపోయినట్లైతే "పిల్లల హృదయాలు" తమను దరిచేరనివ్వవని ఆయనకు అనుభవపూర్వకంగా అర్థమైంది.

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి, మంచి పౌరులుగా దేశానికి అందించాలని అనుకునే ప్రతి ఒక్కరూ "ప్రతి పిల్లవాడూ ఒక ప్రత్యేక వ్యక్తి అనీవారికి ప్రత్యేక వ్యక్తిత్వం ఉంటుందని గుర్తించాలి" అని రచయిత తన బోధనానుభవం ద్వారా తెలియజేస్తారు.

పాఠశాల అనేది పిల్లలు జ్ఞానం, మెళకువలు మాత్రమే సంపాదించుకునే స్థలం కాదని, పిల్లలు మరియు ఉపాధ్యాయుడు అనేక ఆసక్తులతో, సరదాలతో మిళితమైపోయి సామాజిక బహుముఖ, సాంస్కృతిక జీవితం వికసించే చోటు అనే విషయాన్ని సుహ్లొమిన్‌స్కీ ఆమోఘంగా ఆవిష్కరింపచేశారీపుస్తకంలో

పాఠం చెప్పేటప్పుడు ఇటువైపు తనూ, అటువైపు పిల్లలను చూస్తూ చెప్పడమే కాకుండా పిల్లల హృదయం గ్రహించి వాళ్ళ ఆలోచనలు, భావాలు, కోరికలు పసి కట్టి బోధించేవాడే "ఉపాధ్యాయుడు" అంటాడు సుహొమ్లిన్‌స్కీ.

విఖ్యాత పోలిష్ బోధకుడు యానుష్ కోర్‌చక్ (1878–1942) పిల్లల ఆధ్యాత్మిక ప్రపంచంలోకి ఎక్కి వెళ్ళాలని, వాళ్ళ స్థాయికి దిగిరావడం కాదని మనకు గుర్తు చేస్తారు. ఇది చాలా సూక్ష్మమైన, విలువైన భావం. పిల్లలకి నిజమైన ఉపాధ్యాయుడు కావడం అంటే "మన హృదయమే వాళ్ళ కర్పించాలని" యానుష్ కోర్‌చక్ నుండి నేర్చుకున్నానంటాడు సుహ్లొమిన్‌స్కీ. ఉపాధ్యాయునిలో ఉండాల్సిన విలువైన లక్షణాలు మానవత్వం, పిల్లల పట్ల గాఢమైన ప్రేమ తల్లిదండ్రుల హృదయ పూర్వక లాలనలూ, యుక్తివంతమైన కాఠిన్యమూ, ఖండితత్వం కలిసిన ప్రేమ అంటాడు.

పిల్లల పట్ల మనం వ్యవహరించాల్సిన జాగురూకత గురించి అతి సున్నితమైన సుకుమార "ఆలోచనాత్మక వస్తువు"గా పరిగణించి స్పృశించాలంటాడు.

ప్రకృతిని పరిచయం చేయడానికి పిల్లలు ప్రకృతిని పరిశీలించి, అనుభూతి చెంది ప్రతి కోణాన్ని తెలుసుకోవడం కోసం రచయిత చేసిన ప్రయత్నం. ఉదయించే సూర్య చంద్రులనూ, అస్తమించే సూర్యుడిని, పొగమంచూ, దట్టమైన మేఘాలు, అడవిలో ఉండే రకరకాల చెట్లూ, పక్షులూ జంతువుల అరుపులను, వడగండ్ల వానలను, చలిగాలులను, మంచునూ ఎండలనూ, పూలమొక్కలనూ, వాటి సువాసనలను పక్షుల కిలకిలరాగాలను ఆస్వాదించేట్లు చేసి కేరింతలు, కేకలు, పాటలచప్పట్లతో సమిష్టి అనుభూతి, ఉమ్మడి సంతోషం ఉత్సాహం పిల్లలను ఏకం చేసే అంతరంగిక అద్భుత శక్తులు.

"బాల్యపు పునాదులపై, మిగిలిన జీవితమంతా నిలబడుతుంది." అనే సూత్రాన్ని సహజమైన విధానంలో రుజువు పరచే అనుభవం రచయితది. వ్యతిరేక పరిస్థితులలో పెరిగిన పిల్లలు కూడా ధృఢచిత్తం కలిగి, సానుకూల ధృక్పథం కలిగినవారుగా తమ జీవితాలను ప్రయోజనకరంగా తిర్చిదిద్దుకున్నవారు కూడా ఉన్నారు.

పిల్లవాడు వస్తువులను అర్థ చేసుకోవడం ద్వారా, అన్ని వస్తువులూ ఎక్కడినుంచి వస్తున్నాయో తెలుసుకోవడం ద్వారా సామాజిక సంబందాలను అర్థం చేసుకుంటాడు. భోజనం తరువాత పిల్లలందరినీ వస్తువులన్ని ఎక్కడి నుంచి వచ్చాయని పిల్లల తాము తిన్న ప్రతిదీ ఎలా వచ్చిందీ రొట్టె, మాంసం, బంగాళాదుంపలు, పాలు, వెన్న, గుడ్లు, పొయ్యిలో బొగ్గుల మంట, ఆ బొగ్గు గనుల్లో నుంచి వచ్చిందని గ్రహించ గలుగుతాడు. వారు కూర్చున్న కుర్చీలు, బల్లలు ఇనుముతో, ప్లాస్టిక్‌తో తయారయ్యాయి. పిల్లలు ఇవన్ని ఇంకా కొన్ని గమనించారు. గోడలపై విద్యుత్ దీపాలు, రిఫ్రిజిరేటర్ విద్యుత్‌తో పనిచేస్తాయని, విద్యుచ్ఛక్తి ఇంట్లోనూ, స్కూల్‌లోనూ అన్నింటికీ పిల్లలు గ్రహించేటట్లు చేయడాన్ని మనం చూస్తాం.

దీని వల్ల శ్రమైక జీవన సౌంధర్యాన్ని ప్రశంసిస్తాడు.

"పిల్లలకే నా హృదయం అంకితం" పుస్తకాన్ని పరిచయం చేయడానికి చాలా సాహసం కావాలి. విద్యాబోధనలో బాలల సమగ్రాభివృద్ధికోసం ఎంతో కృషి చేసిన గొప్పవ్యక్తి వి. సుహొమ్లిన్‌స్కీ. ఈ పుస్తకం పిల్లల పట్ల ప్రేమ ఉన్న తల్లిదండ్రులూ, ఉపాధ్యాయులు తప్పక చదవాల్సిన పుస్తకం పుస్తకం చదువుతున్నంత సేపూ మనం కూడా వారితో పాటూ విహరిస్తాం, ఆనందిస్తాం, ఆస్వాదిస్తాం. ☯

# కరోనా కాలంలో

రావూరి రమాదేవి, టిపి-2
జి.ప.ఉ.పా. బేతవోలు
సూర్యాపేట జిల్లా

విష్ణు వాట్సప్‌లో వీడియో మెసేజ్ పంపాడు. పెద్ద కోతిని పిల్లకోతి కరుస్తా.... మీద పడి చీలుస్తా నంటూ బెదిరిస్తోంది. పిల్ల కోతి తోక-దాని తల్లి చేతిలో వుంది. పిల్లకోతికి సినిమాలోని డైలాగుల డబ్బింగ్ చూసిన నాకు నవ్వాగ లేదు. మనసారా నవ్వుకున్నాం ఇంటిల్లిపాది దాన్ని చూసి. వాడికి ఫోను లేదు కానీ, వాళ్ల నాన్న ఫోను నుండే చేస్తుంటాడు. తిరునాళ్లలో స్నేహితులతో కలిసి తిరిగే ఫోటోలు, వినాయక చవితికి వాడు చేసే డ్యాన్సులు, బతుకమ్మ పండుగకు-వాడు, వాళ్లన్న వేసే కోలాటాలు, వాడు పాల్గొన్న ఫంక్షన్‌లు ఫ్రెండ్స్‌కు పెడుతూ, వాట్సప్‌లో నాకు పోస్టు పెడుతుంటాడు. వాట్సప్‌లో వాడికి నచ్చిన వాటిని నా మొబైల్‌కు ఫార్వర్డ్ చేస్తుంటాడు.

వెంటనే ఫోన్ చేశాను. "ఏం చేస్తున్నావురా విషణ్ణ" అని.

" ఏ వుంది మేడం. పొద్దుగాల నేను మా అన్న, మా అయ్య తోటి చెరువు దిక్కు పోతున్నం తాటి దొప్పలేసుకుని, చెరువు మీద షికారుకు బోతం. చేపలు బడితే ఇంటికి తెస్తం. పెద్ద చేపలు బడితే మార్కెట్లోకి బోయి అమ్ముతన్నం. మీకు చేపలు తెమ్మంటరామేడం? అడిగాడు. "వద్దురా! కరోనా కదా- మీరు ఇల్లు దాటకండి అన్నట్లు కాస్త టెక్ట్స్ బుక్సేమన్నా తిరగేస్తున్నావా?" అడిగాను.

"లేదు మేడం. ఇంటి కొచ్చినాక మయ్య వలలు అల్లుతుంటడు. మావులు కడుతుంటడు. గయ్యి జూసి నేర్సుకుంటున్నం. వెదురు బొంగులు చీల్చడం. కత్తితో కరుకు లేకుండా నున్నగ చెక్కడం- సన్నంగ బెత్తం లెక్క చేయడం-గవ్వె చేత్తన్నం మేడం. పొద్దు మీకేటేల మాత్రం మన ఇస్కూల్లకే బొయ్యి పాండు గాడు, రేవంత్‌గాడు, మస్తాన్‌గాడు దోస్తులు వస్తరు. కిర్‌కెట్ ఆడుకుంటున్నం మేడం" అన్నాడు నిజాయితీగా.

"అవున్రా. సాలయ్య ఏం చేస్తుండు. వాడ్ని సెలవుల్లో కాస్త చదువుకోమని చెప్పు. అసలే చదువులో వెనకబడుండు' అన్నాను.

"వాళ్లయ్యతోటి, ఈదుల్లకు బోతండు మేడం. పొద్దు గూట్లె బడేప్పుడు చెరోమోపు ఈత నువ్వలమోపు మోసుకుంట ఊళ్లకత్తరు. వాళ్లయ్య పెండ తట్టలు, గుమ్మి జల్లలు అల్తంటే వీడు, వాళ్లమ్మ గల్సి సుట్టు పక్క ఊళ్లల్ల దిరిగి అమ్మకత్తరు మేడం. ఇంగ సదివేడిది ఎక్కడిది? బళ్లెకచ్చేప్పుడే వాడు సరింగ సదవడు. వాడి సుట్టు గుడ్సెల బుగ్గ దీపం గినలేదు మేడం. వాడికి ఎక్క బుడ్డేగతి". చెప్పాడు విష్ణు.

"సరోజ కనపడుతుందారా? పాపం అమ్మాయికి అనారోగ్యం. ఎలా ఉందో? ఏమో?" అడిగాను సానుభూతిగా.

"చెరువు అలుగుల కాడ కనబడుద్ది మేడం. వాళ్లమ్మతో కలిసి ఊళ్లె, బట్టలు ఉతుకుతుంది. వాళ్లమ్మొక మూట, తనోమూట తలకు తగిలిచ్చుకుని వస్తుంటరు. మేము చేపలు తీసుకుని చెర్ల నుంచి వచ్చేప్పుడు కలుస్తది. ఏవన్నా చెప్పాల్నా మేడం" అడిగాడు.

"వద్దులేరా.  ఏవన్నా చెప్పాల్సుంటే, నేనే ఫోన్ చేసి చెబుతాలే" అన్నాను. అమ్మాయికి ఓ కాలు పోలియో. పీలగా ఉ ంటుంది. పాపం ఆ కాలు మీదే తడి బట్టల బరువును మోసుకొస్తుంది. ఆసాముల ఇండ్లల్లో ఆరేసి, వాళ్లు దయతో పెట్టిన అన్నం అడుక్కుని తల్లీ కూతుళ్లు కాలం గడువు కుంటారు. సరోజకు తండ్రి లేదు. రెక్కలు తప్ప ఆస్తి లేని వాళ్లు. విష్ణు గాడితో పాటు చదువుతోంది ప్రభుత్వ పాఠశాలలోనే.

ఇదీ మా బేతవోలు హైస్కూల్లోని తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులు కరోనా సమయంలో చేస్తున్న పనులు. వాళ్లకున్న కులవృత్తుల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తూనో. పొట్ట కూటికోసం పెద్దల వెంట కూలికి పోవడమో చేస్తుంటారు. మళ్లీ పాఠశాల ప్రారంభించేదాకా పుస్తకాలు పట్టి చదవరు. చదివించే వాతావరణం కూడా ఇంట్లో ఉండదు. వీళ్లు గ్రూపు వన్ ఉద్యోగాలకు వెళ్లేదెప్పుడు? ఆర్థిక వేత్తలుగానో, సైంటిస్టులుగానో, డాక్టర్లుగా, జడ్జిలుగా ప్రభుత్వ శాఖల్లో గొప్ప ఆఫీసర్లుగా మారేదెన్నడు? ఆ నాలెడ్జ్ ఎప్పుడు సంపాదిస్తారు? ఆ పరీక్షలు అసలున్నాయనే విషయం కూడా తెలియదే? ఇలా కొంత బాధతో పల్లె పిల్లల గురించి ఆలోచిస్తుండగా వేణు గోపాల రావు వచ్చాడు "నమస్కారం మేడం" అనుకుంటూ. తనుప్రమోటీ ఆర్‌డిఓ. ఎప్పుడూ బిజీగా ఉంటాడు. ఆదివారం రోజు వాకింగ్‌కు వెళుతూ వచ్చాడు. మాకాలనీలోనే ఉండేది. ప్రతి నమస్కారంతో ఆహ్వానించి, కుర్చీ చూపించాను. ప్లాస్కులో వున్న టీ ఇచ్చి, ఇక చెప్పండన్నాను.

"పెద్ద పనేం కాదు మేడం, చిన్నదే. మా పెద్ద పాప గాంధీలో మెడిసిన్ చేస్తోంది. అమ్మాయి గురించి ఆలోచించాల్సిన పని లేదు. మా బాబు గురించే వచ్చాను. వాడిని ఐ.ఎ.ఎస్. చేయించాలి. డిల్లీ కోచింగుకు ముందు ముందు పంపుతాను. సరే అదో భాగం అనుకోండి. ఈ సెలవుల్లో టైం వేస్టు చేయకుండా, వాడికోసం ఆర్.ఎస్. అగర్వాల్ బుక్ మేధమేటిక్స్ కోసం, జనరల్ నాలెడ్జ్ కోసం మనోరమ ఇయర్ బుక్స్ తెప్పించాను. నెట్‌లో పాత క్వచ్చున్ పేపర్లు, ఇంటర్వ్యూలు కూడా చూస్తున్నాడు. ఇంగ్లీషు లాంగ్వేజి ఇంప్రూవ్ కోసం ఎలాగూ హిందూ పేపరు వేయిస్తున్నాను. అది డైలీ వాళ్లమ్మ చదివిస్తుంది. మొన్న మా మిత్రుడ్ని-జాయింట్ కలక్టర్‌గా రీసెంట్‌గా వచ్చాడు లెండి-సలహా అడిగితే చెప్పిందేంటంటే.....? సెకండ్ క్లాసు నుండి టెన్త్ క్లాసు వరకు అన్ని సబ్జెక్టులు ఫర్‌ఫెక్ట్‌గా వచ్చేస్తే-ఐ.ఎ.ఎస్. కానీ, గ్రూపు వన్ కేడర్ ఉద్యోగాలు కానీ కొట్టడం చాలా ఈజీ అని  మీ స్కూల్లో బుక్స్ ఉంటాయి కదా. సెకండ్ కాడ్నించి టెన్త్ దాకా అన్ని సబ్జెక్టుల బుక్స్ ఒక్క సెట్టు తెచ్చి పెట్టండి". అన్నాడు నేను తన సబార్డినేటునన్నట్లు.

"సారీ సార్. ఎంత మంది పిల్లలున్నారో, అన్నే సెట్స్ వస్తాయండి స్కూలుకు అది గాక బుక్స్ ఇంచార్జినేను కాదు- మా హెడ్మాస్టర్. మా స్కూలు కంటే కూడా, మీకు ఎం.ఆర్.సి.లో తప్పక దొరుకుతాయి. ఒక్కసారి ఎం.ఇ.ఓ.ను అడిగి చూడండి అన్నాను సౌమ్యంగానే.

"రాజశేఖరే గదా! నాకు పరిచయమే. ఫోన్ మీద, తనే పంపిస్తాడు లెండి..... వస్తా" అన్నాడు లేస్తూ.

"సార్ చిన్న మాట. ఇంతకూ బాబు చదివేది ఏ కాలేజి సర్?" సందేహంగా అడిగాను.

" కాలేజ్ కాదు. శ్రీ చైతన్య టెక్నోస్కూల్లో, ఇంగ్లీషు మీడియం ఎయిత్ క్లాస్" అనుకుంటూ గేటు దాటాడు. ☯

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ : టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, TSUTF*
mail : ttvoice2014@gmail.com

**1. 2003 DSC ద్వారా ఎంపికైన నేను 2005లో టైం స్కేలు పొంది, 2013లో సర్వీస్ క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నాను. పోలీస్ వెరిఫికేషన్ పూర్తి అయినప్పటికి anticedents Report రాలేదనే కారణంతో నాయొక్క సర్వీసు రెగ్యులరైజ్ చేయడం లేదు. ఇది సరైనదేనా? anticedents రాకుండ రెగ్యులరైజేషన్ చేసే అవకాశం లేదా తెల్పగలరు?**

**– జె. కనకయ్య, కరీంనగర్ జిల్లా**

**జ:** సరైంది కాదు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 742 (విద్య) తేది 10.08.1979 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు Memo No. 4583-G2/69-30 (Edn) Dt. 20.05.1974. ప్రకారం డియస్ఈ ద్వారా ఎంపిక కాబడిన ఉపాధ్యాయుల యొక్క anticedent verification Report 15 రోజుల్లోగా రానట్లయితే ఎలాంటి Adverse Report లేనట్లుగా భావించి సర్వీసు క్రమబద్దీకరణ చేయాలి అని స్పష్టంగా పేర్కొనబడింది. కావున టియస్‌యుటిఎఫ్ జిల్లా బాధ్యుల సహకారంతో DEOని కలిసి ప్రాతినిధ్యం చేయగలరు.

**2. నేను DSC 2006 ద్వారా SGTగా నియామకం అయినాను. నేను 2019లో 120 రోజులు జీతనష్టపు సెలవు పెట్టాను. అయితే ఆకాలానికి అర్ధజీతపు సెలవులు జమకావు అంటున్నారు. సమంజసమేనా? లేదా తెలుపగలరు?**

జ: సమంజసము కాదు. తెలంగాణ రాష్ట్ర సెలవు నిబంధనలు 1933, రూల్ 13 (ఎ) ప్రకారము సర్వీసులో డ్యూటీ మరియు ఈఓఎల్‌తో సహ మంజూరు చేయడిన అన్ని రకాల సెలవుల కాలంలో కూడా అర్ధవేతన సెలవు జమ చేయబడుతుంది.

**3. నా వయస్సు 54 సం॥రాలు . నేను BSc;TTC అర్హతలతో 2006లో LFL HMగా ప్రమోషన్ పొందాను 2018లో 12 సం॥రాల సర్వీసు పూర్తయిన సందర్భంలో 12 సం॥రాల స్కేలు పొందుటకు దరఖాస్తు చేసుకొనగా, నీకు ఆ స్కేలు పొందుటకు అర్హతలు లేవని తిరస్కరించారు. సమంజసమేనా? తెలుపగలరు?**

జ: సమంజసమే. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms NO.38 (F) HRM-IV-Dept. Dt. 15.04.2015 మరియు ఆర్థికశాఖ ఉత్తర్వులు Memo No. 034408/248/PC-2/2011, తేది 02.04.2012ల ప్రకారము 12 సం॥రాల (SPP-IA) స్కేలు పొందడానికి తదుపరి పదోన్నతి అయిన GHM పోస్టుకు అవసరమైన విద్యార్హతలు డిగ్రీ, బి.ఇడి తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఇంకా డిపార్టుమెంట్ పరీక్షలు అయిన GOT, EOT కూడా ఉత్తీర్ణులు కావాలి.

**4. స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లపై DA మరియు HRA వర్తించదని అంటున్నారు. సమంజసమేనా? లేదా తెలుపగలరు?**

**–పారుపల్లి నాగేశ్వర్‌రావు, ఖమ్మం జిల్లా**

జ: సమంజసము కాదు. RPS-2015 ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms No.25(F)/(HRM-IV) Dept., Dated: 18.03.2015 రూల్ (8) ప్రకారము స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్, AAS, పెన్షన్ లాంటి సందర్భాలలో కూడా రెగ్యులర్ ఇంక్రిమెంట్ల మాదిరిగానే పరిగణించాలని పేర్కొనబడినందున స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లకు DA మరియు HRA వర్తింప చేయాలి.

**5. నేను 2012 DSC ద్వారా తేది 29.12.2012న సర్వీసులో చేరినాను. అయితే నేను 2013లో మార్చి12 నుండి ఏప్రిల్ 9 వరకు 28 రోజులు జీతనష్టపు సెలవులపై వెళ్ళినాను. నాకు డిసెంబర్ నెలలో ఇంక్రిమెంట్ ఉన్నందున, ఇంక్రిమెంట్ వాయిదా వేస్తూ జనవరి నెలలో ఇచ్చారు. సమంజసమేనా? లేదా తెలుపగలరు?**

**–కె. చంద్రమౌళి, మునిపల్లి, సంగారెడ్డి జిల్లా**

జ: సమంజసము కాదు. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No. 133(F&Plg) FR-II, Dated: 03.05.1974 మరియు ప్రభుత్వ Memo No. 49643-A/2111-FR-II-74/1, Dated. 06.10.1974 ల ప్రకారము జీత నష్టపు సెలవు 30 రోజులు మించనందున మీ ఇంక్రిమెంట్ వాయిదా వేయకుండా డిసెంబర్ నెలలోనే మంజూరు చేయాలి.

**6. నేను SGTగా పని చేస్తున్నాను. కరోనా ప్రత్యేక పరిస్థితులలో మార్చి నెల నుండి మే నెలవరకు సగం జీతాలు, జూన్ నెల నుండి పూర్తి వేతనాలు చెల్లిస్తున్న సందర్భములో వికలాంగుల ఉద్యోగులకు ఇచ్చే కన్వేయన్స్ అలవెన్స్‌లు చెల్లించడం లేదు. సమంజసమేనా? తెలుపగలరు?**

**–జి. నర్సింగరావు, సంగారెడ్డి జిల్లా**

జ: సమంజసమే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.226 Dated: 05.09.1981 ప్రకారము వికలాంగ ఉద్యోగులకు "కన్వేయన్స్ అలవెన్స్‌ను CL మినహా ఏ రకమైన సెలవులో ఉన్నా లేదా టర్మ్‌హాలిడేస్ మరియు వేసవి సెలవుల కాలంలోను చెల్లించరు. కాబట్టి ప్రస్తుత కరోనా మహమ్మారి నేపథ్యంలో పాఠశాలలు మూసివేసి ఉన్నందున, ఉపాధ్యాయులు విధులకు హాజరు కావడం లేనందున కన్వేయన్స్ అలవెన్స్‌ను వేతనముతో పాటు చెల్లించరు.

# విద్యారంగంపై కరోనా ప్రభావం-ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ఆర్. విక్రమ్‌రెడ్డి
ఖమ్మం

నూతన దశాబ్ది ఆరంభంలోనే ప్రపంచం కరోనా కౌగిట్లో బందీ అయింది. బయటకు రాలేక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక దేశాలు, అన్ని రంగాలు మహమ్మారి ప్రభావంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. మానవ మేధస్సు, ఆధునికత, సాంకేతికతకు అతీతంగా వ్యాధి విజృంభించింది. మనిషి తన ఆలోచనా దృక్పథాన్ని, జీవన విధానాన్ని పున:పరిశీలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివిధ రంగాల్లో ప్రస్తుతం అమలవుతున్న పద్దతుల్ని మార్చుకొని నూతన, ప్రత్యామ్నాయ పద్దతులకై అన్వేషించాల్సిన అవసరం ఏర్పడింది.

కరోనా మహమ్మారి ప్రపంచ విద్యారంగంపై కూడా పెను ప్రభావం చూపుతున్నది. నెలల తరబడి విద్యా సంస్థలు మూసివేయబడ్డాయి. విద్యార్థులు అభ్యసనానికి దూరమయ్యారు. దీనికి ముగింపు కనపడే పరిస్థితి లేకపోవడంతో వివిధ దేశాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాయి. వివిధ రూపాల్లో విద్యార్థులకు పరిమితంగానైనా విద్యనందించేందుకు కృషి చేస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసిన నివేదిక సుమారు 70కి పైగా దేశాలు విద్యారంగంలో చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లను విశ్లేషించింది.

**టర్కీ:** ప్రభుత్వం ఈబిఏ పేరుతో విద్య సంబంధ డిజిటల్ వేదికను ఏర్పాటు చేసి 18 మిలియన్ల మంది విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నది. ఏడు టివి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని మొత్తం 18 చానెళ్ళ ద్వారా కార్యక్రమాలు ప్రసారం చేస్తున్నది. దీంతోపాటు ప్రతివిద్యార్థికి 6-8జిబి ఇంటర్‌నెట్ డేటా ఉచితంగా ఇచ్చేందుకు విద్యాశాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నది. ఈ-లెర్నింగ్(దూర అభ్యసన వేదిక), యుట్యూబ్, రేడియో, టివిల ద్వారా పాఠాలు భోదిస్తున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా విద్యా గ్రూపులు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వారం ముందే షెడ్యూల్ ప్రకటించి రోజుకు రెండు క్లాసుల చొప్పున టివిల ద్వారా ప్రసారం చేస్తున్నారు. పాఠాల్ని పునశ్చరణ కోసం వెబ్‌సైట్‌లో ఉంచుతున్నారు.

మదార్సా ఓఆర్‌జి అనే డిజిటల్ వేదిక ద్వారా వివిధ అరబ్ దేశాల్లోని 50 మిలియన్ల పాఠశాల విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నది.

**ఉరుగ్వే:** ఏడు వేల రకాల అంశాలపై పాఠ్యపుస్తకాలు, ఆడియో, వీడియో కథలతో కూడిన డిజిటల్ లైబ్రరీద్వారా ఆటవిడుపు పఠనం నిర్వహిస్తున్నది. 50 రకాల విద్యాసంబంధ యాప్‌లను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులకు టివిల ద్వారా పాఠాలు ప్రసారం చేస్తున్నారు. వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో ఉంచుతున్నారు. 'ఎడ్యుక్లాన్' అనే టూల్ ద్వారా ఆడియో, వీడియో పాఠాలు ప్రసారం చేస్తున్నారు. 3 టివి చానెళ్ళు, 13 రేడియో స్టేషన్ల ద్వారా గణితం, సైన్సు, ఆంగ్లం భోదిస్తున్నారు.

**సెర్బియా:** విద్యార్థులకు ' మైస్కూల్ ' అనే మొబైల్ యాప్ అందుబాటులోకి తెచ్చారు. వైబర్, జూమ్, యంఎస్ టీమ్స్ యాప్స్ ద్వారా ఉపాధ్యాయులు ఆన్‌లైన్లో విద్యార్థులకు అందుబాటులో ఉంటున్నారు. 19 టివి చానెళ్ళద్వారా విద్యార్థులకు పాఠాలు భోదిస్తున్నారు.

**రువాండా:** ఈ-లెర్నింగ్ వేదికలు, యుట్యూబ్ చానెల్ ద్వారా వీడియో పాఠాలు ప్రసారం చేస్తున్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్ వినియోగించుకునేందుకు వీలుగా టెలికాం కంపెనీలు నెట్ చార్జీలు తగ్గిస్తున్నాయి. స్థానిక ఐటి కంపెనీల సహకారంతో ఆన్‌లైన్ విద్యనందిస్తున్నారు.

**పరాగ్వే:** విద్యార్థుల ఈ-లెర్నింగ్ అవసరాల కల్పన కోసం ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. 12 లక్షల మంది విద్యార్థులు, 60 వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నది.

**పెరు:** ఇంటర్‌నెట్, టివి, రేడియోల ద్వారా పాఠాలు ప్రసారం చేస్తున్నారు. విద్యార్థుల సందేహాలు తీర్చేందుకు వాట్సాప్ వినియోగిస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు భోదించేందుకు ఇంటర్‌నెట్‌తో కూడిన 8 లక్షల ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. విద్యుత్ అందుబాటులో లేని చోట్ల సోలార్ చార్జర్లు కూడా ఇవ్వాలని నిర్ణయించింది. వీటితో పాటు టీచర్ల కోసం 97 వేల ట్యాబ్‌లు ఇవ్వనున్నట్లు , మొత్తం ఏర్పాట్ల కోసం 177 మిలియన్ డాలర్లు ఖర్చు అవుతున్నట్లు అంచనా వేశారు.

**నైజీరియా:** విద్యార్థులకు ప్రత్యామ్నాయ విద్య అందించడానికి ' లెర్న్ఎట్ హోమ్ ' పథకం అమలు చేస్తున్నది. ఆన్‌లైన్ విద్యకోసం ఈ-లెర్నింగ్ పోర్టల్ ప్రారంభించింది. ఉచితంగా వినియోగించుకునేలా మొబైల్ క్లాస్‌రూమ్ యాప్ రూపొందించింది. ప్రైమరీ విద్యార్థులు ఉచితంగా వినియోగించుకునే కోర్సుల కోసం 'స్కూల్ గేట్' సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. నైజీరియాలోని ఓయో రాష్ట్రంలో మన దేశ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ ప్రతి విద్యార్థికి 500 యంబి డేటా ఉచితంగా అందిస్తున్నది.

మెక్సికోలో 1968 నుండే టివిల ద్వారా పాఠ్యభోదన

జరుగుతున్నది. ప్రస్తుతం 6 టివి నెట్‌వర్క్‌ల ద్వారా డిజిటల్ విద్య అందిస్తున్నారు.

**లైబీరియా:** విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ విద్య అందిస్తున్నది. టెలికాం సంస్థ 'ఆరెంజ్ లైబీరియా' డేటా చార్జీలు రద్దు చేసింది. 8-13 సం॥విద్యార్థులు 'వికీడియా' (వికీపీడియా లాగా) ద్వారా సమాచారం సేకరించుకునే వెసులుబాటు కల్పించింది. 'ప్రాజెక్టు గుటెన్‌బర్గ్' పేరుతో 60 వేల పుస్తకాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చింది.

**జోర్డాన్:** విద్యార్థుల కోసం 'జీరో రేటింగ్' బ్రౌజింగ్ వేదికలు ఏర్పాటు చేసింది. టివి బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా విద్యార్థుల అనుకూలత రీత్యా ఒకే పాఠాన్ని ఉదయం, సాయంత్రం ప్రసారం చేస్తున్నారు.

**కొరియా:** దక్షిణ కొరియా ప్రభుత్వం కరోనా ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా విద్యా బడ్జెట్లో 250 మిలియన్ డాలర్లకు సమానమైన 4% అదనపు కేటాయింపులు జరిపింది. ప్రభుత్వ సహకారంతో జీరో రేటింగ్ విద్యావెబ్‌సైట్లు ప్రారంభించారు.

**కెన్యా:** పాఠ్యపుస్తకాల డిజిటల్ కాపీలు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్‌నెట్ సౌకర్యం లేని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 4జి నెట్ వర్క్ అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం 'గూగుల్' మాతృసంస్థ 'ఆల్ఫాబెట్'తో ఒప్పందం కుదుర్చుకుంది. కెన్యా గగన తలంలో 'లూన్ బెలూన్స్' ఎగిరేలా ఏర్పాటు చేసింది. ఒక్కో బెలూన్ 80 కి.మీ. పరిధిలో 4జి సిగ్నల్స్ అందిస్తుంది. విద్యార్థులకు 60 రోజుల పాటు డేటా చార్జీలు రద్దుకై టెలికాం సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది.

**జమైకా:** 'స్కూల్ నాటవుట్' పేరుతో 25 కేబుల్ టివిల ద్వారా పాఠ్యంశాలు ప్రసారం చేస్తున్నది. 'జీరో రేటెడ్' వెబ్‌సైట్లు ప్రారంభించింది. విద్యార్థులకు సబ్సిడీలో డేటా ప్లాన్లు అందిస్తున్నది. తల్లిదండ్రులకు సహకారం, విద్యార్థుల మానసిక సమస్యలపై సలహాల కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది.

**ఫిన్‌లాండ్:** విద్యారంగం నాణ్యతలో అగ్రభాగాన ఉన్న ఫిన్లాండ్ ఆన్‌లైన్ వేదికల ద్వారా పాఠశాల, ఇంటి మధ్య పటిష్ఠ సంబంధాలు ఏర్పాటు చేసింది. తరగతుల నిర్వహణతోపాటు విద్యార్థులకు అభ్యాసన, మూల్యాంకన పత్రాలు, టెస్ట్‌స్కోర్, గ్రేడ్లు, నోట్స్ కూడా పంపుతున్నది.

**ఎల్‌సాల్వడార్:** ప్రభుత్వం ఆన్‌లైన్ తరగతుల నిర్వహణతోపాటు విద్యార్థుల సందేహాలు తీర్చేందుకు విషయ నిపుణులచే 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసింది. విద్యార్థులకు ఆన్‌లైన్ విద్యనందించడం కోసం టెలికాం కంపెనీలు ఫ్రీ-హాట్‌స్పాట్‌లు ఏర్పాటు చేస్తున్నాయి.

**క్రొయేషియా:** టివిలు, ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు ఫ్రీ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించడం కోసం టెలికాం కంపెనీలు 'సిమ్ కార్డులు' అందిస్తున్నాయి.

**కోస్టారికా:** విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా వర్చువల్ కాంటెంట్ అందిస్తున్నారు. ఇంటర్‌నెట్ సౌకర్యం లేని వారికి వీడియో పాఠ్యాంశాలు 'హార్డ్‌డిస్క్'ల ద్వారా అందించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఆన్‌లైన్ వాడకం పెరిగిన దృష్ట్యా విద్యార్థులకు 'సైబర్ సెక్యూరిటీ' పై అవగాహన కల్పిస్తున్నది.

**చైనా:** ఆన్‌లైన్ విద్యను అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు టెలికాం కంపెనీలను ప్రోత్సహిస్తున్నది. ఆన్‌లైన్ తాకిడి పెరిగినందున బ్యాండ్ విడ్త్ పెంచే చర్యలు చేపట్టారు. విద్యార్థులకు ఫ్రీ ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులో ఉంచింది. 'ఆన్‌లైన్ సెక్యూరిటీ'కి ప్రాధాన్యత ఇస్తున్నది.

బల్గేరియా ప్రభుత్వం టివి చానెళ్ళ ద్వారా ప్రతిరోజూ 6 గంటలు దూర విద్యనందిస్తున్నది. 89% విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 'హెల్త్ డెస్క్' ఏర్పాటు చేసింది.

**అర్జెంటీనా:** ప్రభుత్వం ఆన్‌లైన్ విద్యనందిస్తున్నది. అది అందుబాటులో లేని వారి కోసం వివిధ అభ్యసన అంశాలతో కూడిన 9 రకాల నోట్‌బుక్స్ అభివృద్ధి చేసి విద్యార్థుల ఇంటికి అందించే ఏర్పాటు చేసింది. డిజిటల్ అంతరాలు తగ్గించేందుకు డిజిటల్ నోట్‌బుక్స్, టాబ్‌లు అందించే ప్రణాళిక రూపొందిస్తున్నది.

వివిధ దేశాల్లో కరోనా ప్రభావం వల్ల విద్యార్థులు నష్టపోకుండా చేస్తున్న ఏర్పాట్లలో కొన్ని ఆసక్తిదాయక అంశాలు గమనించవచ్చు.

- మెజారిటీ దేశాలు తరగతి గదికి తాత్కాలిక ప్రత్యామ్నాయంగా డిజిటల్, ఆన్‌లైన్ మాధ్యమాలను అందుబాటులోకి తెస్తున్నాయి.
- కొన్ని దేశాలు బడ్జెట్‌లో విద్యారంగానికి అదనపు కేటాయింపులు జరిపాయి.
- డిజిటల్ సౌకర్యాల అందుబాటులో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ, ఉచిత డేటా లేదా సబ్సిడీ డేటా అందిస్తున్నాయి.
- విద్యార్థుల కోసం జీరో రేటింగ్ వెబ్‌సైట్లు రూపొందిస్తున్నాయి.
- ఆన్‌లైన్ బ్యాండ్ విడ్త్, 4 జి సిగ్నల్ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.
- టివి. రేడియో నెట్ వర్క్‌లతో ఒప్పందాలు.
- ఆన్‌లైన్ సెక్యూరిటీ, విద్యార్థుల మానసిక సమస్యల పరిష్కారం పై దృష్టి సారిస్తున్నాయి.
- విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం హెల్త్‌డెస్క్‌లు, కాల్‌సెంటర్ల ఏర్పాటు.
- కరోనా పేరుతో మైక్రోసాఫ్ట్, గూగుల్ లాంటి ఐటి,టెలికాం

సంస్థలు విద్యవ్యాపారంలోకి ప్రవేశించడం గమనించదగిన పరిణామం.

– విద్యార్థుల స్థానిక అవసరాలకనుగుణంగా డిజిటల్ కంటెంట్ రూపకల్పన పెరిగింది.

– ఆన్‌లైన్, డిజిటల్ విద్య అందుబాటు నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా 'డిజిటల్ పేదలు' అనే వర్గం ఏర్పడుతున్నది. దేశాల మధ్య, దేశాల్లోని ప్రజల మధ్య డిజిటల్ అంతరాలు ఏర్పడుతున్నాయి.

ఇదే సమయంలో భారతదేశంలోకానీ, తెలంగాణ రాష్ట్రంలో కానీ విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వాలు చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఆశాజనకంగా లేవు. డిజిటల్/ఆన్‌లైన్ విద్య అమలు సంతృప్తికర స్థాయిలో లేదు. సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్న డిజిటల్ విద్య పెద్దగా కార్యరూపం దాల్చలేదు. సంక్షోభం ముదిరిన తర్వాత ప్రభుత్వాలు హడావుడి చేస్తున్నాయి. దీని వల్ల విద్యార్థుల్లో అభ్యసన అంతరాలు ఏర్పడి నాణ్యత తగ్గే అవకాశాలున్నాయి. అందుకే వివిధ దేశాల ఏర్పాట్లు, అనుభవాల ఆధారంగా దేశవ్యాప్తంగా, తెలంగాణలో విద్యార్థులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిన భాద్యత విద్యారంగ శ్రేయోభిలాషులపైన ఉన్నది.

**(సోర్స్: blogs.worldbank.org)**

## హైద్రాబాద్ జిల్లా నాయకులు విద్యాసాగర్ మరణం

హైద్రాబాద్ జిల్లా టియస్‌యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి టి.విద్యాసాగర్ (76) జూన్ 15న గుండెపోటుతో మరణించారు. సికింద్రాబాద్‌లోని సెయింట్‌థామస్ బాలుర ఉన్నత (యస్‌పిజి) పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని



చేసిన విద్యాసాగర్ సికింద్రాబాద్ జోన్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాధ్యతల్లో, జిల్లా కార్యదర్శిగా సంఘానికి సేవలందించారు. సంఘం నిర్మాణంలో కీలకభాగస్వామిగా ఉన్నారు. ఎయిడెడ్ రంగ సమస్యల పరిష్కారంలో జిల్లాలో మంచి కృషిచేశారు. రాష్ట్ర స్థాయి పోరాటాల సమయంలో రాష్ట్ర కేంద్రంలో అవసరమైన బాధ్యతల్ని నిర్వర్తించేవారు. విద్యాసాగర్‌కు భార్య విజయమ్మ, కుమారుడు ఉన్నారు. యుటిఎఫ్ పూర్వరాష్ట్ర సహాధ్యక్షులు యన్. రమణయ్యశాస్త్రి, విద్యాసాగర్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని ప్రకటించారు. సంఘంపట్ల అత్యంత విశ్వాసంతో పనిచేసిన విద్యాసాగర్ మరణం పట్ల రాష్ట్ర, జిల్లా కమిటీలు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించాయి.

## జోలాలీ పాడాలీ

-ఉ.సా

జోలాలీ పాడాలీ... జోలాలీ పాడాలీ
ఈ జోల పాటతో పాపాయి- ఆపాలి నీ గోల పాపాయి
ఆఅ... ఆపాలి నీ గోల పాపాయి. ॥ జోలాలి॥

1. పొలం నుంచి రమ్మని- పాలిచ్చి పొమ్మని
అమ్మనీ రమ్మనీ- కాకితో... కబురంపాను
నే కాకితో... కబురంపాను
ఆ కాకి చేరలేదో - మరి కబురు చెప్పలేదో
కామాందు పంప లేదో- మన అమ్మరానెలేదు.
నువు ఆగలేక గుక్క పెడితే ఏం చెయ్యాలి.
నేనేం చెయ్యాలి... ॥జోలాలి॥

2. అమ్మారాలేదనీ-ఆకలాగలేదనీ
బొమ్మ తెచ్చి ఇవ్వన- నిను బొమ్మతో... ఆడించనా
నిను బొమ్మతో... ఆడించనా
మరి బొమ్మతేనెలేదు-చిన గిలక్కాయ లేదు.
మన అయ్య పేదవాడే- మరి బొమ్మేం కొంటాడే
మరి బొమ్మలేక అమ్మలేక- ఏం చెయ్యాలి...
నేనేం చెయ్యాలి.... ॥ జోలాలి॥

3. బూచోడొస్తాడని- నిను ఎత్తుక పోతాడని
బుజ్జిని నేనూ.. బెదిరించాను.
మా బుజ్జిని నేనూ... బెదిరించాను.
బూచోడు రానెలేదు... మా బుజ్జి బెదరలేదు
మరి అదర లేదు- బెదరలేదు ఏం చెయ్యాలి.
నేనేం చెయ్యాలి... ॥ జోలాలీ॥

4. ఎంత ఆడించినా- ఏ జోల పాడినా
ఏడు పాపలేదని- బుజ్జిని నేనూ బాదేశాను
మా బుజ్జిని నేనూ... బాదేశాను.
ఇక ఏడుపెక్కువయ్యే- అది ఎక్కి ఎక్కి ఏడ్చే
మా చెల్లి ముఖం చూసి- నా కళ్ల నీళ్లు తిరిగే
మా అమ్మ రాకపాయె-నాకేమొ తోచదాయె
ఏమి చేయలేని నేను ఏం చెయ్యాలి... నేనేం చెయ్యాలి.

నడి ఎండలోన అమ్మ- నాట్లేయు చుండెనమ్మా
నాట్లేసినాక అమ్మ- పరిగెత్తి వచ్చునమ్మా
ఏడ్చి ఏడ్చి చెల్లి- నన్ను ఏడిపించకమ్మా...
అమ్మ వచ్చులే- పాలు ఇచ్చులే
అమ్మ వచ్చులే- నీకు పాలు ఇచ్చులే
అమ్మ వచ్చులే- నన్ను బడికి పంపులే.

( ఉప్పుమావులూరి సాంబశివరావు స్మృతిలో...)

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా సిబిఎస్ఈ సిలబస్ తగ్గింపు

కరోనా సాకుతో 9 నుండి 12 వ తరగతుల సిబిఎస్ఈ విద్యార్థులకు ముప్పై శాతం సిలబస్ తగ్గిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ నిర్దేశిత లక్ష్యాలకు విరుద్ధంగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) అభిప్రాయపడుతున్నది. తొలగించిన పాఠ్యాంశాలను పరిశీలిస్తే ఎవరికైనా ఇదే అభిప్రాయం కలుగుతుంది. ఉదాహరణకు 9, 10 తరగతుల సాంఘీక శాస్త్రంలో జనాభా,ప్రజాస్వామిక హక్కులు, రాజ్యాంగ స్వరూపం, ప్రజాస్వామ్యం - భిన్నత్వం, ప్రజాస్వామ్యానికి ఎదురౌతున్న సవాళ్ళు, కులం, మతం, లింగ వివక్ష, ప్రముఖ పోరాటాలు, ఉద్యమాలు, ఆహార భద్రత తదితర ముఖ్యమైన అంశాలను తొలగించారు. అదేవిధంగా పదకొండు, పన్నెండు తరగతుల సాంఘిక శాస్త్రం లో

జాతీయత, లౌకిక తత్వం, సమాఖ్య వ్యవస్థ, స్థానిక ప్రభుత్వాలు, పౌరసత్వం, వాతావరణం, సహజ వనరులు, వర్తమాన ప్రపంచంలో దేశ భద్రత, పొరుగు దేశాలతో సంబంధాలు, పంచవర్ష ప్రణాళికలు, ప్రణాళికా సంఘం, సాంఘీక, నూతన సామాజిక ఉద్యమాలు, మానవ హక్కుల చరిత్ర తదితర అతిముఖ్యమైన పాఠ్యాంశాలను తొలగించారు. ఇది విద్యార్థులపై సిలబస్ భారం తగ్గించటానికి కాకుండా ప్రజాస్వామ్యం పట్ల, రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన లేకుండా నియంతృత్వ వ్యవస్థలోకి తీసుకు పోయేందుకు మానసికంగా సిద్ధం చేయటానికా అన్నట్లు ఉన్నది. ఇంకా విద్యాసంవత్సరమే ప్రారంభించలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారో స్పష్టత లేదు. ముందుగానే సిలబస్ తగ్గించటం ఎందుకు? విద్యా సంవత్సరం ప్రారంభించిన తర్వాత పనిదినాలు ఎన్నున్నాయో పరిశీలించి అందుకనుగుణంగా సిలబస్ ను కుదించుకోవచ్చు. కానీ హడావుడి సిలబస్ కుదింపు విద్యార్థుల పై భారాన్ని తగ్గించటానికి కాకుండా కేవలం భారత రాజ్యాంగ విలువల పట్ల విద్యార్థుల్లో అవగాహన లేకుండా చేయటానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఈ చర్యలు విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

### విద్యారంగంలో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలి- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కరోనా విస్తృతి నేపద్యంలో రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న గందరగోళాన్ని నివారించేందుకు విద్యాశాఖ నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆఫీసు బేరర్ల వర్చువల్ సమావేశం శనివారం నాడు రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్సీ ఎ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభించలేదని, ఆన్లైన్ క్లాసులకు అనుమతించలేదని విద్యాశాఖ హైకోర్టుకు తెలిపింది కాని కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూళ్లు చేసుకుంటున్నాయి. కొన్ని సొసైటీల గురుకుల విద్యా సంస్థలు కూడా ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ పిల్లలందరూ వినేటట్లు చూడాలని అధికారులు ఉపాధ్యాయులను వత్తిడి చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్లు లేకపోతే బంధువులు లేదా పక్కింట్లో ఫోన్ ద్వారా క్లాసు వినాలని లేకుంటే హాజరు వేయమని, తరగతి ఫెయిల్ చేస్తామని కూడా విద్యార్థులను బెదిరిస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ సొసైటీ గ్రామీణ అభ్యసనా కేంద్రాలు(విఎల్ సిలు) ఏర్పాటు చేసి ఒక్కో గ్రామంలో 5 నుండి 10 మంది విద్యార్థులను ఒక దగ్గర చేర్చి పైతరగతుల విద్యార్థుల చేత తరగతులు బోధింపజేస్తున్నారు. ఒక్కొక్క టీచర్ కు ఐదు కేంద్రాల పర్యవేక్షణా బాధ్యత అప్పగించారు. మోడల్ స్కూల్స్ యు ట్యూబ్ చానల్ ఏర్పాటు చేసి పాఠ్యబోధనకు ప్రయత్నిస్తున్నారు. కాగా విద్యాశాఖ అజమాయిషీ లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పరిస్థితే అగమ్యగోచరంగా ఉన్నది. ఇప్పుడున్న భయానక పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో అభ్యసన అంతరాలు పెరగకుండా ఇతర విద్యార్థులతో సమానంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ పైనే ఉన్నది. ఇటీవల జరిగిన విద్యాశాఖ సమీక్షలో రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా విద్యా సంవత్సరం వృధా కాకుండా చూడాలని ఆదేశించినందున అందుకు తగిన ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. మధ్యాహ్న భోజనం కోసం పాఠశాలల్లో నిల్వ ఉంచిన బియ్యం పాఠశాలలు తెరిచేనాటికి పాడైపోయే అవకాశం ఉన్నందున వాటిని విద్యార్థులకు పంపిణీ చేయించాలని, మధ్యాహ్న భోజనం వర్కర్లకు గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని టిఎస్ యుటిఎఫ్ కోరుతున్నది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, ఉపాధ్యక్షులు సిహెచ్. దుర్గాభవాని, కె. సోమశేఖర్, కోశాధికారి యన్.కిష్టయ్య, పత్రిక సంపాదకులు పి.మాణిక్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యా సంవత్సరం వృధా కానివ్వొద్దు - ఆఫ్‌లైన్ విద్యకే తల్లిదండ్రుల మొగ్గు

పాఠశాలల పునః ప్రారంభం, పాఠశాలల్లో విద్యాబోధన ఏవిధంగా ఉండాలనే అంశాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను జులై 20 లోగా తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఈనెల 17న అన్ని రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులను కోరిన నేపధ్యంలో, గత నెలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) సర్వే నిర్వహించి సేకరించిన తల్లిదండ్రుల, విద్యార్థుల అభిప్రాయాలను, క్షేత్రస్థాయిలో పరిస్థితులను, టిఎస్ యుటిఎఫ్ సూచనలతో సహా కేంద్ర ప్రభుత్వ అండర్ సెక్రటరీ రాజేష్ సంప్లే కి సోమవారం నాడు ఇ మెయిల్ ద్వారా పంపించినట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి తెలిపారు. విద్యా సంవత్సరం నిర్వహణ, పాఠశాలల పునః ప్రారంభం, ఆన్లైన్ విద్యా బోధనకు గల అవకాశాలు, అవరోధాలు తదితర 20 అంశాలపై జూన్ 22 నుండి 27 వరకు టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయులు 1729 మంది 33 జిల్లాల్లోని 489 మండలాల్లో 1868 గ్రామాలు/ మునిసిపల్ వార్డుల్లో సర్వే నిర్వహిచి సేకరించిన సమాచారంతో రూపొందించిన సమగ్రమైన నివేదికను జులై 3వ తేదీన విడుదల చేసిన విషయం విదితమే. ఆ నివేదికను ఆనాడే రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యామంత్రి, విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కి అందజేశారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అదే విషయాలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినందున టిఎస్ యుటిఎఫ్ సేకరించిన సమాచారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉపయోపడనున్నదని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు.

పాఠశాల విద్య నూతన కమీషనర్ శ్రీదేవసేన గారిని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి. ఈ సందర్భంగా ఇటీవల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే నివేదికను అందజేసి, కోవిడ్ ఉధృతి నేపధ్యంలో విద్యారంగం పరిస్థితి పై చర్చించారు. తదుపరి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ల అధికారాలపై త్వరగా ఉత్తర్వులు ఇవ్వాలని మెమోరాండమ్ సమర్పించారు.

**ఖమ్మం:**

ప్రపంచ మహమ్మారి కోవిడ్-19 కారణంగా కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం విద్యాసంస్థల ప్రారంభంపై ఆంక్షలు కొనసాగుతున్నాయి. మన రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభంకాలేదు. ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు ఆన్‌లైన్ క్లాసుల పేరుతో హడావుడి చేస్తూ ఫీజులు వసూలు చేసుకుంటుండగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉన్నది. ఈ నేపథ్యంలో విద్యా సంవత్సరం నిర్వహణ, పాఠశాలల ప్రారంభం, ఆన్‌లైన్ క్లాసుల బోధనకు గల అవకాశాలు తదితర అంశాలపై తల్లిదండ్రులు, విద్యార్థుల అభిప్రాయాలపై జరిగిన సర్వేలో జిల్లాలో ఉపాధ్యాయులు 142 మంది గ్రామాల్లో జూన్ 22 నుండి 27 వరకు పర్యటించి స్వచ్ఛందంగా సర్వే నిర్వహించారు. 21 మండలాల్లోని 144 గ్రామాలు, నగరాలు, పట్టణాల్లోని వార్డులలో సర్వే నిర్వహించి 2345 మంది తల్లిదండ్రులు, 4860 మంది విద్యార్థుల అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు 1642 మందితో పాటు ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు 703 మంది అభిప్రాయాలను కూడా సర్వేలో సేకరించి నమోదు చేశారు. సర్వే సందర్భంగా 91% తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెంటనే పాఠశాలలను పున:ప్రారంభించాలని అభిప్రాయపడ్డారు. సర్వే సందర్భంగా తల్లిదండ్రులతో ముఖాముఖి చర్చల ద్వారా వెల్లడైన అభిప్రాయాలను కోడికరించి జిల్లా కమిటీ పక్షాన నివేదికను జిల్లా విద్యాశాఖాధికారి పి.మదన్ మోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా. దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి.నాగమల్లేశ్వరరావు, నెల్లూరి వీరబాబులు విడుదల చేశారు. జిల్లా నాయకులు షేక్ మహబూబ్ అలీ, బుర్రి వెంకన్న, పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు,షేక్ రంజాన్, ఉద్దండు షరీఫ్, సురేష్, రవికుమార్, రమేష్, రామకృష్ణ,నవీన్ కుమార్,విద్యాసాగర్, గురవయ్య , శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారులకు నివేదిక కాపీని మరియు టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సూచనలతో కూడిన మెమోరాండమ్ ను సమర్పించనైనది.

**సిద్ధిపేట:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఫ్) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల పునఃప్రారంభం, ఆన్లైన్ తరగతుల నిర్వహణ మరియు తదితర అంశాలపై నిర్వహించిన సర్వే రిపోర్టును రాష్ట్ర ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ తన్నీరు హరీష్‌రావు గారికి అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ పాఠశాల పునఃప్రారంభం పై సాధ్యాసాధ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.యాదగిరి జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, జిల్లా

కార్యదర్శి పి.నగేష్, కార్యవర్గ సభ్యులు ఆర్.రవీందర్,ఎన్. నిరంజన్, రాకేష్ ,రాములు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట:**

కోవిడ్-19 నేపథ్యంలో పాఠశాల ప్రారంభంపై గ్రామీణ ప్రాంతాలలోని తల్లిదండ్రులతో నిర్వహించిన సర్వే నివేదికను సూర్యాపేట జిల్లా కలెక్టర్ వినయ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సి.హెచ్. రాములు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లాలో 116 మంది ఉపాధ్యాయులు, 142 గ్రామాలలో 2081 కుటుంబాలను కలిసి సర్వే నిర్వహించామన్నారు.జిల్లాలో 96.1% మంది కుటుంబాలు ఆఫ్‌లైన్ ద్వారా, 3.99% కుటుంబాలు ఆన్‌లైన్ ద్వారా తరగతులు నిర్వహించాలని, ఆన్‌లైన్ చదువులు గ్రామీణ ప్రాంతాలలో కుదరదని అన్నారు. భౌతిక దూరం పాటిస్తూ, శానిటేషన్, మాస్కులు పంపిణీ చేసి తరగతులు నిర్వహించాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు ఆర్. ధనమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సయ్యద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యన్. సోమయ్య, కోశాధికారి. జి. వెంకటయ్య జిల్లా కార్యదర్శులు సిహెచ్. వీరారెడ్డి, పి. శ్రీనివాసరెడ్డి, బండి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జగిత్యాల:**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్లైన్ విద్య, అవకాశాలు, అంశాలపై జిల్లా వ్యాప్తంగా 40 మంది ఉపాధ్యాయ వలంటీర్ లు 45 గ్రామాల్లో 369 కుటుంబాలను తల్లిదండ్రులు ను కలిసి వారి అభిప్రాయాలను సేకరించడం జరిగింది. ఈ సర్వే ఫలితాలు ను జిల్లా విద్యాధికారి సుంకిసాల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. మొత్తం13 మండలాల్లో జరిపిన సర్వే లో అధిక శాతం మంది తల్లిదండ్రులు ఆన్లైన్ విద్యపై సరియైన అవగాహన లేకపోవడం గమనించడం జరిగింది అలాగే బడులు ప్రారంభించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరడం జరిగింది. పాఠశాలల పునఃప్రారంభం పై 95.93%మంది ఆఫ్ లైన్ విద్యను కావాలని కోరడం జరిగింది..జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌పై ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా సర్వే నిర్వహించడం అభినందనీయం అని కొనియాడరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి అగమయ్యా, కోశాధికారి అంబటి భూమేశ్వర్, నాయకులు అడువల రవి,వినోద్ మరియు దాసరి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి:**

జిల్లాలో నిర్వహించిన విద్యావిషయక సర్వే రిపోర్టును జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం జిల్లా కలెక్టర్ వి .హనుమంత రావు గారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 2551 కుటుంబాలకు సర్వే నిర్వహించామని, 173 గ్రామాలలో ఈ సర్వే జరిగిందని, ఈ సందర్భంగా 91 శాతం తల్లిదండ్రులు పాఠశాలలు ప్రారంభించాలని, 60 శాతం మంది తల్లిదండ్రులు ఆన్లైన్ విధానం సరైంది కాదని అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు. ఈ నివేదిక ప్రతులు ప్రభుత్వ కార్యదర్శి కూడా అందజేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా పాఠశాలలు ప్రారంభించి, పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయలోకం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. జ్ఞాన మంజరి, జిల్లా కార్యదర్శి బి .అరుణశ్రీ, నాయకులు జగన్ మోహన్, సింహాచలం, విజయానంద్, దేవేందర్, సురేష్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ వయస్సును పెంచాలి
## రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య

**రంగారెడ్డి:**

ప్రజల కనీస ఆయుర్ధాయం 68ఏండ్లకు పెరిగినందున ప్ర భుత్వ ఉద్యోగుల ఉద్యగ విరమణ వయస్సును పెంచాలని రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. కడ్తాల్‌లో జులై 30న జరిగిన ఆమనగల్, కడ్తాల్ మండలాల విద్యాధికారి రామేశ్వర్‌రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతూ లోపభూయిష్టంగా ఉన్న జాతీయ విద్యావిధానాన్ని తగిన సవర ణలు చేసి అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే తదితర సంస్థలను ప్రయివేటుపరం చేయడం విరమించుకోవాలని కేంద్రప్రభుత్వానికి సూచించారు. సత్వరమే ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను చేపట్టి వెంటనే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని తద్వారా 25 లక్షలకు పైగా ఉన్న విద్యాధికులైన నిరుద్యోగ యువతకు లబ్ది చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 21 డీఈఓ, 63 డిప్యూటీ డీఈఓ, 120కి పైగా మండల విద్యాధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమావేశంలో ఆమనగల్ కడ్తాల్ మండలాల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన తలకొండపల్లి ఎంఈఓ సర్దార్‌నాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాములయ్య, జిల్లా కార్యదర్శి భగవంత్‌రాజ్, ప్రధానోపాధ్యాయులు శంకర్, కిషన్, శ్రీధర్, ఆమనగల్ కడ్తాల్ తలకొండపల్లి మండల బాధ్యులు పి.వెంకటాచారి, ఆంజనేయులు, కె.లక్ష్మణ్‌నాయక్, ఎ.మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలంటు నిరసన ప్రదర్శనలు

***కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, రైల్వే ప్రైవేటీకరణ విధానాలపట్ల దేశవ్యాప్తంగా ఆ నిరసన వ్యక్తమైతున్నది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, ఇన్సూరెన్స్, బిఎస్ఎన్ఎల్ ,పోస్టల్ ,రైల్వేస్ లాంటి అన్నింటిని ప్రైవేటు పెట్టుబడిదారులకు అమ్మడం కోసం ప్రయత్నం చేస్తోంది. దేశంలో ప్రజలందరూ కరోనతో కకావికలమైతుంటే దానిని కట్టడి చేయాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వం రైల్వేలను ప్రైవేట్ పెట్టుబడిదారులకు అమ్మడాన్ని ముఖ్యమైన పనిగా భావించడం అత్యంత శోచనీయం వర్క్ షాప్ లను, రైళ్లను, రైల్వే రూట్ లను ప్రైవేటీకరించడం చాలా దుర్మార్గమైన చర్య. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైల్వే రంగంలో 100 శాతం ఎఫ్డీఐలను ఉ పసంహరించుకోవాలంటూ దేశవ్యాప్తంగా కార్మిక, ఉద్యోగ వర్గాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.***

**మంచిర్యాల:**

మంచిర్యాల కేంద్రంలో రైల్వే స్టేషన్ ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.ప్రకాష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాజ వేణు, బియస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు తదితరులు మాట్లాడుతూ రైల్వే రూట్ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉ పసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి. ప్రకాష్, సింగరేణి కార్మిక బిడ్డల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొంకూరి గోవర్ధన్ , రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయిరాల రాములు, సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మిడివెల్లి శంకర్ , నాయకులు దిలీప్, జైపాల్, శ్రీనివాస రావు, గంగాధర చారి, టాఫిక్ అహ్మద్, సలీం తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ:**

రైల్వే రూట్ల ప్రైవేటీకరణకు వ్యతిరేకముగా ఈ రోజు నల్లగొండ జిల్లా లో నల్లగొండ, ,చిట్యాలలోజరిగిన నిరసన ప్రదర్శనలలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు,కోశాధికారి వెంకటేశం ,జిల్లా కార్యదర్శులు రామలింగయ్య,శేఖర్ రెడ్డి ,నర్సింహ, ఎన్.వెంకన్న కే మల్లేశం మండలాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖమ్మం:**

కార్మిక, ప్రజాసంఘాల పిలుపు మేరకు రైల్వే రూట్ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జులై 17న ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమాన్నుద్దేశించి రాష్ట్ర కార్యదర్శి బి. నర్సింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరి వీరబాబు మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తుంటే సందట్లో సడేమియా లాగా కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగాన్ని కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టే తన స్వంత ఎజెండాను అమలు చేయటానికి పూనుకున్నదని, ఈక్రమంలోనే ఎంతో చరిత్ర కలిగిన భారతీయ రైల్వేలో లాభదాయకమైన రూట్లను ప్రైవేటీకరించాలని నిర్ణయించిందని, సేవా రంగంలో ఉన్న రైల్వే వ్యవస్థ ప్రైవేటు వ్యాపారంగా మార్చి ప్రయాణీకులపై అధిక భారాలను మోపుతున్నదని నిరసన తెలియ జేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బుర్రి. వెంకన్న, పారుపల్లి నాగేశ్వరరావు, షేక్ రంజాన్, వివిధ మండలాల బాధ్యులు కంభంపాటి రమేష్, కిలారు కుటుంబరావు తదితరులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ నిరసనలో పాల్గొన్నారు.

**కొమురంభీం ఆసిఫాబాద్:**

ప్రభుత్వం రైల్వే ప్రైవేటీకరణ యోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో శుక్రవారం కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమములో రాష్ట్రప్రతినిధి శాంతికుమారి, సీపీఎం జిల్లా కార్యదర్శి రాజన్న, సీఐటీయూ, యూటీఎఫ్, ఎస్ఎఫ్, టీఏజీ ఎస్, పట్నం సంఘాల నాయకులు ఆనంద్ కుమార్, సాయికృష్ణ, రాజు, శ్రీనివాస్, ఓదేలు, రమేష్, తదితరులు పాల్గొన్నారు

**మహబూబ్‌నగర్:**

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వే ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిపిన నిరసన ప్రదర్శనకు మహబూబ్ నగర్ మరియు జడ్చర్ల రైల్వే స్టేషన్‌లలో టియస్‌యుటిఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర గలిగిన రైల్వే వ్యవస్థను ప్రవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వ ఆస్తులను బడా పెట్టుబడిదారులకు అమ్ముకోవడం సిగ్గుచేటని అన్నారు...కరోనా కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ఉపయోగం ప్రజలు గుర్తిస్తున్నారని ఏ రంగంలోనైనా ప్రైవేటీకరణ అడ్డుకునే విధంగా ప్రజలు చైతన్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్,జిల్లా ఉ పాధ్యక్షులు ఎన్.వెంకటేష్,జిల్లా కార్యదర్శి మన్యం,ఆడిట్ కమిటీ కన్వీనర్ సీత్యానాయక్, పత్రిక కన్వీనర్ హేమంత్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు జయంతి,తెలంగాణ అల్ పెన్సినర్స్ అండ్ రిటైర్డ్ పెర్సన్సర్ల సంఘం జిల్లా కన్వీనర్ కె.రామదాసు,మృత్యుమ్

జయరాజులు పాల్గొన్నారు. జడ్చర్ల రైల్వే స్టేషన్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఆర్.నర్సిములు,జిల్లా కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ, వెంకటయ్య వివిధ ప్రజా సంఘాలు సిఐటియు, యస్ఎఫ్ఐ, ఎల్ఐసి, వ్యవసాయ కార్మిక సంఘం,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు..

**సంగారెడ్డి:**

జూలై 17న కేంద్ర ప్రభుత్వ రైల్వే రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి యం.శ్యామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా దేశవ్యాప్తంగా ఈ రోజు నిరసన నిర్వహించడం జరిగిందని, ప్రజా రవాణా విధానాన్ని ప్రైవేటు పరం చేయడం ప్రజాధనాన్ని ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టడమేమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జహీరాబాద్ ప్రాంత నాయకులు, సిఐటియు, ఎస్ఎఫ్ఐ మిగతా ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**'సామాజిక స్పృహ' లక్ష్యం ఆచరణ అభినందనీయం**

**సూర్యాపేట:**

కరోనా వైరస్ కారణంగా నాలుగు నెలలుగా జీతాలు అందని ప్రైవేట్ ఉపాధ్యాయులకు సూర్యాపేట డివిజన్ కమిటీ జిల్లా కేంద్రంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు మాట్లాడుతూ,కరోనా వైరస్ ఉధృతి కారణంగా ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులకు జీతాలు లేని పరిస్థితి ఉంది.కావున సామాజిక స్పృహ కలిగిన సంఘంగా ప్రైవేట్ ఉపాధ్యాయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. కె.సయ్యద్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యుడు జె.యాకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సోమయ్య, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సి. హెచ్. వీరారెడ్డి,ఎం.వెంకన్న,బండ్ల.రమేష్, మొదలగు వారు పాల్గొన్నారు.

**జగిత్యాల:**

జిల్లా లోని కోరుట్ల మండలం జోగన్ పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గత కొద్దిరోజులుగా కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు ఈ మధ్య కాలంలో రెండు కిడ్నీ లు చెడిపోవడం తో కిడ్నీ మార్పిడికి10 లక్షలు అవసరము అవడంతో సామాజిక స్పృహ కలిగిన జిల్లా నాయకత్వం వివిధ మండలాల నాయకుల సహకారం తో 12500 రూపాయలు పోగు చేసి జిల్లా విద్యాధికారి శ్రీ వెంకటేశ్వర్లు గారిచే సంబంధిత ఉపాధ్యాయుని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అగమయ్య నాయకులు తోట రాజేష్,వినోద్,మరియు పి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

**నల్గొండ:**

కరోనా నేపథ్యంలో విద్యాసంస్థలు మూతపడ్డాయి. ప్రైవేట్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వేతనాలు లేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నందున వారికి టీఎస్ యుటిఎఫ్ పెద్దవూర, అనుముల, తిరుమలగిరి సాగర్ మండలాల శాఖల ఆధ్వర్యంలో కిరాణా సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి గారు జిల్లా కోశాధికారి వెంకటేశం గారు అనుముల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గారు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు వివిధ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రంగారెడ్డి:**

విధి నిర్వహణే పరమావధిగా ఉత్తమ సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయురాలు శైలకుమారి సేవలు మరువలేనివని రంగారెడ్డి జిల్లా మాడ్గుల్ మండల కేంద్ర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలిగా పనిచేసి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా శుక్రవారం శైలకుమారికి ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఈ.గాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాములయ్యలు మాట్లాడుతూ అభ్యుదయ భావాలు ఉన్న ఆదర్శ కుటుంబం నుంచి వచ్చి వేలాది మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని, ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న శైలకుమారి మాట్లాడుతూ తన వృత్తి ధర్మంగా విద్యార్థుల క్షేమం కోసం పూర్తి అంకితభావంతో పని చేశానని, తాను పాఠాలు బోధించిన విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆశించానని, తనపై ఉన్న అభిమానంతో వీడుకోలు చెప్పడానికి వచ్చిన ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులందరికీ మరియు యుటిఎఫ్ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా కార్యదర్శి నాగేంద్రం, జెవివి జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాములయ్య, మాడుగుల మండల్ యూనిట్ ప్రెసిడెంట్ నరసింహ, సిహెచ్. మధుసూదనాచారి, విష్ణుమూర్తి, ఈ. పరమేశ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి:**

జూలై 30న సంగారెడ్డి జిల్లా టీఎస్ యుటిఎఫ్ కోర్ కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించడం

జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టీ. లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని కరోనా సమయంలో హడావుడిగా క్యాబినెట్ ఆమోదించడం అనుమానాలకు తావిస్తోందని, టీఎస్ యుటిఎఫ్ గా ముసాయిదా బిల్లులోని అంశాలను కొన్నింటిని మార్పు చేయాలని కోరినా, దాదాపుగా రెండు లక్షల పైచిలుకు మార్పు అభ్యర్థనలు వచ్చినా ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా ఉన్నది ఉన్నట్టుగా ఆమోదింప చేసుకోవడం సరైందికాదని, మాతృభాష తప్పనిసరిగా చేయడం మంచిదే అయినా అన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు, మిగతా అన్ని మేనేజ్మెంట్ లోని విద్యాసంస్థలకు వర్తింపజేస్తే ప్రయోజనకారిగా ఉంటుందని, లేదంటే ప్రభుత్వ పాఠశాలల నుంచి పిల్లల్ని ఖాళీ చేయడానికి ఉపయోగపడుతుంది అని ఎద్దేవా చేశారు. గతంలో టీఎస్ యుటిఎఫ్ విద్యాయాత్ర చేసి ప్రతిపాదించిన కొన్ని అంశాలు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానం చేయడం, విద్యారంగానికి జి.డి.పి.6 శాతం నిధులు కేటాయింపు తదితర అంశాలు చేర్చడం ఉద్యమ ఫలితం అని తెలిపారు. ఈ విద్యావిధానాన్ని యధాతథంగా అమలు చేస్తే పేద విద్యార్థులకు ఇప్పుడు అందుతున్న కనీస విద్య కూడా అందకుండా పోతుందని, మొత్తం విద్యా రంగమే వ్యాపారం అయ్యే ప్రమాదం ఉంది. కావున ప్రతిపాదించిన సవరణలు తప్పకుండా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, నాయకులు సురేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

### అంతరాలను మరింత పెంచే జాతీయ విద్యా విధానం విద్యారంగ భాగస్వాముల సూచనలను పట్టించుకోని ప్రభుత్వం – టిఎస్ యుటిఎఫ్

కేంద్ర ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్న జాతీయ విద్యావిధానం ప్రైవేటు విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించి, ప్రజల మధ్య అంతరాలను మరింత పెంచేదిగానే ఉందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) అభిప్రాయపడుతున్నది. విద్యారంగ భాగస్వాములనుండి సూచనలను ఆహ్వానించిన కేంద్ర ప్రభుత్వం ఏ సూచనలనూ పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపించటం లేదు. సుమారు రెండున్నర లక్షల సూచనలు వచ్చాయని పేర్కొన్నారు కానీ అవేంటో, వేటిని పరిగణనలోకి తీసుకున్నారు, వేటిని తిరస్కరించారో వెల్లడించలేదు. ఐదవ తరగతి వరకు మాతృభాష నిర్బంధమా, ఐచ్ఛికమా స్పష్టత లేదు. దేశమంతటా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలో ఒకే విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉన్నది. 3,5,8 తరగతులలో పరీక్షలు నిర్వహించటం పరోక్షంగా డిటెన్షన్ విధానాన్ని అమలు జరపటమే... ఇది పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది. వృత్తి విద్యను ఆరవ తరగతి నుండే ప్రారంభించటం ఆర్థికంగా, సామాజికంగా అణగారిన వర్గాల విద్యార్థులను సాధారణ విద్యకు దూరం చేస్తుంది. సెకండరీ స్థాయిలో మాత్రమే వృత్తి విద్యను ప్రారంభిస్తే చదువు ముగిసిన అనంతరం ఉపాధిని పొందే అవకాశం ఉంటుంది. అన్ని స్థాయిల పాఠశాలల్లో ఒకే రకంగా 1:30 ఉండటం సమంజసం కాదు. ప్రీ ప్రైమరీ లో 1:10, ప్రైమరీలో 1:20, సెకండరీ విద్యలో 1:30 గా ఉండాలని, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి పాఠశాల మొత్తానికి కాకుండా తరగతి వారీగా ఉండాలని, ప్రతి తరగతికి కనీసం ఒక టీచర్ ఉండాలనే సూచనలను పట్టించుకోలేదు. ఉన్నత విద్యలో విదేశీ విశ్వ విద్యాలయాలు, ప్రైవేటు కళాశాలలకు స్వయం ప్రతిపత్తి, ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి, ప్రైవేటు రంగానికి ప్రోత్సాహం కల్పించే దిశగా ఎన్ఈపీ ఉన్నది. 3 నుండి 18 సం. వరకు ఉచిత నిర్బంధ విద్యను, ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిచాలనటాన్ని, మధ్యాహ్న భోజనం తో పాటు అల్పాహారాన్ని అందించాలనే నిర్ణయాలను స్వాగతిస్తున్నాం. 5+3+3+4 విధానం ఆహ్వానించదగింది. అయితే జిడిపిలో 6% విద్యకు కేటాయించాలనే జాతీయ విద్యాకమీషన్(కొఠారి కమిషన్) సూచన గత 52 సంవత్సరాలుగా అమలుకు నోచుకోలేదు. మరలా అదే ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు ఆచరణాత్మకంగాకుంటే ప్రయోజనం లేదని టిఎస్ యుటిఎఫ్ భావిస్తున్నది.

### నర్రా గోపాల్‌రెడ్డి సంతాప సభ

**నల్లగొండ:**

అమరజీవి కామ్రేడ్ నర్రా గోపాల్ రెడ్డి సంతాప సభ నల్లగొండ జిల్లా కార్యాలయంలో తేది:30.07.2020 న నిర్వహించబడింది. ఈ సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబల్లి నర్సిరెడ్డి గారు పాల్గొని కామ్రేడ్ గోపాల్ రెడ్డి క్రమశిక్షణ గల నాయకునిగా,కార్యకర్త గా సంఘ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేశారని, నల్లగొండ పట్టణం సంఘ నిర్మాణం లో బాగా కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సంతాప సభ లో జిల్లా శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం.రాజశేఖర్ రెడ్డి, ఎడ్ల సైదులు,కోశాధికారి పి.వెంకటేశం, వట్టిమర్తి గ్రామ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి స్వామి,ఆడిట్లో రాష్ట్ర కార్యదర్శులు రాములు,నాగమణి,జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్ చారీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్రా సరళ,లక్పతి నాయక్,సీనియర్ నాయకులు వి కృష్ణ మూర్తి,జగదీశ బాబు,జిల్లా కార్యదర్శులు రామలింగయ్య,నర్రా శేఖర్ రెడ్డి,గెర నర్సింహ,నలప రాజు, వెంకన్న,మాణిక్యం,మండల నాయకులు ఉపాధ్యాయులు పాలుగొన్నారు.

## సినీనటుడు రావికొండల రావు మృతి

రచయిత, సినీనటుడు బహుముఖ ప్రజ్ఞాశాలి రావికొండలరావు (88) జులై 28న హైద్రాబాద్‌లో మృతి చెందారు. సామర్లకోటలో జన్మించిన రావి కొండలరావు బాల్యం నుండీ నటన, కథారచనపై ఆసక్తి కలిగి ఉండేవారు. పదేళ్ళ వయసులో నాటకంలో స్త్రీ పాత్ర ధరించిన ఆయన తొలికథ 'ద్వైవేచ్ఛ' 1949లో అచ్చయింది. ముళ్ళపూడి వెంకటరమణ, బాపుల స్నేహం, డి.వి. నరసరాజుగారి పరిచయం వలన పొన్నలూరి బ్రదర్స్ సంస్థలో కథావిభాగంలో చేరడానికి, సినీరంగ ప్రవేశానికి తోడ్పడింది.



'దొంగదొరికాడు' అనే పేరుతో తొలిసారిగా హాస్యనాటిక రాశారు. స్వయంవరం, కుక్కపిల్ల దొరికింది, పట్టాలు తప్పిన బండి, ప్రొఫెసర్ వీరబ్రహ్మం మొ॥ నాటకాలతో పాటు 'కన్యాశుల్కం' స్ఫూర్తితో అనేక హాస్య నాటికలు రాశారు. 1956లో సొంతంగా 'బంగారుపాప' పత్రికను ప్రారంభించారు. నాటక సమాజాన్ని నెలకొల్పారు. ఆయన ఆత్మకథ 'నాగావళి నుంచి మంజీర వరకు' ఒక అచ్చమైన, స్వచ్ఛమైన ప్రవాహమే. ఆరు దశాబ్దాల పాటు వందలాది పాత్రల దాహం తీర్చిన ఆ జీవనది మరెన్నో కథలకు, రచనలకు ప్రాణం పోసింది. 1953లో తెలుగులో అనువాదమైన ఒక మలయాళి చిత్రానికి స్క్రిప్ట్‌తో పాటు గాత్రదానం చేశారు.'శోభ'(1958) చిత్రానికి సహాయ దర్శకుడిగా పని చేయడమే గాక ఓ సన్నివేశంలో డాక్టర్ పాత్రలో తెరపై మెరిశారు. ముళ్ళపూడి రచనలో వచ్చిన 'దాగుడు మూతలు', ప్రేమించి చూడు చిత్రాలతో నటుడిగా స్థిరపడ్డారు. 'పెళ్ళిపుస్తకం' చిత్రకథారచనకు గాను బంగారునంది అవార్డులభించింది. 'బంగారు పంజరం' చిత్రంలో ఉత్తమ సహాయనటుడిగా వీరికి 'కళాప్రపూర్ణ' బిరుదు లభించింది. నటి రాధాకుమారిని ప్రేమించి పెళ్ళాడారు. ఆమెతో నాటకాల్లో నటించడమే గాక వంద చిత్రాలకుపైగా దంపతులుగా చేసి ప్రపంచరికార్డు సృష్టించారు. వారి కుమారుడు శశికుమార్. రాధాకుమారి 2012లో చనిపోయారు. తెలుగు సినీపరిశ్రమకు అజరామర సేవలను అందించిన రావి కొండలరావు నాటక రచయితగా, రంగస్థల నటుడిగా, సినీ జర్నలిజానికి పాత్రికేయుడిగా ఎన్నో మలుపులను అక్షర బద్ధం చేశారు. పుస్తక పఠనం, రచనలు చేయడం, వ్యాఖ్యానాలు చేస్తూ వైవిధ్యమైన పాత్రలతో సినిమాలు, నాటకాలతో రాణించి పాఠకులను, శ్రోతలను, ప్రేక్షకులను అలరించారు. ఆరు దశాబ్దాల కాలం అబాలగోపాలాన్ని విశేషంగా అలరించిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రావికొండల రావు మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నది.

## విప్లవ కవి వంగపండు ప్రసాదరావు మృతి

కట్టు పంచె, భుజాల నుంచి జలపాతంలా జాలువారే నల్లటి కంబళి, చేతి వేళ్ల మధ్య గజ్జెలతో ఎర్రటి రుమాలు, మరో చేతిలో పొడవైనకర్ర, కాళ్ళకు కట్టిన గజ్జెల పట్టీలు, హా...,హు... అనేపాటల విన్యాసాలతో ఎగసే అగ్నిశిఖ కుప్పకూలింది.



కవి, ప్రజాకళాకారుడు వంగపండు ప్రసాదరావు ఆగస్టు 4న కోవిడ్ కారణంగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఉరకలెత్తే ఉత్సాహంతో ' ఏంపిల్లడో... ఎల్దమొస్తవా...' అంటూ మురిపెంతో చైతన్యం నింపే గొంతు మూగవోయింది. ఉత్తరాంధ్ర జానపదాలకు గజ్జెకట్టి ఆడిపాడే వంగపండు పాటలన్నీ విశేష ప్రజాదరణ పొందాయి. ఉత్తరాంధ్ర జానపదానికి కాణాచిగా నిలిచిన వంగపండు చివరి వరకు జనపదమే.. జానపదమని నమ్మిన విప్లవకవి.

విజయనగరం జిల్లా పార్వతీపురం మండలం పెదబొండపల్లిలో 1944లో జన్మించిన ప్రసాదరావు విశాఖ పోర్టులో చిరుద్యోగిగా చేరారు. విశాఖ ఉక్కు ఉద్యమంలో పాటలు రాసి స్వయంగా పాడడంతో పాటు ప్రదర్శనలు ఇవ్వడం వల్ల మంచి గుర్తింపు లబించింది. ప్రముఖ రచయితలు, కవులు రావిశాస్త్రి, శ్రీశ్రీ వంటి వారి సూచనలతో తన పాటకు పదును పెట్టాడు. రైతుకూలీలు, కార్మికుల కష్టాలతో పాటు దళిత, పీడిత ప్రజల సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని ఎన్నో పాటలు రచించారు. 77 ఏండ్ల వంగపండు తాను చనిపోయే రోజు వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాటలు కట్టి చైతన్యపర్చడానికి కృషి చేశారు. వీరి మృతి పట్ల టియస్‌యుటిఎఫ్ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నది

## మాజీ ఎంఎల్ఏ, గిరిజనోద్యమ నేత సున్నం రాజయ్య కన్నుమూత

గిరిజనుల అభ్యున్నతి కోసం నిరంతరం పోరు సాగించిన భద్రాచలం మాజీ శాసన సభ్యులు సిపియం ఫ్లోర్ లీడర్ సున్నం రాజయ్య (60) కోవిడ్ సోకడంతో ఆగస్టు 3న మరణించారు. భద్రాచలం అసెంబ్లీ నియోజక



వర్గం నుండి 1999, 2004, 2014 ఎంఎల్ఏగా గెలిచిన వీరు నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరతకు నిలువుటద్దం. శాసనసభ్యునిగా వీరు చాలా సాదాసీదా జీవనాన్ని గడిపి ఆదర్శంగా నిలిచారు. తూర్పు గోదావరి జిల్లా విఆర్‌పురం మండలం సున్నం వారి గూడెంలో సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన రాజులు, కన్నమ్మ ఏకైక సంతానం రాజయ్య విద్యాభ్యాసం కూనవరంలో పదో తరగతి వరకు సాగింది. రాజయ్యకు భార్య చుక్కమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పూర్వ కమ్యూనిష్టు నాయకులు కుంజాబొజ్జి, భీమయ్య స్ఫూర్తితో 1977లో రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేసి చిన్న మట్లపల్లి పంచాయితీ సర్పంచ్‌గా ప్రజా సేవలందించడం ప్రారంభించిన రాజయ్య, మూడు సార్లు ఎంఎల్ఏగా గెలుపొందారు. సిద్ధాంతాలకు, ఆశయాలకు కట్టుబడి పని చేసిన రాజయ్య ఎంఎల్ఏగా వున్నపుడు సాధారణ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను పరిష్కరించే వారు. ఉపాధ్యాయుల సమస్యలపై శాసనసభలో గళం విప్పేవారు. గిరిజన విద్యారంగం శ్రేయోభిలాషి సున్నం రాజయ్య మరణం విద్యారంగానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటు. రాజయ్య మరణం పట్ల టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్రసంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నది.

## కొవిడ్‌తో కన్నుమూసిన సాంబశివరావు

అస్తిత్వ పోరాటాల గొంతుక, రచయిత, వక్త, ఉ.సా.గా పేరొందిన ఉప్పుమావులూరి సాంబశివరావు(69) కరోనాతో



హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ జులై 25న కన్నుమూశారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ప్రజాహక్కుల పరిరక్షణ కోసం శ్రమించారు. కాంప్రెహెన్సివ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ (సీబీసీ) చైర్మన్‌గా వ్యవహరించారు. 'కారంచేడు', 'చుండూరు', 'జస్టిస్ ఫర్ రోహిత్', 'సేవ్ నల్లమల' తదితర పోరాటాలతో పాటు అనేక సమకాలీన సామాజిక ఉద్యమాలలో క్రియాశీలకంగా పని చేశారు. సాంబశివరావు గుంటూరు జిల్లాలోని బ్రాహ్మణ కోడూరులో 1951 ఫిబ్రవరి 19న జన్మించారు. విద్యార్థి దశలోనే వామపక్ష రాజకీయాల పట్ల ఆకర్షితులై ఎమర్జెన్సీ సమయంలో కొంతకాలం జైలుశిక్ష అనుభవించారు. జైల్లో ఉన్నప్పుడే 'జోలాలీ' వంటి ప్రసిద్ధ గీతాలను రచించారు. నల్లగొండ సామాజిక అంశాలపై ఆయన పలు పుస్తకాలను వ్రాశారు. పలు రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ప్రముఖులు, నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నది.

## రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ తండ్రి సూర్యనారాయణ మృతి

టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. రంజిత్ కుమార్ తండ్రి రిటైర్డ్ లెక్చరర్ కె. సూర్యనారాయణ(74) జులై 30న కోవిడ్ మూలాన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా నియామకమై డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా ఎదిగిన సూర్యనారాయణ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుపాఠశాలల్లో



ఉపాధ్యాయునిగా.. జనగామ, పరకాల, నర్సంపేట, ఘనపూర్ స్టేషన్, హన్మకొండ జూనియర్ కళాశాలల్లో అధ్యాపకునిగా, మంథని డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా పనిచేసి 2004 ఫిబ్రవరి 29న పదవీ విరమణ పొందారు. ఉన్నత ప్రమాణాలతో విద్యా బోధన చేస్తూ విద్యార్థుల మన్ననలను అందుకున్నారు. ప్రభుత్వ విద్యా కళాశాల, వరంగల్ లో ఔట్ సోర్సింగ్ అధ్యాపకులుగా కూడా సేవలు అందిస్తూ అంతిమ శ్వాస దాకా బోధనకే అంకితమైన అధ్యయనశీలిగా రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ప్రభుత్వ పురస్కారాన్ని అందుకున్నారు. వీరికి భార్య ఇద్దరు కూతుళ్ళు, కుమారుడు రంజిత్‌కుమార్ ఉన్నారు. మరణ వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావరవి రంజిత్‌కుమార్‌ను పరామర్శించినారు. వారి మృతిపట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నది.

## టియస్‌యుటిఎఫ్ పాఠశాలల సర్వేలో జిల్లాలవారీగా పాల్గొన్న కార్యకర్తల వివరాలు

| క్ర.సం. | జిల్లాపేరు | రాష్ట్ర కార్యదర్శి | జిల్లా అధ్యక్షులు | జిల్లా ప్రధాన కార్యదర్శి | జిల్లా కార్యదర్శి | జిల్లా/రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు | మండల అధ్యక్షులు | మండల ప్రధాన కార్యదర్శులు | మండల కార్యదర్శి | సభ్యులు | మొత్తం పాల్గొన్నవారు. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 1 | | 1 | 5 | 1 | 6 | 7 | 15 | 17 | 53 |
| 2 | నిర్మల్ | | 1 | 1 | 3 | 1 | | | | 2 | 8 |
| 3 | కుమరంభీం ఆసిఫాబాద్ | | 1 | 1 | 6 | | | 1 | | 5 | 14 |
| 4 | మంచిర్యాల్ | 1 | | | 8 | | 3 | 4 | 5 | 10 | 31 |
| 5 | జగిత్యాల | | 1 | 1 | 8 | | 6 | 2 | 3 | 19 | 40 |
| 6 | రాజన్న సిరిసిల్ల | | | | | | | | | | |
| 7 | కరీంనగర్ | | | | | | | | | | |
| 8 | పెద్దపల్లి | | 1 | 1 | 1 | 3 | | | | 1 | 7 |
| 9 | జయశంకర్ భూపాలపల్లి | | | | | | | | | | |
| 10 | ములుగు | 1 | | 1 | 3 | | 4 | 5 | 12 | 1 | 27 |
| 11 | వరంగల్ రూరల్ | | 1 | 1 | 6 | | 10 | 1 | | | 19 |
| 12 | వరంగల్ అర్బన్ | 1 | 1 | 1 | 10 | | 3 | 3 | | 2 | 21 |
| 13 | జనగాం | 1 | | 1 | 11 | | 3 | 7 | 3 | 13 | 39 |
| 14 | మహబూబాబాద్ | | 1 | 1 | 4 | 1 | 4 | 8 | 10 | 8 | 37 |
| 15 | భద్రాద్రి కొత్తగూడెం | 1 | 1 | | 18 | | 16 | 15 | 40 | 13 | 104 |
| 16 | ఖమ్మం | 2 | 1 | 1 | 12 | 5 | 20 | 16 | 51 | 30 | 138 |
| 17 | సూర్యాపేట | | 1 | 1 | 9 | 65 | 17 | 19 | 14 | 37 | 103 |
| 18 | యాదాద్రి భువనగిరి | | 1 | | 8 | | 6 | 10 | 11 | 9 | 45 |
| 19 | నల్గొండ | 2 | | 1 | 17 | 9 | 28 | 20 | 45 | 44 | 166 |
| 20 | నాగర్‌కర్నూల్ | 1 | 1 | 1 | 11 | 5 | 11 | 11 | 10 | 15 | 66 |
| 21 | వనపర్తి | | | | | | | | | | |
| 22 | జోగులాంబ గద్వాల | | 1 | 1 | 8 | 3 | 3 | 4 | | | 20 |
| 23 | మహబూబ్‌నగర్ | 1 | 1 | 1 | 8 | 4 | 9 | 11 | 17 | 12 | 64 |
| 24 | నారాయణ పేట | | | | | | | | | | |
| 25 | వికారాబాద్ | 1 | 1 | 1 | 4 | 3 | 11 | 10 | 16 | 21 | 66 |
| 26 | రంగారెడ్డి | 1 | | 1 | 7 | 1 | 10 | 8 | 20 | 14 | 62 |
| 27 | మేడ్చల్ మల్కాజ్‌గిరి | 1 | 1 | 1 | 9 | 2 | 1 | 6 | 7 | 25 | 52 |
| 28 | హైదరాబాద్ | | | | | | | | | | |
| 29 | సంగారెడ్డి | 1 | 1 | 1 | 16 | 12 | 11 | 11 | | 59 | 112 |
| 30 | మెదక్ | | | | | | | | | | |
| 31 | సిద్దిపేట | | | | | | | | | | |
| 32 | కామారెడ్డి | | 1 | 1 | | | | | | 5 | 7 |
| 33 | నిజామాబాద్ | 1 | 1 | | 8 | 1 | 2 | 3 | 2 | 7 | 25 |
| | Total | 17 | 19 | 21 | 200 | 116 | 184 | 182 | 281 | 369 | 1326 |

బ్లాంక్‌గా ఉన్న జిల్లాల నుండి సమాచారం చేరలేదు.

ప్రభుత్వ ఉత్తర్వులు

**PROCEEDINGS OF THE COMMISSIONER, SCHOOL EDUCATION TELANGANA:: HYDERABAD**

**Rc.No.90/ Plg - 1/ 2019 Dated: 06.03.2020**

Sub: School Education Implementation of Half Day Schools during summer - Orders Issued - Reg.

Read:

1. Govt. Memo.No.2438/Prog.11/A1/2019, dated. 04.06.2019.
2. This office proc.Rc.No.90/plg-1/2019, dated. 11.06.2019.

**** ****

All the Regional Joint Directors of School Education and District Educational Officers in the State are hereby informed that implementation of Half Day Schools during summer as given hereunder.

Half Day Schools:- Half Day Schools during summer i.e. from 16h March onwards till last working day i.e. 23.04.2020 of the academic year 2019-20. The schools i.e. Primary, Upper Primary and High Schools of all managements i.e. both Govt, Govt Aided and Private management will function from 8.00 A.M. to 12.30 P.M. and Mid-Day Meals shall be provided at 12.30 P.M., and the schools will be reopened on 12.06.2020.

Therefore, all the Regional Joint Directors of School Education and District Educational Officers in the State are directed to communicate the above orders to the Schools functioning under all managements and monitor the implementation.

**Smt.Chitra Ramchandran**
**Commissioner, School Education**

* * *

**PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION, TELANAGANA:: HYDERABAD.**

Rc.No. 51/Genl-2/2020. Dated: 15.03.2020.

Sub:- School Education - Prevention on Corona virus (Covid-19) — Precautionary measures to prevent the spread of Corona Virus - All the Government, Aided and Private schools in the State shall remain closed till 31.03.2020-Orders -Issued - Reg.

Read:- 1. GO. Rt. No: 4, Revenue (Disaster Management - II) Dept.,dt. 14.03.2020.

2. Govt. Memo No: 1215 / MC/A1/2020, dt.15.03.2020 of the Chief Secretary to Govt of Telangana State.

* * *

While enclosing herewith a copy of the Government Memo read above, all the RJDSEs and DEOs in the State are here by instructed to take immediately necessary action in the matter.

**Sd/-**
**for Commissioner, School Education**

* * *

**PROCEEDINGS OF THE COMMISSIONER OF SCHOOL EDUCATION, TELANAGANA:: HYDERABAD.**

Rc.No. 51/Genl-2/2020. Dated:06.05.2020.

Sub:- School Education - Covid-19 pandemic - Promoting all the students of classes I to IX studying in Government, Aided and Private Unaided Schools during the Academic Year 2019-20, to next higher classes in the Academic year 2020-21 - Orders issued - Communicated - Reg.

Read:- G.O Rt.No.54, School Education (Prog.II), Depart. dt.05.05.2020.

* * *

A copy of the G.O is herewith communicated in the reference read above, all the RJDSE's and District Educational Officers in the State are requested to take necessary action in the matter immediately and report compliance to this office.

**This should be treated as Most Urgent.**

**Encl:-** As above.

**S. Srinivasa Chary**
**for Commissioner, School Education**

* * *

**File No. 7-1/2020-EE.1**
**Government of India**
**Ministry of Human Resource Development**
**Department of School Education and Literacy**
**Shastri Bhawan, New Delhi**
**Dated 17th July, 2020**

**To**

**Education Secretaries of All States and UTs**

**Subject: Feedback of parents concerning to reopening of schools-regarding.**

I am directed to refer to the subject matter with a request to furnish feedback of parents of school going children on the following points by 20.07.2020 (Monday) positively:

i What is the likely period when they will be comfortable with reopening of schools August/September/October-2020

ii. What are the parents expectations from Schools-as and when they reopen.

iii. Any other feedback/remarks in this regard.

2 You are requested to kindly furnish information on the above points through e-mail at coordinationeel@gmail.com of rsamplay.edu@nic.in

**Yours faithfully**

**Sd/-**
**(Rajesh Samplay)**
**Under Secretary to the Government of India**
**Ph.01123384589**

* * *

**GOVERNMENT OF TELANGANA**

ABSTRACT

School Education Department – COVID-19 pandemic – Permission to the Director, TOSS, to take necessary steps as per the resolution of the Committee constituted in the matter for declaring the results of SSC & Intermediate Telangana Open School Society, Hyderabad, who are eligible to appear TOSS Public Examinations April/May, 2020 as Passed –

orders-issued.

**SCHOOL EDUCATION (Prog.1) DEPARTMENT**

G.O.Ms.No. 12 Dated: 24-07-2020

Read the following:-

1G.O.Ms.No.45, Gen. Administration (COVID) Department, dt: 22.03.2020

2. G.O.Ms.No.72/Gen. Administration (COVID) Department, dt:31.05.2020

3. Letter No.74/D2/TOSS/SSC&Inter/July/2020, dt:14.07.2020

4. Resolutions of the committee, dt:16.07.2020.

5. From the Director, TOSS, Hyderabad, Rc.No.74/D2/ TOSS/ SSC&INTER/APRIL/MAY,2020, dt.22.07.2020.

**-@-@-**

1. In the reference 1st & 2nd above, Government of Telangana, imposed a state -wide lockdown from 22.03.2020 onwards to prevent & contain the spread of COVID-19 pandemic.

2. In the reference read above, Eight(08) members Committee was constituted to give suggestion & modalities to declare the results of TOSS SSC & Intermediate candidates Apri/May, 2020 without conducting the Public Examinations.

3. The committee met on 16.07.2020, and unanimously resolved as follows:

i. The candidates of SSC & Intermediate (TOSS) Public Examinations April/May, 2020 who have registered and eligible to appear TOSS Public Examinations April/May, 2020 may be declared as Pass in the subject/s, by awarding minimum 35% qualifying marks in each subject.

ii. The Science/Vocational candidates of SSC and Intermediate may be declared as Pass by awarding 35% qualifying marks in the subject/s.

iii. All the candidates who have registered & eligible to appear for Additional Subject including Practical subjects in SSC & Intermediate may also be awarded minimum 35% and may be declared as Pass.

iv. The candidates who wish to improve the marks awarded (Minimum qualifying 35% marks) for April, 2020, may be permitted to appear immediate subsequent Public Examinations of TOSS, whenever conducted subject to the conditions of improvement rules of TOSS.

4. In the reference 5th cited, the Director, TOSS, has requested to permit him to declare as pass all the candidates of SSC & Intermediate (TOSS) Public Examinations April/ May, 2020, who have registered and eligible to appear TOSS Public Examinations April/May, 2020, as per resolution of the Committee in the reference 4th read above.

5. Government after careful Examination of the entire matter, hereby permit the Director of Telangana Open School Society, Hyderabad to take necessary steps to declare as pass all the candidates of SSC & Intermediate as per the resolution of the committee constituted in the reference 3rd read above.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**CHITRA RAMCHANDRAN**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**

* * *

**THE TELANGANA GAZETTE PART IV-B EXTRAORDINARY**
**PUBLISHED BY AUTHORITY**

**No.2 HYDERABAD, TUESDAY, JUNE 16, 2020**
**TELANGANA ACTS, ORDINANCES AND REGULATIONS Etc.**

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 16th June, 2020 being published under article 348 (3) of the Constitution of India for general information:-

**TELANGANA ORDINANCE No. 2 OF 2020**

Promulgated by the Governor in the Seventy-first Year of the Republic of India.

An Ordinance to make special provision for the deferment of any payment in part, due and payable to any person, institution and any pay, pension and remuneration in part, to any employee, any pensioner and any other person, in the event of disaster and public health emergency in the State and for the matters connected therewith or incidental thereto.

WHEREAS, it is expedient to make special provision for the deferment of any payment in part due and payable to any person, institution and any pay, pension and remuneration in part, to any employee, any pensioner and any other person, in the event of disaster and public health emergency in the State and for the matters connected therewith or incidental thereto;

AND WHEREAS, the Legislature of the State is not now in session and the Governor of Telangana is satisfied that circumstances exist which render it necessary for her to take immediate action;

NOW, THEREFORE, in exercise of the powers conferred by clause (1) of article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance:-

**Short title, extent and commencement.**

1. (1) This Ordinance may be called the Telangana Disaster and Public Health Emergency (Special Provisions) Ordinance, 2020.

(2) It extends to the whole of the State of Telangana.

(3) It shall be deemed to have come into force with effect from 24th of March, 2020.

**Definitions.**

2. In this Ordinance, unless the context otherwise requires,-

**(a) "Disaster"** means a catastrophe, mishap, calamity or grave occurrence in any area, arising from natural or manmade causes, or by accident or negligence which results in substantial loss of life or human suffering or damage to, and destruction of, property, or damage to, or degradation of, environment, and is of such a nature or magnitude as to be beyond the coping capacity of

**Central Act No.53 of 2005.**

the community of the affected area and includes National or State notified Disasters under the Disaster Management Act, 2005;

**(b) "Employee"** means and includes any person or teacher employed by the Government or other employees or teachers of institutions covered under section 5 of this Ordinance and includes for the purpose of this Ordinance Contract and Outsourcing personnel;

**(c) "Government"** means the Government of Telangana;

**(d) "Notification"** means any notification issued under this Ordinance, published in the official Gazette;

**(e) "Pay"** means as defined under the Fundamental Rules, 1922, and includes all salaries, allowances, remunerations, benefits and other emoluments payable or due to any person mentioned in sections 4 and 5;

**(f) "Pension"** means pension as defined under Telangana Revised Pension Rules, 1980 and any other rules governing payment of pensions to Government Servants and includes family pension and pension received by those who are included under section 5 of this Ordinance;

**(g) "Pensioner"** means a Government Servant who is receiving pension under the Telangana Revised Pension Rules, 1980 and any other rules governing payment of pensions to Government Servants and includes family pensioner and those who are covered by section 5 of this Ordinance;

**(h) "Public Health Emergency"** means any health situation or emergency in the State of Telangana arising out of threat or outbreak of any contagious disease or epidemic or pandemic which has hit the whole or any part of the State, as declared by the Government.

**Power of the Government to defer the payment, in part, due and payable to any person or institution**

3. Notwithstanding anything contained in any other law, rule or order or code, in the event of any disaster or public health emergency, it shall be competent and lawful for the Government to defer any payment due and payable to any person or institution in part, to the extent not exceeding half of the amount due or payable, for such period for the management of the situation arising out of such disaster or public health emergency or otherwise.

**Power of the Government to defer the pay in part due to an employee employed by the Government and also pensioners and to any other person.**

4. Notwithstanding anything contained in any other law, rule or order or code or judgement or order of any Court or Tribunal, in the event of any disaster or public health emergency, it shall be competent and lawful for the Government to defer the pay, pension or remuneration, in part, to the extent not exceeding half of the total monthly pay, pension or remuneration due to an employee, pensioner or any other persons for such period, for the management of the situation arising out of such disaster or public health emergency or otherwise.

**Power of the Government to defer the pay, in part, due to an employee and pensioner of certaion institutions including local self government institutions, statutory bodies, etc.**

5. Notwithstanding anything contained in any other law, rule or order or code or judgement or order of any Court or Tribunal, in the event of any disaster or public health emergency, it shall be competent and lawful for the Government to defer the pay, pension or remuneration, in part, to the extent not exceeding one half of the total monthly pay, pension or remuneration due to an employee, pensioner or any other person, in any institution, owned or controlled or aided by the Government, including aided school and college teachers, local self government institutions as well as statutory bodies, universities, Corporations, aided educational institutions and such other institutions, for such period for the management of the situation arising out of such disaster or public health emergency or otherwise.

**Payment of deferred amount.**

6. The deferred payment, under sections 3, 4 and 5 above has to be given back to such person or institution employee, as the case may be, insuch manner as may be mentioned in the notification issued by the Government to that effect, which shall be issued within six months from the date of the deferment.

**Power to make rules.**

7. (1) The Government may, by notification without prejudice to the generality of the foregoing power, make rules for carrying out any or all of the purposes of this Ordinance.

(2) Every rule made under the Ordinance shall immediately after it is made, be laid before the Legislature of the State if it is in session, and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled, as the case may be, so however that any such modification or annulment shall be without prejudice to the validity or anything previously done under the rule.

**Power to remove difficulties**

8. (1) If any difficulty arises in giving effect to the provisions of this Ordinance, the Government may, by order, do anything which appear to them necessary for the purpose of removing such difficulty:

Provided that no such order shall be made after the expiry of two years from the date of commencement of this Ordinance.

(2) Every order made under sub-section (1) shall be laid before the Legislature of the State.

**DR. TAMILISAI SOUNDARARAJAN,**
**Governor of Telangana.**
**A. SANTHOSH REDDY,**
**Secretary to Government,**
**Legal Affairs, Legislative Affairs & Justice,**
**Law Department.**




సూర్యాపేట




టిఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఉద్యోగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నల్లగొండ



దొడ్డి కొమురయ్యకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి నివాళులు




నల్లగొండలో నర్రా గోపాల్‌రెడ్డి సంస్మరణ సభ



## పదవీ విరమణ శుభాకాంక్షలు

డా॥ ఎ విద్యాదేవి, సంపాదకవర్గ సభ్యులు
ఎస్.ఎ. తెలుగు
జి.ప.ఉ. పాఠశాల, పైడిపల్లి, వరంగల్ జిల్లా
పదవీ విరమణ సందర్భంగా
వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్‌కు
రూ. 5000/- విరాళం





కడ్తాల్ ఎం.ఇ.ఓ. పదవీ విరమణ సభలో
రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య



ఆలూరి గోవర్ధన్ సీనియర్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా
కుమారుని వివాహం సందర్భంగా రూ.5000/-



సి.లక్ష్మణ్‌రావు రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్, ఆదిలాబాద్
కూతురి వివాహం సందర్భంగా రూ.2,222/-



కె.గణేష్, ఇంద్రవెల్లి, ఆదిలాబాద్ జిల్లా
కూతురి వివాహం సందర్భంగా రూ.1,111/-



ఎస్.సోమయ్య, ఎల్.పి. తెలుగు,
జ్యోతి బాలమందిర్, వరంగల్
రిటైర్మెంట్ విరాళం రూ.1000/-

Voice of Telangana Teacher (Monthly) Reg No.HD/1202/2018-20 Dt.of Pub: 06/08/2020 Dt.of Posting: 9,10/08/2020 RNI : TEL/MUL/2014/59021

# రైల్వేల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త ప్రదర్శనలు



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద ప్రదర్శనలో చావా రవి



ఖమ్మం



మహబూబ్‌నగర్



ఆదిలాబాద్


సిర్పూర్ కాగజ్‌నగర్



నల్గొండ


జహీరాబాద్



మంచిర్యాల



జనగామ



చిట్యాల

Printed & Published by Chava Ravi on behalf of Telangana State United Teachers' Federation and Printed at Navatelangana Printers Pvt Ltd, Hyderabad and Published from H.No. 1-2-288/8, Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad -29. Editor : Papannagari Manik Reddy

To, ______________________